అయితే వారు యింకొకటి చెప్పారు. Lift irrigation గురించి చెప్పారు మనకు ఎన్నో minor irrigation major irrigation sources ఉన్నాయి. యీ lift irrigation అనేక ప్రాంతాలలో ప్రవేశపెట్టడం జరిగింది. మా ప్రాంతములోని గుంటుపల్లి గ్రామంలో co operative basis మీద ఒక lift irrigation scheme పని చేస్తున్నది వడమటిలంకలో వేపా కృష్ణమూర్తిగారు వున్నప్పుడు ఒక lift irrigation scheme పెట్టారు ఇది చాలా సంతోషించదగ్గ విషయం. దానిక్రింద యింకా యెన్ని ఎకరాలు సాగులోకి తీసుకొచ్చేది చెప్పారు ఆ వివరాలలోకి పోయి అధ్యక్షా—మీరు నాకు యిచ్చిన time ను వృధా చేయదలచుకోలేదు. అయితే యింకొక విషయం తమద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఇది సాగు చేస్తున్న రైతులపై యేరకము పన్నులు ప్రభుత్వము వేయబోతున్నారో తెలియదు. ఇది first class source water supply క్రింద వస్తుందని అమ్మకం పన్ను వేస్తారేమో నాకు తెలియదు లేక దీనికి తోడు betterment tax కూడా వేస్తారా ? లేక cost of the irrigation scheme కూడా include చేస్తారా ? అది యింకా స్పష్టంగా తెలియదు. గాని యీ ౩ కలిపి వారి నెత్తిన పెట్టితే వారియొక్క taxable capacity యింత భరించడానికి లేదని ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను. యీ lift irrigation తీసుకు వెళ్ళే ప్రాంతాలకు water supply కూడా చేస్తున్నారు. సంతోషం దాని వల్ల రైతులు వారియొక్క పరిస్థితిని కొంత బాగా చేసుకోడానికి అవకాశం యిస్తున్నందుకు సంతోషం. అయితే కుడిచేతితో యిచ్చి ఎడమచేతితో ౩ రకాల పన్నులు వేస్తే వారు భరించలేక మొదటలో వున్న మెరకపైరునో, ఏ మొక్కజొన్న లేక కంది వేసుకుని దానితోనే తృప్తిపడదామనే ధోరణి రాకుండా చేయాలంటె వారి taxable capacity ని దృష్టిలోపెట్టుకొని పన్నులు విధించాలని మనవిచేస్తున్నాను ఇక emoluments of staff ను గురించి చెప్పారు. ఆ విషయానికి తరువాత వస్తాను. మనకు Rural Water Supply చాలా అవసరం అయిన విషయము మీకు తెలుసును. మన ప్రజలకు జీవించడానికి ఏమి యిచ్చినా లేకపోయినా త్రాగే మంచినీరు అయినా యిచ్చే స్థితిలో వుండాలి. మనకు దాదాపు ౨౫ వేల గ్రామాలు ఉన్నాయి. అయితె ఎన్నివేల గ్రామాలకు నీరు యిచ్చారు, ఎన్నివేల గ్రామాలకు యివ్వబోతున్నారనే విషయం అంత స్పష్టంగా లేదు. ఇటీవల Estimates Committee లో దీనికి సంబంధించిన Chief Engineer గారు వచ్చినప్పుడుకూడా వారి సర్వేకాపీ ఇవ్వమని వారిని అడిగినాము, అది supply చేస్తామని వారు చెప్పినారు. ఏది ఎట్లా ఉన్నప్పటికీ, ఈ జరుగుతున్నది ఏదో చురుకుగా జరగడం లేదు అని చెప్పడానికి విచారిస్తున్నాను. నెల్లూరు జిల్లాలో, కనిగిరి, పొదిలి, దర్శి ఈ మూడు గ్రామాలలో వాళ్ళకు వేసవి కాలములో గాని ఏ కాలములో గాని మంచినీళ్లు త్రాగడానికి దొరకవు. దొరికినా, అందులో florine content ఎక్కువగా ఉంటుంది. ఆ నీళ్లుగనుక వారు త్రాగినట్లయితే వాళ్ళకు బొమికలలో జబ్బులు వచ్చి విపరీతమైన బాధలు పడి, వైద్య సహాయంలేకుండా కూడ చచ్చిపోతున్నారు. అందువల్ల ఆ ప్రాంతాలలో ఏ పరిస్థితి ఉన్నదని Estimates Committee లో Chief Engineer గారిని పరిశీలిస్తే, అదంతాకూడా investigation

చేసినాము, కేంద్రానికి పంపించినాము అని వారు చెప్పినారు. కేంద్ర పరిశీలన, ఈ పరిశీలనా అని 15 సంవత్సరములలో కూడ మనము వాళ్ళకు నీళ్లు ఇవ్వలేకపోతే మరి ఇంకెప్పుడు ఇస్తామో తెలియదు అనేక విషయాలలో పురోగతి మార్గాన పెడుతూ, ఎంతో కృషి చేస్తున్నటువంటి ముఖ్యమంత్రిగారు ఉక్కు factory తీసుకురావడానికి మీరు ఎంత కృషిచేశారో, రైల్వేజోను తీసుకురావడానికి ఎంత కృషి చేశారో, ఈ మంచినీటి supply విషయంలో కూడా, గ్రామాలలో మగ్గి పోతున్నవారి విషయంలోకూడ, ప్రయత్నముచేయాలని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, Chief Engineer గారు చెప్పారు, మేము 2000 schemes తీసుకున్నాము ఒక 500 కూడా అమలుపరచలేకపోయినామని అన్నారు. ఎందువల్ల నంటె, local conttributions రావడంలేదని. ముఖ్యంగా హరిజనులనుకూడా 10 percent of the cost ఇవ్వమని అంటె వారు ఎక్కడనుంచి ఇస్తారు. పోనీ కూలిచేయమంటారా అంటె, వాళ్లు వేరే కూలిచేసుకొని సంపాదించుకోకపోతె, ఆ రోజుకు వాళ్లకు కూడుకూడ దొరకదు., కనుక ఈ విధానము తగ్గించాలని చెపితే, గవర్నరుగారు వారి ప్రసంగములో ఆ విధమైన contribution ఏమీ లేకుండానే వారికి మంచినీరు supply చేయడానికి వారు orders pass చేసినందుకు ప్రత్యేకంగా గవర్నరుగారిని, ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా అభినంది స్తున్నాను. అట్లాగే కొంత కలిగిన గ్రామాలలో, ఇప్పుడు మా బెజవాడ చుట్టు ప్రక్కల గ్రామాలలో, పోరంకి, పడమటి లంక, గుణదల అనేక గ్రామాలలో Protected water supply ఉన్నది. ఎక్కడికివెళ్లినప్పటికినీ, పంపుత్రిప్పుకొంటె కావలసిన నీళ్లు వస్తాయి. ఇదంతాకూడా అభ్యుదయ పరంపరే ఇదంతాకూడా పంచాయితీరాజ్ administration, decentralisation of administration జరిగిన తరువాతనే ఇంత త్వరిగతిని శరవేగముతో ఈ Protected water supply కూడా జరుగుతున్నది ఇందుకు నిజంగా గవర్నరుగారిని ప్రభుత్వాన్ని అభినందించాలి. దీనిని ఇంకా ఎక్కువగ్రామాలకు అందజేయడానికి కృషిచేయవలెనని అర్థిస్తున్నాను.

ఇక విద్య విషయంలో ఇటీవలనే ఒక American author "Planning in under-developed countries" గురించిమాట్లాడుతూ వారుకొన్ని international monetory indications చెప్పారు వాటిలో Per capita income గురించిచెప్పారు. దాన్నిగురించి తరువాత చెప్పుతాను వారు ప్రధానంగా చెప్పిన indications ఏమిటంటే "infantile mortality rates and the proportion of childern attending the schools" ఈ రెండు indications విషయంలో మన రాష్ట్రములో జరిగినటువంటి అభివృద్ధిని కొలవడానికి మొదలుపెట్టినట్లయితే చాలా ఉన్నత స్థితిలో ఉన్నదని మనవిచేయవలసి యుంటుంది ఈ మూడు సంవత్సరాలు ప్రణాళికాబద్ధమైనటువంటి అభివృద్ధివరకు వచ్చిన ఫలితాలలో విద్య చాలావరకు ఉన్నతస్థాయిని అందుకొన్నది. అయినప్పటికీ ఇటీవల మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా మనము All India level చూచినట్లయితే మనది 5 వరాష్ట్రమో, 6 వ రాష్ట్రమో అవుతున్నది. కేవలం 70 శతము 80 శతం మంది మాత్రమే విద్యార్థులుగా ఉంటున్నారు. ఇప్పటికి చదువుకోవాలనేటటువంటి పిల్లలం

దరికి కూడా చాలా చోట్ల అవకాశం దొరకకుండా ఉంటున్నది, ముఖ్యంగా ఈ twin cities లో ఒక పెద్దచిక్కు ఉన్నది, తెలంగాణా, ఆంధ్ర అనేటటువంటిదానితో. Educational integration చాలా శీఘ్రగతిని పెరుగుతుందని అనుకొంటున్నప్పటికి ఈ College school admissions time వచ్చేటప్పటికి మళ్లీ అది జ్ఞాపకం వస్తున్నది. తెలంగాణా ఆంధ్ర అనేది. ఎందువల్లనంటే గుంటూరులోనో, మద్రాసులోనే practice చేసుకొంటూఉండే ఒక advocate ఇక్కడికి High Court వచ్చింది గనుక ఆయన అక్కడఉండే ఇల్లు అమ్ముకొని ఇక్కడే settle అయిపోయినప్పటికినీ even though they have become permanent citizens of Hyderabad, వాళ్ల పిల్లల విద్య దగ్గరకు వచ్చేటప్పటికి ముఖ్యంగా professional colleges విషయంలో, మీరు తెలంగాణావారు కాదు కాబట్టి, మీరు గుంటూరుకో, విశాఖపట్టణమునకో, పొమ్మని అంటున్నారు ఇది ఏమి న్యాయమో, అన్యాయమో, తమరే ఆలోచించండి. అలా చేయమని అన్నట్లయితే, ఒక average advocate గా, ఒక average డాక్టరుగాని, ఒక average merchant గాని మరొకరుగాని మరి రెండు establishments ఎట్లా maintain చేయగలడు. అక్కడ గుంటూరులో Medical College లో తన కొడుకునో, కూతురునో పెట్టి, అక్కడికి డబ్బు పంపించి ఇక్కడ కుటుంబంకూడా ఎలా పోషించుకోగలుగుతాడు. అందువల్ల నేను తెలంగాణా Regional Committee వారికి తమద్వారా అర్థిస్తున్నాను అవసరమైతే ఒక విషయం ఇప్పుడు ఆలోచించవలసియున్నది. ఇక్కడ ఉండేటటువంటి ఆంధ్రప్రాంతము యొక్క advocates మొదలైన వాస్తవ్యులయొక్క బిడ్డలకు ఈ ఉస్మానియా యూనివర్శిటీ ప్రాంతములో ఉన్న colleges లో admission ఇస్తే, ఇక్కడ admit కావలసినటువంటి వాళ్లకు ఏమైనా admissions తక్కువ అవుతున్నాయా అనేది ఒకటి మనము ఆలోచించవలసియున్నది. వారి admissions ను affect చేయనంతవరకు ఆంధ్ర రీజయన్ నుంచి వచ్చినవారి బిడ్డలను గుంటూరుకో, విశాఖపట్టణమునకో పొమ్మని చెప్పడం అది ఏమాత్రం వాంఛనీయం కాదు. కనుక, అవసరమైతే ఇది పునఃపరిశీలనచేసే దానికి high level లో constitutional గా ఏమిచేయాలో నాకు తెలియదు గాని ఈ ఇబ్బంది మాత్రం వచ్చేసంవత్సరం admissions నాటికి తొలగించకపోయినట్లయితే, ఎవరు ఎన్ని విధాలుగా చెప్పుకొన్నప్పటికీ, ఒక పొర, ఒక తెర అనేది అడ్డం వస్తుంది నేను తెలంగాణావాడిని, అతడు తెలంగాణావాడు కాడు, నేను mulki, అతడు non-mulki అనేటటువంటివి ఈ emotional integration కు అడ్డము వస్తున్నది. అది ఒక రూపములో ప్రతిబంధకము గనుక, దీనిని తొలగించవలసిందని తమద్వారా ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా నేను అభ్యర్థిస్తున్నాను మిగతా అన్ని రంగాలలో ఏవిధంగా విద్య అభివృద్ధిజరిగింది. Elementary schools లోను, High schools లోను, Middle schools లోను ఏవిధంగా ఉన్నది, ఈ అంకెలన్నీ నాదగ్గర ఉన్నాయి. ఈ వివరాలు అందరికి తెలిసినవే. కనుక ఆ వివరాలలోకి వెళ్లకుండా ఒక విషయం మాత్రం చెప్పుతున్నాను. Quantitative improvement మాత్రం జరుగుతున్నదిగాని, qualitative improvement లేదు, ఈ బోధించే విద్య యొక్క quality కొంత sub-standard గాకనిపిస్తున్నది అందుచేత పరీక్షాఫలితాలు S.S.L.C. వి తీసుకొన్నాసరే, పరీక్ష ఫలితాలు చాలా poor గా ఉన్నాయి,

ఇటీవల మన ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు I.A.S. లో, పిల్లు ఎక్కడా కూడా రావడంలేదని, ఎక్కడైనాగనుక వస్తే పునాదిలేకుండా వచ్చినా ఏమి ప్రయోజనం ఉంటుంది. అందువల్ల ఈ లోపము ఎక్కడ ఉన్నదో, అవసరమైతే ఒక commission వేసో, ఒక కమిటీ వేసో, అధ్యాపకులలో లోపము ఉన్నదా, విద్యార్థులలో లోపము ఉన్నదా, మాస్టరుగారు చెప్పేటప్పుడు వీరు సరిగా వినక కబుర్లు చెప్పుకొంటూరా, లేకపోతే మన efficiency of the standards genaration ఏకారణంచేత తగ్గిపోతున్నది అనే విషయాన్ని పరిశీలించి ఈ పరీక్ష ఫలితాలు గనుక ఎక్కువ చేయకపోయినట్లయితే అసలే ఆర్థిక చిక్కులలో ఉన్నటువంటి తల్లిదండ్రులయొక్క బాధలు, వాళ్ళ పిల్లలు ఏటా తప్పుతూ వున్నారంటే, ఏ విధంగా ఉంటుందో నేను మనవిచేయవలసిన అవసరంలేదు. రెండవది, compulsory primary education మన directive principle of the constitution దానిని మన రాష్ట్రము అన్నిటికంటె ముందు చేసింది, చాలా సంతోషము. కాని అది ఎంతవరకు అమలు జరుగుతున్నది. ఈ రోజువరకు మన Assembly Hostel లో, ఆ hotel లో ఉండి supply చేసే boys చూచినట్లయితే వాళ్ళందరుకూడా ఈ compulsory scheme క్రింద ఉండవలసిన వాళ్లే. కాని వాళ్ళు ఈ రోజున శాసనసభ్యులయొక్క గదులు తుడవడం లేక, వాళ్ళకు కాఫీ తేవడం, లేక ఇంకొకరకమైన ఇతర వృత్తులు చేసుకొంటున్నారు ఎందువల్ల ? వాళ్ల తల్లిదండ్రుల ఆర్థిక స్థితి బాగుండకపోవడంవల్ల ఆలాంటి వారిని కూడా ప్రభుత్వము ఏలాంటి చర్యలు అవసరమైతే అవి తీసుకొని వాళ్లకు భోజనముకూడా ఏర్పాటు చేసినవారికి విద్య నేర్పించవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడేదో అమెరికావాళ్ళు ఇచ్చే పిండితో మధ్యాహ్న భోజనము పెడుతున్నారు. అదేకాకుండా, వాళ్ళకు ఇంకా ఏమిచేస్తే ఈ compulsory elementary education 100 per cent గాకపోయినా, 80 per cent వరకు అయినాచేస్తే, అది సఫలీకృతం అవుతుంది. ఇటీవల నేను శ్రీశైలం ప్రాజెక్టు వెళ్ళడం జరిగింది. నా దగ్గర ఉన్న చిన్న camera తో అక్కడ Photo కూడా తీశాను. అది సరిగా రాలేదు. పదేళ్ల వయస్సుగల పిల్లలుకూడా అక్కడ కూలిపని చేస్తున్నారు. కనుక ఈ విధంగా ఉంటున్నదంటె compulsory elementray education విధానం మనము అనుకొన్న విధంగా అమలు జరగడంలేదు అనేటటువంటి అభిప్రాయం కలుగుతుంది. దానిని తొలగించడానికి ప్రభుత్వము తీసుకోవలసిన సత్వర చర్యలు తీసుకోవలసిందని తమద్వారా మనవిచేస్తున్నాను. అయితే గవర్నరు గారి ప్రసంగంలో ఒక ముఖ్యమైన విషయం చెప్పారు. Division at the D.P.I. level అనేది. Closer contact వచ్చి efficiency ని improve చేయడానికి ఈ విధంగా చేశామని చెప్పారు., కేరళలో, మద్రాసులో, మైసూరులో ఈనాదిరే అమలు జరుగుతున్నది అని చెప్పారు నిజమే. అయితే మన రాష్ట్రానికి యిప్పుడు ఉన్న పరిస్థితులలో అది అవసరమా, అవసరం లేదా అనే విషయంమీద "the opinion appears to be sharply divided. I am not an eductionist myself to offer any opinion. Even the 'Indian Express' has written an editorial that it is an untimely and ill-conceived idea. I do not know with what reason they have written that." అని చెప్పడం జరిగింది. Governor's Address ప్రతిపక్షమైనటువంటి మన శాసనసభ్యులము బయటపున్న విద్యావంతులను

educationists ను సంప్రదించగా, వారి అభిప్రాయాలు ఎలా కన్పడుతుందంటె, ఈ State లో గనుక collegiate administration కు ప్రత్యేకంగా ఒక D P I. పెట్టినట్లయితే co-ordination బదులు conflict ఎక్కువ అవుతుందేమో ఆ D P I ఈ D. P. I. parallel lines మీద నడుస్తూ ఉంటారు. వారు converge అయి వ్యవహారం చేసుకోడానికి ఎక్కడకూడా అవకాశం ఉండదు. అందుకని వాటిని separate చేయకుండా ఇప్పుడు ఉన్న D P I. గారినే ఉంచి అవసరం అయినట్లయితే వారి work bad ను తగ్గించడానికి ఒకరిద్దరినో Additional or Joint Director ను ఇచ్చి, Collegiate Education కు ఒకరు, Secondary and primary education కు మరొకరిని ఉంచి వీరిద్దరు కూడా director గారిచే responsible అయి ఆవిధంగా చేసినట్లయితే co-ordination ఉండడానికి, efficiency పెరగడానికి చాలా బాగుంటుందని అనేకమంది విద్యా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. కొందరేమో, కాదండి. Colleges కు separate director గనుక పెట్టినట్లయితే college administration improve అవుతుంది. అప్పుడు మంచి ఫలితాలు రావడానికి I.A S. పోటీ పరీక్షలలో మన వారు ఎక్కువమంది రావడానికి అవకాశం ఉంటుందని చెప్పి కొందరు చెప్పు చున్నారు. అందులో ఏది correct అని నేను గట్టిగా చెప్పలేకుండా ఉన్నాను. కాని, శెట్టి గారి సాక్ష్యము చెప్పుతున్నానని మాత్రం సభ్యులు ఎవరు కూడా అభిప్రాయ పడవద్దని మాత్రం నేను కోరుతున్నాను దీనిని తొందరపడి కాకుండ మరొకసారి పునఃపరిశీలనచేసి అవసరమయితే ఏమిచేస్తే బాగుంటుందో అది చేయ వలెనని కోరుతున్నాము. నేను అభిప్రాయపడేది—ఇక్కడ అసెంబ్లీ రూపొందించిన విధానాన్ని సెక్రటేరియట్ జి. ఓ రూపంలో issue చేయాలి. ఈ జి. ఓ. లో అన్ని గ్రామ ప్రాంతములో జిల్లా లెవెల్ లో, సమితి లెవెల్ లో అమలు జరుగు తున్నవో లేదో, చూడటానికి ఈ డైరెక్టరేట్ వారు తమ కాలాన్ని వినియో గించాలి. జిల్లాలో ఉన్న సిబ్బంది ద్వారా, ఏ జి. ఓ ను ఎక్కడ ఉల్లంఘిస్తున్నా ఎప్పటికప్పుడు సెక్రటేరియట్ తెలియపరుస్తే, ఆ సెక్రెటరీ మంత్రివర్గం వద్ద పెట్టి ఏమి చర్యలు తీసుకొనవలెనో తీసుకుంటే administration యొక్క efficiency పెరుగుతుంది. సమితులకు ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ట్రాన్స్ఫర్ చేశారు ఒక G O. issue చేశారు-ఏ టీచరును మూడు సంవత్సరముల వరకు మార్చ కూడదన్నారు. రూరల్ డిస్పెన్సరీస్‌లో పనిచేసే డాక్టర్సును మూడు సంవ త్సరములేకాదు, పర్మనెంటుగా ఒక్కచోటనే ఉంచాలని జి ఓ లో ఉన్నది. కాని సమితి ప్రెసిడెంట్సు అక్కడ వున్న బి. డి ఓ. ను influence చేసి వారిని తరచు మార్చడం చేస్తున్నారు. ఈ మధ్య వేటపాలెం సమీపంలో 40 మంది టీచర్సు ఏవిధమైన ఆర్డర్సు లేకుండానే వారి కాలం వృథాచేసుకొనడం కూడ జరిగిందని తోటి సభ్యుడు చెప్పాడు. ఇలాంటివి — abuse of power లేకుండ చేయాలంటే effective Directorate ఉండాలి. అందుకనే సెకండరీ విద్యా విధానానికి అట్లా చేశారు; ప్రతి జిల్లాను reorganise చేశారు. ఇప్పుడు ప్రతి జిల్లాకు ఒక Regional Deputy Director rank వారిని వేసి 40 స్కూల్సుకు ఒక్కొక్క ఇన్స్పెక్టరును వేశారు. అది చాలమంచి ఏర్పాటనే అభిప్రాయంతో ప్రభుత్వాన్ని అభినందిస్తూ దానివల్ల సత్ఫలితాలు కలుగుతాయని ఆశిస్తున్నాను.

ఇదే విధానాన్ని మిగతా డైరెక్టరేట్సుకు కూడ extend చేయాల్సినదిగా ముఖ్య మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

పవర్ విషయంలో చెప్పారు Power is what is called the beautiful work horse of the industry — అన్నారు దానిని గురించి ధర్మతేజా గారితో చేసుకొన్న ఏర్పాట్లు అయితేనేమి, ఇతర్త్రా చేసుకొన్న ఏర్పాట్లు అయితేనేమి, వాటన్నింటిద్వారా త్వరితగతిని పవరు అభివృద్ధి చెందుతుంది. అటు నిజాంసాగర్ ప్రాజెక్టువల్ల మెరక భూములు మాగాణిగా ఇటు పవరువల్ల industries — శోభాయమానంగా పెరిగితే ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందో చెప్పవలసిన అవసరంలేదు. దురదృష్ట వశాత్తు పవరు విషయంలో మనం చాల వెనకపడియున్నాము—చిన్న రాష్ట్రమయిన కేరళలోని per capita consumption కన్న ఆంధ్రప్రదేశ్‌లో per capita consumption చాల తక్కువగా ఉన్నది. పైగా మనపవర్ రేటు చాల హెచ్చుగా ఉన్నది— 33 న. పై. యూనిట్‌కు ఇంకా non domestic consumers కు 15% surcharge ఉన్నది Cost of production is very small but the consumers cost is very high. The gap is very wide. ముఖ్యంగా చిన్న లాండ్రీస్ వారు, టైలర్సు, గోల్డ్‌స్మిత్స్—వీరంతా self employed people. అటువంటి వారంతా non-domestic consumers క్రిందకు వస్తారు వారికి 33% గాక 15% surcharge వేస్తారు. ఇంత చేసినా Electricity Board dividend ఇస్తోందా? ప్రభుత్వం పెట్టిన పెట్టుబడికి returns వస్తున్నవా అనేది చూస్తే Electricity Board పెట్టి నప్పటినుంచి ఇంతవరకూ నష్టమనే చెబుతున్నారు Public Account Committee లో చీఫ్ ఇంజనీరయిన ఒక సెక్రెటరీని అడిగితే 1975 వరకు Electricity Board వల్ల ఏమీ లాభం రాదని చెప్పారు పోనీ 75 వరకు రాకపోతే అప్పుడు వచ్చే లాభం ఇన్నాళ్లనుంచి వచ్చిన నష్టాన్ని పూడుస్తుందా అని అడిగితే అది వేరు, అప్పటినుంచి లాభం వస్తుంది అన్నారు మనకు అసలే కేపిటల్ తక్కువ, ఆ కొద్ది కేపిటలూ A. P. R. T. C కి, ఎలెక్ట్రిసిటీ బోర్డుకు, సింగరేణి కాలరీసుకు, సింగాణీ కంపెనీ గూడూరులోనూ invest చేశాము. ఒక్క సింగరేణి కాలరీస్‌లో తప్పితే మిగతా ప్రభుత్వ ఇన్‌స్టిట్యూషన్సు అన్నీ నష్టమే. Electricity Board లో, A. P. R. T. C. లోకూడ loss Gudur factory is on the verge of closure why? అందుకని పబ్లిక్ సెక్టర్ అంటే ప్రజలలో విశ్వాసం తగ్గుతోంది. అది ప్రమాదకర పరిస్థితి. Gradual గా public sector enlarge చేయడమే మన ప్రజాళికలక్ష్యం. అలాంటప్పుడు ఇంతవరకు పెట్టిన పెట్టుబడుల మీద లాభం రాకపోగా నష్టం వస్తోంది అంటే పబ్లిక్ సెక్టార్‌లో ప్రజల విశ్వాసాన్ని మనం ఎలా చూరగొనగలం? Including the Electricity Board why are these industries incurring losses? Why till 1975 we cannot earn profits? What is inherently wrong with that? అనేది తీవ్రంగా investigate చేయాలి. 4 కోట్ల జనాభా కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో 8 లక్షల మందే elctricity consumers అంటే అది చాల తక్కువ సంఖ్య అని వేరే చెప్పనక్కరలేదు. దానిని గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అభ్యర్థిస్తున్నాను— [illegible] tappers గురించి, pump sets గురించి, subsidy wells గురించి

గవర్నరుగారు ప్రసంగంలో ముచ్చటించారు ముఖ్యంగా వైద్యశాఖను గురించి వారు మాట్లాడుతూ beds-strength పెరిగిందని, doctors strength పెరిగిందని చెప్పారు. పూర్వం ముఖ్యమంత్రిగాఉన్న సంజీవరెడ్డిగారి దూరదృష్టి వల్లగాని, అంతకుపూర్వం హైదరాబాదు గవర్నమెంటులో ముఖ్యమంత్రిగాఉన్న రామకృష్ణరావు గారి దూరదృష్టి వల్లగాని, మన రాష్ట్రంలో మొదటినుంచి మెడికల్ కాలేజీలు ప్రారంభించడం జరిగింది. లక్ష్మణస్వామి మొదలియారు గారి రిపోర్టు ప్రకారం for 5 millions one medical college అనేది వారి రిపోర్టు రాకపూర్వమే మనకు లభించింది. అందువల్ల పదేపదే విజయవాడకు మెడికల్ కాలేజి కావాలని అడిగినప్పుడల్లా ఆ 5 మిలియన్ల సంగతి తీసుకువచ్చి, ఇవ్వడానికి వీలులేదని అంటున్నారు ఇప్పుడు మనకున్న 8 మెడికల్ కాలేజీలలో admissions పెరిగి percentage of passes కూడ పెరిగినందువల్ల అదృష్టవశాత్తు మనరాష్ట్రంలో ప్రతి 6 వేల జనాభకు ఒక డాక్టరు ఉండే పరిస్థితి ఏర్పడింది. అయితే డాక్టర్సుగా ప్రైమరీ హెల్త్ సెంటర్సుకు వెళ్తున్నారా అంటే ఆ పరిస్థితి ఇప్పుడు మెరుగైనదని, ఇప్పుడు 21 సెంటర్సులో మాత్రమే డాక్టర్సు లేరని D. M. S చెప్పారు. అయితే డాక్టర్సు గ్రామసీమలకు పోవడం లేదనే విమర్శఉంది. ఇటీవల గుంటూరులో జరిగిన I. M S. Andhra Pradesh Conference President—డా॥ కృష్ణారావుగారు—పూర్వం విద్యాశాఖ మంత్రిగా పని చేసినటువంటివారు దేశభక్తుడు—చాల practical suggestions చేశారు. అందులో ఒక సూచన తమద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. వైద్యవిద్యకొరకు పట్టణాలలో ఉండి మంచిమంచి హాస్టల్సులో అయిదారేళ్లు హాయిగా జీవితం గడపడానికి అలవాటు పడిన వారు హౌస్ సర్జన్ అయిపోవగానే ఒక్కసారిగా ఏమీ సౌకర్యములులేని గ్రామాలకు వెళ్ళి ఉండమంటే వెళ్ళడానికి వారు వప్పుకొన్నప్పటికీ వారికి పిల్లనిచ్చి 40 వేలు కట్నం యిచ్చిన మామగారు వప్పుకొనుటలేదు నీవు ఎక్కడవే వెళ్ళి వంట చేసుకొని అయినా ఉండుగాని, నీవు ఏదో పల్లెటూరుకు వెళ్తానంటే యింతకట్నంతో మా అమ్మాయిని ఇచ్చి పెళ్ళిచేస్తానా, నీవువెళ్లుఅని ఆయనకు ప్రభుత్వం మీద ఉన్న పలుకుబడిని వినియోగించి ఆ డాక్టరు అల్లుడిని ఏ బస్తీకో వేయించడం జరుగుతోంది. ఆ లోపాన్ని తీర్చడానికి ఏమిచేస్తే బాగుంటుందని అభిప్రాయ పడుతున్నానంటే—10 ఎకరాలు ఎంతో ఇస్తేగాని అక్కడ ప్రైమరీ హెల్త్ సెంటరు ఇవ్వడంలేదు, దానితోబాటు అక్కడ డాక్టరు నివాసానికి ఒకచిన్న కాలేజి—తిరుపతి కొండమీద ఉన్నటువంటి కాలేజీమాడల్ లో-వానయోగ్యమైనటువంటి, సెప్టిక్ లెట్రిన్ సౌకర్యాలైనటువంటి, కాలేజి నిర్మించి యిస్తే తప్పకుండా ఆకర్షణీయంగా ఉంటుంది, డాక్టర్సు గ్రామసీమలకు వెళ్లి సంతోషంగా పనిచేస్తారు. ఇదివరకు గ్రామసీమలకు వెళ్లడానికి ఇష్టపడనివారు ఇప్పుడు ప్రైమరీ హెల్త్ సెంటర్సు వెళ్లి పనిచేస్తున్నారు, సంతోషంగా ఉన్నది, ప్రాక్టీస్ కూడ బాగా ఉన్నదని చెబుతున్నారుగనుక నేను సూచించిన సౌకర్యం కలుగజేస్తే తప్పకుండ డాక్టర్సువెళ్తారు. సాల్గవ ప్రణాళికలోనైనా అటువంటి వసతులకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను. అయితే మందుల సప్లై, పరికరములసప్లై ఇంకా లోపభూయిష్టముగా ఉన్నది. ఇటీవల విశాఖపట్టణంలో నా స్నేహితుడు ఒకనికి జబ్బుగాఉంటే చూడటానికి వెళ్లాను. విశాఖపట్టణం

హాస్పిటల్ కు వెళ్లి చూస్తే అటువంటిచోట కూడ తగిన పరికరాలులేవు. హ్యామ్రేజ్ గముతో బాధపడుతున్న రోగికి oxygen ఇవ్వాలనివస్తే-దానికి latest గా వచ్చిన పరికరం-నిమిషానికి ఇన్ని లిటర్సు ఆక్సిజెన్ ఈ రోగికి వెళ్లుతోంది అని చూపించడానికి—నాలుగు లిటర్సు, అయిదు లిటర్సు అనేది చూపించడానికి ట్యూబ్ ఉంటుంది. అంతపెద్ద హాస్పిటల్ అటువంటిదిలేకండా, గుంటూరు జిల్లా పొన్నూరు హాస్పిటల్ లో ఉన్నట్లు నీళ్లట్యూబ్ పెట్టారు, బుడగలు వస్తాయి. అంతటి కింగ్ జార్జి హాస్పిటల్ లో ఎందుకులేదంటే, థియేటర్ లో ఉన్నది. వార్డ్సుకు ఇంకా అలాంటి అదృష్టం పట్టలేదన్నారు మనం medical expenditure కు All India లో ఖర్చు పెట్టుతున్న 6% కు అధిగమించి 9% of the revenues వినియోగిస్తున్నాము. 1957-58 లో మనకు ఉన్న 3 కోట్ల జనాభాకు తలకు 14 అణాలు చొ॥ పడింది, ఈ రోజున రు. 3 crores ఖర్చు చేస్తున్నారు. అటువంటప్పుడు వైజాగ్ హాస్పిటల్ కు ఈ లేటెస్టు ఎక్విప్ మెంట్ ఎందుకు వెళ్ల లేదో తెలియదు ఒకసారి ముఖ్యమంత్రిగారు, మేమందరం గుడివాడకు వెళ్లాము. అప్పుడు అక్కడ ఒక బాంబు పేలింది. వరంగల్ లో బాంబు గురించి లక్ష్మణదాసుగారు చెప్పినటువంటిది కాదు. గుడివాడలో explosion జరిగి కొందరి కాళ్లు పోయాయి. వెంటనే హాస్పిటల్ కు తీసుకుపోయి ప్రథమ చికిత్స చేయాలంటే అక్కడ క్లోరోఫారంమాస్ ఒకటి ఉన్నది. రెండోదేఉంటే వారికి చచ్చిపోకుండ సేవ్ చేయడానికి వీలుండేది ఇటువంటి స్థితిలో ఈనాడు హాస్పిటల్లో ఉన్నాయి. నేను ప్రభుత్వాన్ని అభ్యర్థించేది వారికి విశ్వాసం ఉంటే ఈ హౌసులో ఉండే డాక్టరు సభ్యులతోగాని లేక ఇంకా నిపుణులైన వారితోగాని ఒక కమిటీని వేసి మన హాస్పిటల్సు అన్నీ సర్వే చేయించి అక్కడ ఉన్న లోపాలను తెలుసు కోవాలి. ఆ మేన్యువల్ లో రోగులకు ఇవ్వవలసిన కోడిగుడ్డు వెయిట్ ఇంత ఉండాలని కూడ చూపించారు 1 25 ఔన్సులు వెయిట్ ఉంటేనే ఆ క్రోడిగుడ్డును కంట్రాక్టర్స్ దగ్గరనుండి అంగీకరించమన్నారు మీట్ తీసుకొన్నప్పుడు—అది మగ గొర్రె మీట్ అయిఉండాలి, ఆ గొర్రె 25 ఎల్ బి. వెయిట్ అయి ఉండాలి అని వారు ఆ సివిల్ మెడికల్ మేన్యువల్ కోడ్ లో పెట్టారు. కాని, దురదృష్టవశాత్తు ఆ సివిల్ మెడికల్ మేన్యువల్ అట్లాగే ఉన్నదికాని, జరిగే పనులు అట్లాగే జరుగుతున్నవి. పెద్దపెద్ద హాస్పటల్స్ లో కూడ కనీస సౌకర్యాలకు లోపం కనబడుతున్నది. మా రాజాగారు చాలా కష్టపడి శ్రద్ధతో వాటిని అభివృద్ధిచేయాలని కృషి చేస్తున్నారు అయినప్పటికీ ఎక్కడ లోపము ఉన్నదో నాకు తెలియదు. ఈ లోపాన్ని తెలుసుకొని దానికి మందువేయటానికి ప్రయత్నంచేయాలి మరి నా మెడికల్ రిసర్చి ఎట్లా ఉన్నా, మన హాస్పటల్స్ అభివృద్ధిచేసే రిసర్చి అయినా వెంటనే ప్రారంభించమని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగా బ్రహ్మానందరెడ్డిగారు వచ్చిన తరువాత కన్ సల్ టేటివ్ కమిటీ అని ఒకటి వేశారు అందరము సంతో సించాము. ఈ కన్ సల్ టేటివ్ కమిటీలో స్వపక్షంఅన్నది లేకుండా అందరి ప్రతి నిధులను వేశారు కాని ఫంక్షనింగ్ లో ఏ నలక అడ్డము పడ్డదో నాకు అర్థంకావటం లేదు కాని—నేను సభ్యుడిగా ఉన్న కన్ సల్ టేటివ్ కమిటీ ఒక్కసారి డిశంబరు నెలలో సమావేశమైనది. మిగతా కన్ సల్ టేటివ్ కమిటీలు ఎలా పనిచేస్తున్నవో

నాకు తెలియదు. చాలా అభ్యుదయ మార్గమున ప్రభుత్వపరిపాలన నడపాలన్నటువంటి మన ముఖ్యమంత్రిగారు వారు వాంఛించినట్లుగా యీ కన్సల్టేటివ్ కమిటీలు తరచు ఎందుకు కలవటంలేదో, వాటియొక్క ఫలితాలను ఎడ్మినిస్ట్రేషన్‌కు ప్రజలకు ఎందుకు అందచేయటంలేదో, ఎందుకు యీ జాగుఅవుతున్నదో వారు ఒకసారి తప్పకుండా విచారించి—యీ కన్సల్టేటివ్ కమిటీలన్నీ త్వరగా తరచు మీట్ అవుతున్నట్లయితే, ఇలాంటి విషయాలన్నీ వారి దృష్టికి తీసుకురావడానికి అవకాశం ఉంటుంది కాబట్టి—దాని విషయంలో వారిని శ్రద్ధ వూనవలసిందని మనవిచేస్తున్నాను నిన్న ఇందిరాగాంధిగారు వచ్చి ఇక్కడ ఖైరతాబాదులో ఉన్నటువంటి స్లమ్స్ అన్నీ తీసివేయటానికి, ఆ స్లమ్స్‌లో ఉన్నటువంటి నివాసస్థులు అందరికి మంచి గృహాలు నిర్మించటానికి ఆదర్శ హైజనిక్ గృహాలు నిర్మించటానికి శంఘుస్థాపనచేశారు చాలా సంతోషించవలసిన విషయం అది చాలా అవసరమే ఎక్కడో అగ్రదొక్కబడినవారికి—కూలి చేసుకొని ఇంటికివెడితే చెమట ఆరేటట్లు స్నానంచేయటానికి నీరు లేకపోయినా గాలి వచ్చేటటువంటి ఇండ్లు చాలా అవసరం కాబట్టి, దాని విషయంలో శ్రద్ధవూనటం చాలా సంతోషించవలసిన విషయము అయితే ఒక్క హైదరాబాదు నగరం విషయంలోనేకాదు స్లమ్స్ లేనటువంటి ప్రాంతంలేదు హరిజనులగురించి కొంత జరుగుతున్నది హరిజనులు కానటువంటివారు బస్తీలో యీ స్లమ్ ఎరియాస్‌లో ఉన్నటువంటివారు ఉన్నారు అజీత్‌సింగ్‌గారు విజయవాడకు స్పెషల్ ఆఫీసర్‌గా ఉండగా "One in every three is living in slums in Vijayawada" అని ఆయన రిపోర్టు ఇచ్చారు విజయవాడలో ఉన్న స్లమ్స్ అలాంటి దీనస్థితిలో ఉన్నవి. దానికి ఎంతో కొంత డబ్బు ఇచ్చారు. అయితే దురదృష్టవశాత్తు ఎర్రర్ ఆఫ్ జడ్జిమెంట్‌వల్ల తీసుకువెళ్ళి బుడమేటివద్దున ఆయన పెట్టినందువల్ల 5 లక్షల రు లు బుడమేటిలో పోసినట్లు అయింది అసలు మనకు ఉన్న పట్టణముల సంఖ్య తక్కువ. అక్కడ స్లమ్స్ చాలా ప్రబలంగా ఉన్నవి కీర్తిశేషులు ఆలపాటి వెంకటరామయ్యగారు మంత్రిగా ఉండగా, తెనాలి విశాఖపట్నంలాంటి కొన్ని ప్రాంతాలకు ఇచ్చారు నేను మనవిచేసేది ఏమిటంటే—1975 నాటికి ఐదవ పంచవర్ష ప్రణాళిక పూర్తిఅయ్యేటప్పటికి మన పర్ కేపిటా ఇన్‌కమ్ రెట్టింపు అవుతుంది, అప్పటిదాకా మీరు వేచిఉండండి అనేకంటె వెనువెంటనే—యీ సంవత్సరంలో అవకాశం ఉంటే యీ సంవత్సరం లేక నాలుగవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలోనే ప్రభుత్వాన్ని నేను ఏమి చేయమని కోరుతున్నానంటే—ప్రతి పట్టణంలో ఉన్న ప్రతి స్లమ్‌లో ఒక ఆదర్శగృహాన్ని—హార్బర్‌లో లైట్‌హవుస్ పెట్టినట్లుగా—ఒక ఆదర్శగృహాన్ని నిర్మిస్తే—అయ్యా, ఇట్లాంటి ఇండ్లు నీకు 75 నాటికి వస్తుంది ; ఆ ఊళ్లో నీకు 1985 నాటికి వస్తుంది, లేదా, 1968 నాటికి ఇట్లాంటి ఇంట్లో నీకు కాపురం చేసుకొనే అదృష్టం వస్తుంది అని—ఎట్లా దేవునిగుళ్లను పెట్టుకొని పూజిస్తున్నామో, ఎట్లా హార్బర్‌లో లైట్‌హవుసెస్ ఉన్నవో అట్లా—ప్రతి స్లమ్ ఇంప్రూవ్ చేయటానికి ప్రయత్నం చేయాలి. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు గవర్నమెంట్ రిజైన్ చేయాలని చెప్పారు వారు అధికారంలోకి వచ్చినా, అన్ని స్లమ్స్‌లోనూ అల్లాఉద్దీన్ వండర్‌ఫుల్ లాంప్‌లాగా ఒక్కసారి భవనాలు నిర్మించటానికి అవకాశం ఉండదు. ప్రతి స్లమ్‌లో, ప్రతి

పట్టణంలో ఒక ఐడియల్, ఒక మోడల్ హౌస్ నిర్మించి, యీ మాదిరి ఇండ్లు యివ్వటం ప్రభుత్వ ధ్యేయమని చెప్పినట్లయితే కొంత విశ్వాసము సంతోషము కలగటానికి అవకాశం ఉంటుంది అలాచేయమని కోరుతున్నాను. కీర్తిశేషులైన ప్రధాని నెహ్రూగారు కులూ వేలీలో విశ్రాంతి తీసుకొంటూ, అప్పట్లో ముఖ్యమంత్రిగా ఉన్న సంజీవయ్యగారికి వ్రాసినటువంటి ఒక ఉత్తరం ఇటీవల ఒక సందర్భంలో నాకు దొరికింది. అందులో ఉన్న ముఖ్యమైన భాగాలు చదువుతాను. "While we are no doubt busy with the important question of State, may I draw your attention to the matters which are wholly unconnected with each other or in major decisions of the State. While yet I think they are important enough to merit your consideration, you are constantly discussing the problems of slums as to how to remove them. Some little progress is made in the big cities but while this little progress is made, in dealing with old slums, new slums grow." వారికి ఉన్నటువంటి దూరదృష్టితో ప్రాఫెటిక్‌గా చెప్పారు ఉన్న స్లమ్స్‌ను మనం ఇంప్రూవ్ చేయలేకపోతున్నాము, వీటికి మనుషులు, మునిమనుమలుగా కొత్త స్లమ్స్ తయారవుతున్నవి. అందువల్ల వెనువెంటనే ప్రభుత్వం వారు—నేను ఇందాక మనవిచేసినట్లు— ప్రతి స్లమ్‌లో ఒక ఆదర్శ హైజనిక్ హౌస్ నిర్మించటం, కొత్త స్లమ్ రూపొందించకుండా క్రాస్ అప్ కాకుండా చర్యలు తీసుకోవటం అవసరమని నేను అభిప్రాయపడుతున్నాను. "The first thing to do is toprevent the formation of new slums, otherwise all our labour is in vain." అని మన కులూవేలీనుండి నెహ్రూగారు యింకా అనేక విషయాలు వ్రాశారు. నిన్న దాదాపు గంటసేపు ఆబిడ్ రోడ్ మీద ఊరేగింపువల్ల ట్రాఫిక్ ఆగిపోయి ప్రజలకు ఇబ్బందికలిగింది. ఎన్. జి. ఓస్. యాజిటేషన్‌కంటే ముందర—యన్. జి. ఓ. ల కంటె హీనస్థితిలో మన మునసబు కరణాలు గ్రామ సిబ్బంది ఉన్నారు. 1957 అనంతరామన్ కమిటీ రిపోర్టు ప్రకారంగా—యుగయుగాలుగా వారు వున్నారు. వేదం ఎప్పుడు పుట్టిందో గ్రామాలు అప్పుడు పుట్టాయి. గ్రామాలు ఎప్పుడు పుట్టాయో అప్పుడు మునసబు కరణాలు పెట్టి వారు: ట్టారని చరిత్రలో వ్రాశారు. బరాబహత్ అన్న పదం ఏదో ఉపయోగించారు. అంటే గ్రామంలో వంశపారంపర్యా వస్తున్నవారు పన్నెండుమంది. పన్నెండుమందిలో ఐదుగురు మునసబు, కరణం, వెట్టి, నీరిగంటి ఇట్లాంటివారు. మిగతా ఐదుగురు కమ్మరి, కుమ్మరి యీ తరగతికి చెందినవారు ఈ పన్నెండుమంది ఎప్పటెప్పటినుండో అనాదిగా వస్తున్నారని చెప్పారు. 1875 లో యాక్టింగ్ గవర్నర్ జనరల్‌గా ఉండిన సర్ విలియమ్ మెడ్‌కాఫ్‌గారు పార్లమెంట్‌కు వ్రాస్తూ "It has got embedded into the village life of this country like Kusha race." అని వారు వర్ణించారు ఈ పంచాయతీరాజ్యాన్ని మీరు డిస్టర్బ్ చేయవద్దు, యీ యూనిటీ పోతుంది, యీ గ్రామజీవితాన్ని మీరు డిస్టర్బ్ చేయవద్దు అని ఆయన స్ట్రాంగ్‌లీ వర్ డెడ్ నోట్ పంపించారని చరిత్ర తెలుపుతున్నది. దురదృష్టవశాత్తు మన రాజ్యాంగంవల్ల వారికి వంశపారంపర్యా హక్కులు ఉండటం—It is repugnant to Article 16 of the Constitution అని [illegible] లో మన సుప్రీమ్‌కోర్టువారు చెప్పారు. సుప్రీమ్‌కోర్టుయొక్క తీర్పు

ఎవరూ కాదనటానికి వీలులేదు అయితే యిప్పటికి మన రాజ్యాంగాన్ని దాదాపు 17, 18 సార్లు సవరణ చేయటం జరిగింది కొన్నిసార్లు కోర్టు తీర్పులు బట్టి, మరికొన్నిసార్లు మనయొక్క ఎడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పీరియన్సెస్ బట్టి సవరణ చేయటం జరిగింది. అందువల్ల యీ వంశపారంపర్యా హక్కు పోకుండా, దీనిని నిలిపేటితిని అవసరమైతే కాన్‌స్టిట్యూషన్‌ను సవరణచేస్తే బాగుంటుందేమో ననే నా అభిప్రాయంగా కనబడుతున్నది. అది సమంజసమని ప్రభుత్వం అభిప్రాయపడితే దానిని మన ప్రభుత్వం కేంద్రానికి రికమెండ్ చేసినట్లయితే తప్పకుండా కేంద్రం దానిని అంగీకరించే అవకాశం ఉన్నది. ఈనాడు ఆంధ్ర ప్రదేశ్ యొక్క ప్రతిష్ట ఢిల్లీలో ఎంత స్థాయిలో ఉన్నదంటే—దాదాపు ఎవరెస్ట్ స్థాయిలో ఉన్నదని చెబితే అది ఏ మాత్రం అతిశయోక్తి కాదు. అది మన నాయకత్వం యొక్క చతురత అని చెబితే అది అతిశయోక్తి కాదు వారిని నేను ఏదో ప్రస్తుతి చేస్తున్నానని కూడ అభిప్రాయపడటానికి అవకాశం లేదు. మనం 1955 దాకా ఎన్నికల గల్లంతులు పడాలో అన్నీ మనం పడ్డాము సంజీవిలాగా సంజీవిరెడ్డిగారు వచ్చారు. వారు ఐక్యత తీసుకువచ్చారు దానిని కన్‌సాలిడేట్ చేసిన తర్వాత ఆ ఏక్యతను బ్రహ్మానందరెడ్డిగారి చేతిలో పెట్టారు. అప్పుడు తెలియక, ఊహించలేక కొందరు ఏదో పట్టాభిషేకమని, ఆ రాజ్యమని అన్నవారందరూ— All their expectations were belied బ్రహ్మానందరెడ్డిగారి రాజ్యం వచ్చిన తర్వాత నిజంగా బ్రహ్మానందంగా జరుగుతున్నదని చెప్పినా, అతిశయోక్తి కాదు. అందువల్ల మనస్థాయి చాలా ఎక్కువగా ఢిల్లీలో ఉన్నదిగనుక ఈ రాజ్యాంగం ఆర్టికల్ 16 ను సూటబుల్‌గా అమెండ్ చేసి వంశపారంపర్యా హక్కును యీ గ్రామ ఉద్యోగులకు ఉండేటట్లుగా చేయటం చాల మంచిదని నేను అభిప్రాయపడుతున్నాను. ఇటీవల శర్మ నాయకత్వాన రాయలసీమ గ్రామ ఉద్యోగులు ముఖ్యమంత్రిదగ్గరకు వెళ్ళినపుడు వారికివున్న సహజమైన ఉదారబుద్ధితో ఏమి అన్నారంటే—గతాన్నంతా మరచిపోండి, మీకు ఏమికావాలో మీరు మెమోరాండం యివ్వండి అన్నారు. చాలా శుభోదయం. వారికి, వారిద్వారా మన దేశానికి మన గ్రామాలకు ఎంతో భవిష్యత్తు ఉన్నదని చెప్పటానికి యిదే తార్కాణమని చెబుతున్నాను ఈ సందర్భములో లక్ష్మీకాంతరెడ్డిగారు, చిన్నప్పరెడ్డిగారు శర్మగారు మొదలైనవారందరూ ముఖ్యమంత్రిగారివద్దకు రాయబారములు తీసుకువెళ్ళి, వారిని ఒప్పించి గ్రామ ఉద్యోగుల వంశపారంపర్యా హక్కు పోకుండా చేయటానికి ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. మన ముఖ్యమంత్రిగారిలో నేను కనిపెట్టినది ఏమిటంటే— He has a correct and sympathetic understanding of the problems of the people and has honest apprach to the solution of those problems. నిన్నకూడ ఇందిరాగాంధీగారి సభలో మాట్లాడుతూ "I do not think we are able to give enough of what our people want"— అని అన్నారు. ముఖ్యమంత్రి ఇంత నిర్భయంగా— అందులో అపోజిషన్‌వారు ప్రతిదానిని ఉపయోగించుకొంటారనీ స్థితిలో ఉన్నప్పుడు— వారు యీ విధంగా మాట్లాడారంటే, వారియొక్క సిన్సియారిటీ ఆఫ్ పర్పస్ అండ్ ఆనెస్ట్ ఆఫ్ అప్రోచ్ మనకు ద్యోతకమవుతుంది. ముఖ్యమంత్రిగారిని ముఖ్యంగా నేను అర్థించేదేమిటంటే— వంశపారంపర్యా హక్కుపోయే చట్టాన్ని దయచేసి మీరు తీసుకురావటం అంత

మంచిదికాదని నేను అభిప్రాయపడుతున్నాను. ఎందుకంటె, ఈ దేశంలో వున్న గ్రామ ఐక్యతను గ్రామ సౌభాగ్యతను గొడ్డలి పెట్టుగాపెటి నరికివేసిన బ్రిటిష్ సామ్రాజ్యవాదులు, ఈస్టుఇండియా కంపినీవారే ఆ ఆఫీసర్స్ జోలికి వెళ్లటానికి జడిసారు. ఇది పాముకపుట్ట, దీనిని దళించినట్లయితే ఏ విపత్తు ఏ ఫలితాలు వస్తాయోనని యీ గ్రామ ఉద్యోగుల ఇన్‌స్టిట్యూషన్‌ను వారు డిస్టర్బ్ చేయలేదు ఇదే అనంతరామన్ కమిటీవారు కూడ చెప్పారు ఈ హెరిడిటరీ రైట్ నిలప టానికి అవసరమైతే కాన్‌స్టిట్యూషన్ ఆర్టికల్ 16 ను అమెండ్ చేయటంగాని, మరొక రీతిగాగాని, ఏమిచేస్తే బాగుంటుందో అది చేయమని నేను మనవి చేస్తున్నాను. పంచాతీరాజ్యం వచ్చిన తరువాత, రెవిన్యూబోర్డు లెవెల్ నుండి జిల్లా లెవెల్ వరకు రెవిన్యూ డిపార్టుమెంటుకు పంచాయితీరాజ్యానికి సంబంధం ఏర్పాటుచేశారు. చెన్నారెడ్డిగారు చెప్పినట్లుగా సింథసైజ్ చేశారు. వారి పవర్స్ అన్నీ టాగాన్ చేశారు. అయితే గ్రామసీమకు వచ్చేటప్పటికి, వారిదారి వారిదే, వీరిదారి వీరిదే అయింది. విలేజ్ లెవెల్ వర్కర్స్‌కు, అక్కడ వున్న మునసబు కరణాలకు, అక్కడ వున్న పంచాయితీకి ఏ విధమైన సంబంధము లేదు ఎందుకు యిలా చేశారని నేను యిటీవల మన రాష్ట్రానికి వచ్చిన ఎస్. కె. డే. గారిని సంప్రతిస్తే మీ రాష్ట్రం చేసుకొంటే, మాకు అభ్యంతరం లేదు అన్నారు. అనంతరామన్ కమిటీ రికమెండేషన్స్ చదవటానికి యిప్పుడు నాకు టైమ్ లేదు, కాని ఒక విషయం చెప్పి సంతృప్తిచెందుతున్నాను. వారు రికమెండ్ చేశారు వీరందరిని కూడ ఎక్స్ అఫిషియో మెంబర్స్ విత్‌అవుట్ రైట్ టు వోట్ వెంకటరామయ్యగారు పెట్టిన మునిసిపాలిటీస్ బిల్లులో M L As and M L. Cs are Ex-officio Members without the right to vote for the election of the Chairman— అవి ఎలా పెట్టారో అలాగే యీ పంచాయితీలలోకూడ మునసబుకరణాలకు ఎక్స్ అఫిషియో మెంబర్‌షిప్ యిచ్చి, without any right to vote but to have the right to record whatever they feel on any subject— అనిచెప్పి మన పెద్దలు బ్రహ్మాయ్యగారు అనంతరామన్‌గారు చేసినటువంటి సిఫార్సులుకూడ నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను దానిని దృష్టిలో పెట్టుకొని వారి అమాల్గమేషన్స్ పెంచటానికి ప్రయత్నం చేయాలి. పంచాయితీరాజ్యంలో అన్ని పంచాయితీలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్‌ను వేయాలని అంటున్నారు. కొందరు ఏమి చెప్పారంటే — మునసబ్‌ను పంచాయితీ సభ్యుడుగా చేసి, కరణం గారు account వ్రాసేవాడు కనుక అతనిని part time clerk గా లేక Executive Officer of every second grade, or third grade Panchayat చేయాలని ఆ సిఫార్సులో కొందరియొక్క అభిప్రాయంగా ఉన్నది. అందువల్ల ప్రభుత్వం వీటిని దృష్టిలో పెట్టుకోవాలి. Revenue collections కూడ పంచాయితీలకు అప్పచెప్పబోతున్నాము. కరణంగారిమీద పంచాయితీవారికి ఏవిధమైన control లేకపోతే అది వసూలు చేసుకొని ఆయన అత్తవారింటికో ఎక్కడికో వెళ్ళిపోవచ్చు. అందువల్ల ఈ సంబంధం యిక్కడిమంచి కలపడానికి యిలా ఏర్పాటు చేసినట్లయితే బాగా ఉంటుందని అభిప్రాయపడుతున్నాను Hereditary system తీసివేసి మామూలు service కు recruit చేయడం మొదలుపెడతారు. ఇక్కడైతే class IV లో చేరి B.A. pass అయితే L. D. C. గా రావచ్చునని

ఆశ ఉంటుంది L. D C గా చేరిన graduate. U. D C., Superintendent, వాడి అయ్యర్దాయిం బాగా ఉంటే Assistant Secretary అవడానికి అవకాశం ఉన్నది గ్రామోద్యోగస్థులుగా recruit చేసిన తరువాత promotion ఏమి ఉన్నది ? Recruitment కు అవకాశం ఉన్నది గాని promotion కు ఎక్కడా అవకాశం ఉండదు. అయితే తాలూకా ఆఫీసులో గుమాస్తాగా తీసుకుంటాము అని చెప్పవచ్చు. East India Company British వారు కూడ తొలగించడానికి సందేహపడ్డటు వంటిది దృష్టిలో పెట్టుకొని hereditary system retain చేస్తూ ఉండవలసిందని నేను మనవి చేస్తున్నాను

Non gazetted officers గురించి సానుభూతి లేనటువంటివారు ఎవరూ లేరు మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో Planning Commission, కేంద్ర ప్రభుత్వం 'Questions and Answers' అని ఒక పుస్తకం వేశారు అందులో ఒక question—What is the way for the successful implementations of the plan ? అంటే "We have an efficient Government" అన్నారు రెండవది What is the back bone of the Government ? అంటే Back bone of the Government is services. కనుక ఏ wise Government వాళ్ళ services తో quarrel చేసుకోదు It is a domestic adjustment or something like that. వాళ్ళను అసంతృప్తి పరచి, వాళ్ళదగ్గరనుంచి work extract చేయడానికి ఏ ప్రభుత్వము ఉద్దేశిస్తుంది ? 1956 లో ఆంధ్రప్రదేశ ప్రభుత్వము ఏర్పడ్డప్పటినుంచి, 1957 నుంచి N. G Os యొక్క బాగోగులను మన ప్రభుత్వం పరిశీలించడం ప్రారంభించింది సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, బ్రహ్మానందరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు, వీరు వచ్చినతరువాత కూడ ఎప్పటికప్పుడు వాళ్ళ cost of living index ను consideration లోకి తీసుకొని—అయితే వాళ్లు కోరినంత యివ్వలేకపోవచ్చుగాని ఏదో కొంత చేసి వాళ్లను సంతృప్తిపరచడానికి ప్రయత్నం చేసినారు. గత శాసనసభలో అనుకుంటాను ఒక paper చదువుతూ యింతవరకు దాదాపు 11 కోట్ల రూపాయలు N G Os యొక్క D A వాళ్ళయొక్క pay structure ను improve చేయడానికి ప్రభుత్వం ఖర్చు చేసినది ఇంత మొత్తాన్ని మహారాష్ట్రగాని మద్రాసుగాని మరెవరుకూడ చేసి ఉండలేదు అని వారు చెప్పడం జరిగింది. దాని తరువాత December లో గాంధిభవన్ ప్రకాశం హాల్‌లో N. G Os conference జరిగింది. ఆనాటి దృశ్యాలు ఈనాటికి కంటికి కట్టినట్లు కనబడుతున్నాయి. అక్కడికి మన ముఖ్యమంత్రిగారిని వారు ఎంతో బ్రహ్మానందంగా receive చేశారు. వారి నాయకత్వం క్రింద మేము ఎంతో హాయిగా ఉన్నాము అని శ్రీరాములుగారు చెప్పారు. చెప్పడమే కాకుండా "I assure the Chief Minister that I want to make the N G Os an instrument of the service of the country and the people" అని శ్రీరాములుగారు గంభీరముగా చేసినటువంటి statement ఈనాటివరకుకూడ నా చెవులలో గుయ్యిమంటున్నది. December లో జరిగి యిప్పటికి 6 మాసాలు అయింది చెన్నారెడ్డిగారు వారి budget speech లో Pay Commission వేశామని చెప్పినప్పుడు నేను వారిని 'it is a typical Chenna Reddy Budget Sir' అని అభినందించాను ఇలాంటి మా అభినందనలు పొందడానికి కారణం—"I placed myself in the position of opposition and then drafted the budget" అని వారు చెప్పారు. వారు Pay

Commission వేయగానే అన్ని సమస్యలు Pay Commission పరిశీలించి అందరికి సామరస్యంగా సంతృప్తికరంగా ఉండే award ను యిస్తారని ఆశించారు వారి member కూడ కావాలి అన్నారు అది చెప్పగా వారి పట్టుదల వదలివేశారు. ఇప్పుడు వచ్చిన తగాదా interim relief గురించి. Interim relief 5 రూపాయలు యిస్తే 13 రూపాయలదాకా వారు పెంచమన్నారు. దానికి వారు చెప్పే కారణం మద్రాసులో మైసూరులో పెంచారు కనుక యి . కూడా ఎందుకు పెంచకూడదు? అది ఎం సహేతుకమైనదిగా కనబడలేదు నిన్ననే Finance Department వారు యిచ్చినటువంటి దానిని బట్టి చూసినట్లయితే 1958—59 లో our N. G Os' positions better than that of Mysore and Madras ఈరోజున మద్రాసు మైసూరుప్రభుత్వం N G. Os' కు dearness allowance ఎక్కువ యిచ్చారు కనుక మాకు యివ్వమని ఆందోళన చేస్తున్నారు. అది సమంజసమైన సహేతుకమైన వాదన కాదు 1958-59లో మైసూర్ మద్రాసుN. G. Os ఆంధ్రప్రదేశ్ మాదిరి మాకు పెంచమని వాళ్ళు ఆందోళన చేసి ఉండవలసిందిగదా! కనుక approach అది కాదు Cost of living is increasing. The Chief Minister notes all this He has a sympathetic heart We are all sympathetic to the cause of the N G Os All including the opposition say that we are fishing in troubled waters. The Chief Minister will rise to the occasion and do the needfull ఆ విధంగా చేసుకుంటూ వచ్చినప్పుడు-యిప్పుడు మనకు 40 % of our revenues సిబ్బంది యొక్క ఖర్చు క్రింద పోతుంది-N G.Os గాని, ఉపాధ్యాయులు గాని, local administration లో ఉన్నవారు గాని, అయితే మద్రాసుకు మనకు చిక్కు ఎక్కడ వచ్చినది అంటే మద్రాసు వారి యొక్క ఆదాయం, వారి budget చూసినట్లయితే, ఎక్కువ. మన ఆదాయం తక్కువ ఒక్క అమ్మకం పన్నులోనే మన అమ్మకం పన్నుకంటె వారికి ఎక్కువ వస్తుంది హార్బర్ ఉండడంవల్లగాని యితర కారణాలవల్లగాని. అక్కడకూడ leakages ఉన్నాయని భక్తవత్సలం గారు నాడారుగారు చెపుతున్నారు అక్కడికి రు 22 కోట్లు, 23 కోట్లు దాకా అమ్మకం పన్ను వస్తుంది. ఇక్కడ మనకు రు 13 కోట్లు, 14 కోట్లు వచ్చేటప్పటికి త్రాహి త్రాహి అయిపోతున్నది వారివి 13 జిల్లాలు మనవి 20 జిల్లాలు. జిల్లా కలెక్టర్లు 20, Additional collectors ను వేస్తున్నాము. ఒక్కొక్క కలెక్టరుకు ముగ్గురు P A లు ఈ విధంగా చూసినట్లయితే మద్రాసు expenses కన్నా Mysore expenses కన్న మన జిల్లాల సంఖ్య ఎక్కువ ఉన్నందు వల్ల మన administrative set up వేరుగా ఉన్నందువల్ల యిక్కడ ఖర్చు జాస్తి. దానిని దృష్టిలో పెట్టుకొని సానుభూతితో వారియొక్క కోరికలను ఏ విధంగా చేస్తే సంతృప్తి కలిగి మన యొక్క administrative efficiency పెరగడానికి అవకాశం ఉంటుందో ఆ విధంగా చేయాలని ముఖ్యమంత్రిగారికి నేనేకాదు, అవకాశం వచ్చినటువంటి అందరు సభ్యులు విజ్ఞప్తి చేస్తారు అలాంటి పరిస్థితిలో దానిని ఓదో పెద్ద issue గా చేసి కాంగ్రెసు వారందరికి దీనియందు సానుభూతి లేదు. మేమే మీకు ధర్మకర్తలుగా ఉన్నామని అటువంటి అభిప్రాయిం, వారు చేయకూడదని నా యొక్క తాత్పర్యము కాదు. అలాంటి ఆశలు వారికి కల్పించినప్పటికి వారికి ఆశాభంగం కలుగునని తమద్వారా నేను హెచ్చ

రిస్తున్నాను. Bank rate విషయం అది మన subject కాకపోయినా కేంద్ర ప్రభుత్వం యొక్క subject అయినా రెండు మాటలు చెప్పడానికి సాహసిస్తున్నాను.

మిస్టర్ డిప్యూటి స్పీకర్ — Non official resolution వస్తుంది

డాక్టర్ టి వి ఎస్. చలపతిరావు — జాతీయం చేయమనండి నేను చెప్పేది జాతీయం చేయమని, వద్దని కాదు ఈ రోజు current subject గురించి నేను మాట్లాడుతున్నాను Bank rate పెంచారు ప్రజలవద్ద ఉన్న డబ్బును deposits రూపంగా బ్యాంకులు ఎక్కువ ఆకర్షించగలిగి, deposits గా వచ్చిన డబ్బును తిరిగి పెట్టుబడి పెట్టడానికి ఉపయోగపడుతుందని పెంచారు అయితే నాకు అర్థంకాని విషయం ఏమిటంటే-మన దేశంలో ఎంతమంది ప్రజలకు bank లో deposit చేసే habit cultivate చేశారు ? అసలు డబ్బు ఉన్నవాళ్ళ సంఖ్య చాల తక్కువ. 100 కి 14 మందికంటె ఎక్కువ లేరు. ఆ 100 కి 14 మందిలో bank లోనే deposit చేసి bank వడ్డీతో తృప్తి చెందే ధనవంతులు మన దేశంలో చాల కొద్దిమంది ఉన్నారు ½ % వుంటారో, వుండరో అలా సదుద్దేశ్యంతో చేసిన bank rate పెంచి నందువల్ల వచ్చిన విషఫలితాలు ఏమిటంటే— బియ్యం, కిరసనాయిలు, మిరపకాయలు, చింతపండు డియర్ అయింది అంటున్నారు. ఇప్పుడే వాటిని కొనే డబ్బుకూడ డియర్ అయిపోయింది. The money market has become very tight. ఎప్పుడైతే deposits కు 7½% వారు యిస్తున్నారో lend చేసేవారికి 10 %, 9 % తక్కువలేనిది banks lend చేయడం లేదు అందులో secured వాటిమీద గాని advance చేయమంటున్నారు మామూలుగా యిచ్చేటటువంటి over drafts, unsecured వాటన్నిటికి restrictions తీసుకువచ్చి పెట్టారు. Consumers rate తగ్గడానికి బదులు ధర పెరిగిపోతున్నది. నేను ఒక rice mill వ్యాపారమో ఏదో చేస్తున్నాను. ఇదివరకు నాకు 10 వేల రూపాయలు 6½ % వడ్డీకి యిస్తూ ఉంటే ఇప్పుడు 9½ % బాంకు యిస్తున్నది వడ్డీ rate ఎక్కువేకాక amount కూడ తగ్గింది. 10 వేల రూపాయలు advance ను 5 వేల రూపాయలకు తగ్గించారు తగ్గించినందువల్ల private under ground activity గా ఉన్నటువంటి bankers దగ్గరకు వెళ్ళి 3 రూపాయలు, 4 రూపాయల వడ్డీకి వాళ్ళ అవసరాన్ని బట్టి నోట్ వ్రాసి తీసుకువస్తున్నారు తీసుకువచ్చి నందువల్ల consumers యొక్క price తగ్గించడానికి బదులు ఎక్కువ అయింది. అందువల్ల నేను అభిప్రాయపడేది ఏమిటంటే— The remedy has proved worse than the disease' . తిరిగి పరిశీలించమని కేంద్రప్రభుత్వాన్ని మన ప్రభుత్వం అర్థించవలసిందిగా కోరుతూ నేను school of tropical medicine విజయవాడలో స్థాపించమని వారిని యిదివరకే అర్థించాను. వారు on principle అంగీకరించారు దానిని కూడ త్వరితగతిని అమలుజరపమని యింత అభ్యుదయకరమైనటువంటి మన శాసనసభవారు చేసినటువంటి చర్చలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి ప్రణాళికలయొక్క ఫలితాలను వీటియొక్క picture ను చక్కగా ప్రదర్శిస్తూ మనకు గవర్నరుగారు address యిచ్చినందుకు

వారికి మరోసారి హృదయపూర్వకమైన ధన్యవాదాలు అభినందనలు చెపుతూ తమరు సహనంతో యింత మంచి అవకాశం యిచ్చినందుకు తమకుకూడ ధన్యవాదాలు చెపుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంగళరావు :— అధ్యక్షా. శ్రీ చలపతిరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానమును నేను బలపరుస్తున్నాను గత సంవత్సరం గవర్నరుగారు ఉపన్యాసము చేసినప్పటినుండి, యీ సంవత్సరం తిరిగి ఉపన్యాసము చేసే లోపల మనం మన చిరకాల వాంఛితాలైన అనేక కార్యక్రమాలను మన రాష్ట్రప్రభుత్వము ఆధ్వర్యంలోనూ, మన ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలోనూ సాధించుకున్నాం. అందుకు వారిని మనం అభినందించవలసినది ముఖ్యంగా స్టీల్ ప్లాంట్ మనం సాధించుకున్న బ్రహ్మాండమైన కార్యక్రమం. ఎందుకోసం యీ స్టీల్ ప్లాంట్ సాధించుకున్నాం; దీనివలన రాష్ట్రానికేమి వస్తుంది ? అంటే — రెండవ ప్రణాళిక, మూడవ ప్రణాళికలలో మన రాష్ట్రంలో సెంట్రల్ సెక్టర్ లో ఇండస్ట్రీస్ నిమిత్తం ఖర్చుపెట్టినది 88 కోట్లు భారతదేశం మొత్తంమీద ఖర్చుపెట్టింది 3,700 కోట్లు 3,700 కోట్లు దేశం మొత్తంమీద సెంట్రల్ సెక్టర్ లో ఖర్చుపెడితే మనరాష్ట్రంలో సెంట్రల్ సెక్టర్ లో ఖర్చుపెట్టినది రెండవ ప్రణాళికలో 40 కోట్లు, మూడవ ప్రణాళికలో 48 కోట్లు మాత్రమే. ఈ రీజినల్ ఇంబాలెన్స్ తగ్గించ డాన్ని గూర్చి మన రాష్ట్రంలో ఎన్నో సార్లు చర్చించాము. మొత్తం భారతదేశంలో చూస్తే మనరాష్ట్రంలో యావరేజ్ న పర్ కాపిటా ఇన్ కం తక్కువ కావడానికి ప్రధానమైన కారణం ఇదే. ఈ విషయం నాలుగవ ప్రణాళిక తయారుచేసుకునేటప్పుడు అనుకున్నాము కూడా సెంట్రల్ సెక్టర్ తరపున ఏ రాష్ట్రములో అయితే ఎక్కువ ఖర్చు జరుగుతుందో ఆరాష్ట్రంలో పర్ కాపిటా ఇన్ కం పెరుగుతుంది. ఆ ఉద్దేశంతో నాలుగవ ప్రణాళికలో కనీసం 700 కోట్లు అయినా సెంట్రల్ గవర్నమెంటు మన రాష్ట్రంలో ఖర్చుపెట్టాలని 800 కోట్లదాకా ప్రైవేటు సెక్టర్ లో గనుక పెడితే నాలుగవ ప్రణాళిక ఆఖరు నాటికి పర్ కాపిటా ఇన్ కం అలిండియా యావరేజికి రావడానికి అవకాశం వుంటుందని అనుకోవడం జరిగింది. నాలుగవ ప్రణాళిక యొక్క తుదిస్వరూపం ఏర్పడకముందే యీ వార్త రావడం చాలా శుభప్రదమైనది. 600 కోట్ల రూపాయల పెట్టుబడితో 40 లక్షల టన్నుల ఉక్కు, తయారుచేసే కర్మాగారాన్ని విశాఖపట్టణంలో స్థాపించడానికి ఎక్స్పర్ట్స్ కమిటీ సిఫార్సు చేసింది, బహుశా అది మనకు రావడం ఖాయం. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం అయ్యేలోపల రోజుకు 45 వేలమందికి జీవనభృతి కలిగే అవకాశముంది. ఫ్యాక్టరీ తయారైన తరువాత, 11 వేలమంది పని చేయడానికి అవకాశముంటుంది. ఈ విధంగా ఎంప్లాయ్ మెంటు దీనిద్వారా పెరుగుతుంది. అలాగే పర్ కాపిటా ఇన్ కం పెరగడానికి, యిదివరకు మనం కోల్పోయిన దానిని తీర్చుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ముఖ్యమంత్రిగారు దీని విషయంలో చాలా శ్రమచేశారు. మన రాష్ట్రంలోని ఒక సీనియర్ ఐ. ఎ. ఎస్. ఆఫీసర్ ను స్పెషల్ ఆఫీసర్ గా వేసి ఒక రిపోర్టు తయారు చేయించి, ఆ వచ్చే కమిటీకి యింప్రెసివ్ గా తయారు చేసిన ఆ ఉద్యోగులను, ముఖ్యమంత్రిగారిని యీ సందర్భంలో నేను అభినందిస్తున్నాను. అంతేగాక, యిత్తర్రా సాధించిన విషయాలు కొన్ని ఉన్నాయి. అంతలో రాజమండ్రివద్ద గోదావరిపై రైలు-రోడ్డు బ్రిడ్జి ఒకటి. అది వస్తుంది అనుకున్నాము. రాజమండ్రి

పోరులు సత్యాగ్రహాం చేసి, యితర ఉద్యమాలు తీసుకువచ్చే సమయంలో దీనిని మనం సాధించుకున్నాం అందుకు కూడా మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించాలి. ఇన్ని కార్యక్రమాలు సాధించుకున్నాం ఇప్పుడు ఒక్కసారి వెనక్కు తిరిగి చూసుకుంటే, మూడవ ప్రణాళికలో, ఆలిండియా యావరేజి, అన్ని విషయాలలో మనకు తక్కువగా వుండటానికిగల కారణాలేమిటి ? ఈ విషయాన్ని ఒకసారి ఆలోచించాలి రెండవ ప్రణాళికలో, మూడవప్రణాళికలో మన ప్లాన్ యొక్క మొత్తం సైజు 525 కోట్ల రూపాయలు. దానిలో 111 కోట్ల రూపాయలు నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఖర్చుపెట్టాము అంటే 21 పర్సెంటు చిల్లర అన్న మాట. నాగార్జునసాగర్, తుంగభద్ర హైలెవెల్ ఛానెల్ మనకు వైట్ ఎలిఫెంట్స్‌గా తయారైనవి. ఈ ప్రాజెక్టులపై మనం ఖర్చుపెట్టడంవలన రాష్ట్రంలో ముఖ్యమైన యితర చిన్న కార్యక్రమాలపై మనమేమీ ఖర్చు పెట్టలేక ఆలిండియా యావరేజ్‌లో వెనుకబడిపోయాము. ఈ బాధతోనే మనం నాలుగవ ప్రణాళిక తయారుచేసుకుంటున్నాము. నాలుగవ ప్రణాళికలో నాగార్జునసాగర్, శ్రీశైలం గాక, మనం 700 కోట్ల రూపాయలతో రూపొందించుకొననున్నాము. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారి దృష్టికి నేను ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. నాగర్జునసాగర్, తుంగభద్ర హైలెవెల్ ఛానెల్ మొదలైన వాటిని మన రాష్ట్ర ప్లానులో గనుక పెట్టుకున్నట్లతే మనం యింకా వెనుకబడిపోయే ప్రమాద మున్నది, ఇంకా 50 సంవత్సరాలు వెనుకబడిపోతాం అని నేను మనవిజేస్తున్నాను. ఏ విధంగానయినాసరే వీటిని సెంటర్‌కు అప్పగించాలి ; లేకపోతే, స్టాట్ సైడ్ది ప్లాన్ ఖర్చుపెట్టడానికి ఎక్కువ డబ్బు తెచ్చుకోవాలి తప్ప నాలుగవ ప్రణాళికలో వీటిపై ఒక్క రూపాయి ఖర్చుపెట్టినా మనం వెనుకబడిపోతాం అని మరొకసారి చెబుతున్నాను. ఈ విషయాన్ని చాలా జాగ్రత్తగా ఆలోచించాలి మనకంటే చిన్నదైన మద్రాసు రాష్ట్రం నాలుగవ ప్రణాళిక 750 కోట్లతో తయారుచేసుకుంది. వారు ఎంతబాగా ఆలోచిస్తున్నారో ఒక్కసారి గమనించవలసిందిగా కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ విషయంలో వారు మనకంటే ఎంతో అడ్వాన్స్డ్. మనం 16 పర్సెంట్ రూరల్ ఎలక్ట్రిఫికేషన్ చేసుకుంటే, మద్రాసు గవర్నమెంటు మూడవ ప్రణాళిక చివరికి 80 పర్సెంటు చేసుకుంటుంది. 69 వ సంవత్సరం అక్టోబరు రెండు నాటికి సెంట్ పర్సెంట్, విలేజెస్ అన్నీ, ఎలక్ట్రిఫై చేసుకోడానికి వారు ప్లాన్ వేసుకున్నారు. మూడవ ప్రణాళికలో మద్రాసు గవర్నమెంటు వారు 100 కోట్లు ఎలక్ట్రిసిటీపై ఖర్చు పెట్టారు. మనం 78 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టాము మనం ఎక్కువగా జనరేషన్‌పై ఖర్చు పెడుతున్నాం నాగార్జునసాగర్ వంటివి వుండడం వలన మనం రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌పై ఖర్చు పెట్టడానికి అవకాశం లేకపోయింది నాలుగవ ప్రణాళికలో రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కు 40 కోట్లు మాత్రమే పెట్టుకున్నాం. ఈ 40 కోట్లకు 5 వేల గ్రామాలకంటే ఎక్కువ రావడానికి అవకాశంలేదు. 10 వేల గ్రామాలు వస్తాయని మనవాళ్ళు చెబుతున్నారు. పదివేల గ్రామాలు ఎలా వస్తాయో నాకు అర్థంకావడంలేదు. నిజంగా, పదివేల గ్రామాలు వచ్చినా, 50 పర్సంటుకు కూడా మనం రీచ్ కాలేము నాలుగవ ప్రణాళిక చివరికి. ఎందుకని మనం వెనకబడిపోతున్నాం ? ఇతరరాష్ట్రాలు ముందుకు వెడుతున్నప్పుడు మనం ఎందుకని వెనకబడిపోతున్నామో

నాకు అర్థం కావటంలేదు. ఏ రాష్ట్రమైనా అడ్వాన్స్‌డ్ అని చెప్పాలంటే ఆ రాష్ట్రంలో పర్ కేపిటా ఆఫ్ పవర్ కన్‌సంప్షన్ చూస్తే తెలుస్తుంది అని డాక్టర్ కె. యల్. రావు గారి వంటి అనుభవశాలురు చెప్పారు. మూడవ ప్రణాళిక చివరికి ఆలిండియా యావరేజ్ పర్ కాపిటా పవర్ కన్‌సంప్షన్ 15 కిలోవాట్స్ అయితే మూడవ ప్రణాళిక చివరికి మన రాష్ట్రంలో 25 కిలోవాట్సు ఉంటుంది. 25 కిలోవాట్సు అని చెప్పుకోడానికి మనం సిగ్గుపడాలి ఈ డిఫరెన్స్. ఈ రీజినల్ ఇంబాలెన్స్ పోవడానికి మనం ఏమి చేస్తున్నాం? ఏమి ఆలోచిస్తున్నాం? దీనిపై మన ప్లాన్‌లో 200 కోట్లు పెట్టుకున్నాం—ఎక్స్‌క్లూడింగ్ శ్రీశైలం-ఈ 200 కోట్లలో 160 కోట్లు జనరేషన్‌కు పెట్టుకున్నాం. 40 కోట్లు మాత్రమే రూరల్ ఎలక్ట్రిఫికేషన్‌కు పెట్టుకున్నాం. దీనిని ఎట్లా మనం సర్దుబాటు చేసుకోగలమో ఒక్కసారి ఆలోచించాలి. ఈ రకంగా అయితే సెంట్ పర్సంట్‌కు రీచ్ కావడానికి మనకెన్నేళ్ళు పడుతుందో ఆలోచించండి నాలుగవ ప్రణాళికకు తుది రూపం యిచ్చే లోపల ముఖ్యమంత్రి గారు యీ విషయాన్ని కుణ్ణంగా పరిశీలించి కొన్ని అవసరమైన ఐటమ్స్ వుంటే తీసివేసి, కుదింపుచేసి రూరల్ ఎలక్ట్రిఫికేషన్ పై బాగా శ్రద్ధ తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను. అలాగే, నాలుగవ ప్రణాళికకు సంబంధించి ఎడ్యుకేషన్ విషయం తీసుకోండి. ఇక్కడ కూడా మరొక్కసారి మద్రాసును ఉదాహరణగా చెప్పక తప్పదు. చలపతిరావు గారు చెప్పారు ఎడ్యుకేషన్ విషయంలో యీ నాటికీ కూడా మనం ఆలిండియా యావరేజ్‌కి తక్కువగా వున్నాం. మద్రాసు గవర్నమెంటు ఆలిండియా యావరేజ్‌ను మించిపోయింది. మద్రాసు గవర్నమెంటు 750 కోట్ల ప్లాన్‌లో 80 కోట్లు ఎడ్యుకేషన్‌కు కేటాయించారు. మనది ? వర్కింగు గ్రూపు వారు 70 కోట్లకు సిఫార్సు చేస్తే మన రాష్ట్ర ప్రభుత్వం డ్రాఫ్ట్ ప్లాన్‌లో 64 కోట్లకు తగ్గించింది. మనం ఎట్లా దీనిలో ముందుకు వెడతాం? నాకు అర్థం కావడంలేదు. అదే రకంగా, నిన్న హరిజనులు, యితర బాక్‌వర్డ్ క్లాసెస్‌కు ఇళ్ళ స్థలాలు కేటాయించే ప్రశ్న వచ్చినప్పుడు రెవిన్యూ మంత్రి గారు చెప్పారు. మనం యీ విధమైన పద్ధతి గనుక అవలంబించినట్లయితే పదేళ్ళకు కూడా హరిజనులకు యిళ్ళ స్థలాలు యివ్వలేము మద్రాసు ప్రభుత్వం నాలుగవ ప్రణాళికలో హరిజనులకే గాక, ఆర్థికంగా వెనుకబడిన వారందరికి యిళ్ళ స్థలాలుయిచ్చే నిమిత్తం 15 కోట్ల రూపాయలు పెట్టింది. మనం ఎందుకు పెట్టుకోలేకపోతున్నాము ? గ్రామసీమలలో ప్రజలకు సౌకర్యాలు కల్పించే నిమిత్తం యిటువంటి ప్లాన్ మనకు ఎంతయినా అవసరం అని నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఎడ్యుకేషన్‌లో కూడా కొత్త కొత్త మార్పులు తీసుకువచ్చే విషయాలను గూర్చి మనం గవర్నరు గారి ఉపన్యాసంలో చూశాము. మన రాష్ట్రంలోను, మొత్తం భారతదేశంలో ఎడ్యుకేషన్ గూర్చి ఒక్కసారి ఆలోచిస్తే గత 17, 18 సంవత్సరాల నుండి మనం ఎక్స్‌పెరిమెంట్లు చేస్తున్నామని తెలుస్తుంది. గత సంవత్సరం యీ సంవత్సరం కూడా మన రాష్ట్రంలో మనంకూడా ఎడ్యుకేషన్ విషయంలో కొత్త పాలసీ అడాప్టు చేశాము. అది ఏమంటే-7వ తరగతి దాకా ప్రైమరీ ఎడ్యుకేషన్ అనీ, 8 నుండి 10 వరకు సెకండరీ ఎడ్యుకేషన్ అనీ, 11-12 హాయ్యర్ సెకండరీ [illegible] అనీ, తరువాత మూడు సంవత్సరాలు డిగ్రీ

కోర్సు అనీ అన్నాం మొత్తం పదిహేను సంవత్సరాలు ఆ విధమైన నిర్ణయం తీసుకుని మన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఎఫెక్టివ్ ఇన్‌స్పెక్షన్ కోసం పోస్టాఫీసులవంటి రీజినల్ డెప్యూటీ డైరెక్టర్సును అందరినీ రద్దుచేసి జిల్లాకు ప్రతి 45 స్కూల్సుకు ఒక ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ వుండేటట్లు, వారి మీద డి. ఇ. ఒ. డెప్యూటీ డైరెక్టరు కేడరులో వుండేటట్టు పెట్టారు ఇది చాల మంచి సిస్టం ఎఫెక్టివ్ ఇన్‌స్పెక్షను జరగవలసిందే. అప్పుడే క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ పెరుగుతుంది చాల మంచి పని చేశారని నేను మనవి చేస్తున్నాను. యూనివర్శిటీస్ అమెండుమెంట్ బిల్లు కూడ తెస్తున్నారు. ఆంధ్ర యూనివర్శిటీ ఎఫెయిర్స్ చూచినతరువాత ఇటువంటిది అవసరమని మన ఆలోచనలోకి వచ్చింది. యూనివర్శిటీస్ వైస్ ఛాన్సలర్స్ ఎన్నో వ్యవహారాలు చేస్తున్నప్పుడు నోరెత్తి మాట్లాడడానికికూడ రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం లేదు. అటువంటి అవకాశం కల్పించుకోవాలి, అటానమస్ బాడీస్ ఏవైనాసరే—

యిప్పుడు యీ అమెండ్‌మెంట్ తెస్తున్నందుకు అభినందిస్తున్నాను. ఇప్పుడు కాలేజ్ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ సెపరేట్ చేసి రెండు డైరెక్టరేట్స్ వేయాలని ఆలోచనలో వున్నదని యీ స్పీచ్‌లో వుంది కొత్తగావచ్చే రిఫారమ్సు చేసినతరువాత, ఇంతడబ్బు ఖర్చుపెట్టి ఇంతమంది ఆఫీసర్సును వేసినతరువాత ఇంకొక డైరెక్టరేట్ అసలు ఎందుకు వుండాలో నాకు అర్థం కావడం లేదు. ఈనాడు—కొత్త సిస్టం వచ్చినతరువాత-డైరెక్టరుకు వున్న పని ఏమిటి? కాలేజి ఎడ్యుకేషను అకడమిక్ సైడ్ అంతా యూనివర్శిటీస్ చూస్తున్నాయి గెజిటెడ్ ఆఫీసర్స్ ఎప్పాయింట్‌మెంటు, ట్రాన్సఫర్సు సెక్రటేరియట్ లెవెల్ లోనే జరుగుతున్నాయి ఇక, మేనేజిమెంటు తప్ప ఏమీ లేదు. అటువంటప్పుడు అధికంగా పోస్టులు క్రియేట్ చేసి రాష్ట్ర ప్రభుత్వం మీద యింకా బర్డన్ ఎందుకు వేస్తున్నారో నా కర్థం కావడంలేదు ఇండియా గవర్నమెంటువారు డాక్టర్ కొఠారీ అధ్యక్షతన ఒక ఎడ్యుకెషన్ కమిటీని వేశారు. వారు మన రాష్ట్రంకూడ వచ్చి చూచివెళ్లారు. వారి రిపోర్టులో ఏమి యిస్తారో వేచి చూడకుండానే గబగబా యిన్ని మార్పులు తేవడం మంచిది కాదేమో, ఇంకొక సంవత్సరం చూచి ఆ రిపోర్టు వచ్చిన తరువాత అవసరమైతే పెట్టుకోవచ్చు కాని అప్పటివరకు తొందరపడడం మంచిది కాదని నా అభిప్రాయం ఫుడ్ ప్రొడక్షన్ విషయం వుంది. ఈ సంవత్సరం వర్షాలు నెలా పదిహేను రోజులు ఆలస్యంగా కురిశాయి. లేట్ మాన్సూన్ వల్ల యీ సంవత్సరం పంట దిగుబడి కూడ తగ్గుతుందన్నది నిర్వివాదాంశం. ఈ సంవత్సరం ఫర్టిలైజర్స్ పొజిషన్ ఎంత అధ్వాన్నంగా వుందో చెప్పడానికే వీలులేదు. అమోనియా సల్ఫేటు, యూరియా దొరక్క పోయినా, సూపర్ ఫాస్ఫేట్ అయినా ఓపెన్ మార్కెటులో దొరికేది. ఫారిన్ ఎక్స్ఛేంజి ట్రబుల్ వల్ల సూపర్ ఫాస్ఫేట్ తయారుచేసే ఫ్యాక్టరీలకు మూత పడిపోయాయి. వ్యవసాయదారుల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. ఈనాడు ఆలస్యంగా నాట్లు వేసుకొని బాగా పండించాలంటే— బస్తా ఎరువు వేయాలంటే లేదు. ఉపన్యాసాలు చెప్పినంతమాత్రాన, కాగితాల మీద ప్లానులు వేసినంత మాత్రాన ఫుడ్ ప్రొడక్షను పెరగదు. ప్రాక్టికల్‌గా ఆలోచించి చేయాలి. ఇండియా గవర్నమెంటు ఫుడ్ కార్పొరేషను పెట్టారు.

వారి పని పండిన ధాన్యాన్ని లాక్కుపోవడమే కాదు, పండించే రైతులకు కావలసిన సౌకర్యాల విషయంకూడ చూడవలసిన బాధ్యతకూడ వుందని ఫుడ్ మినిష్టర్సు కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెడుతున్నారు కాబట్టి వారికి నచ్చచెప్పాలని మనవిచేస్తున్నాను. బాగా పండే రాష్ట్రంనుంచి తీసుకువెళ్ళవచ్చు కాని, ఇక్కడ రైతులకిచ్చే సౌకర్యం విషయం ఆలోచించకుండా, యీ రాష్ట్రానికి కావలసిన ఫర్టిలైజర్స్ యివ్వకుండా చేయడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. వ్యవసాయ డిపార్టుమెంటువారుకూడ పాత పద్ధతులు వదలిపెట్టి కాలకాలానికి అనుగుణంగా మార్చుకోవాలని మనవిచేస్తున్నాను గత రెండుమూడు సంవత్సరాలనుంచి చూస్తే లేట్ మాన్సూన్స్—అసలు కాలమానం మారిపోయిందని పిస్తోంది. రోహిణీ కార్తిలో వర్షాలు కురిసేవి. ఇప్పుడు లేట్ రెయిన్స్— ఈ కాలానికి తగిన విత్తనాలుకూడ రిసెర్చిచేసి కనిపెట్టాలనికూడ చెబుతున్నాను. వరి విత్తనాలు—సీజనల్ మాన్సూన్స్—మృగశిర కార్తిలో విత్తనాలు వేయడం పోయి, పునర్వసు, పుష్యమిలలో వేస్తే విశాఖ, చిత్త కార్తిలలో పొట్టవస్తుంది. నాన్ సీజనల్ మాన్సూన్స్—విత్తనాలు ఎప్పుడు వేసినాసరే 6 నెలలకే యీనే టట్లుగా అగ్రికల్చర్ డిపార్టుమెంటుకూడ ఆలోచనలు చేయాలని మనవిచేస్తున్నాను. బెజవాడలో—అక్కడ విత్తనాలు తెచ్చిపెట్టినంతమాత్రాన విజయం అని నేను అంగీకరించడంలేదు. సబ్సిడీ వెల్స్ విషయంలోకూడ గవర్నరుగారి ఉపన్యాసంలో వుంది అందులో ఎంత విజయం సాధించారో నేను చెప్పలేను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు, కృష్ణా, గోదావరి, తుంగభద్ర ఆనకట్ట కమాండ్‌లో వచ్చే ఆయకట్టుకాక వీటివల్ల బెనిఫిట్ కాని భూములు చాలా అన్ని జిల్లాలలోకూడ వున్నాయి. సబ్ సాయిల్ వాటర్ తీసి రైతులకు యిచ్చి పండించడానికి తగిన పథకాలు వేయకపోతే—క్రాష్ ప్రోగ్రాం ప్రకారం లిఫ్టు యిరిగేషను తీసుకున్నారు. ప్రభుత్వమే పవర్ డ్రిల్స్ పెట్టి సబ్ సాయిల్ వాటర్ తెచ్చే బాధ్యత తీసుకొన్నట్లయితే పర్ర భూములన్నీకూడ సేద్యానికి వస్తాయి అప్పుడే రైతుల ఆర్థికస్థితి బాగుపడుతుంది. నాగార్జునసాగర్ వచ్చేలోపుగానే ఇటువంటివి యిమ్మీడియేట్ రిజల్ట్సు యిస్తాయని మనవి చేస్తున్నాను. వంద, రెండువందల అడుగులలోతు వున్నప్పటికీకూడ ఆ నీటిని పైకితెచ్చే ఆర్థికశక్తి లేకపోవడంవల్ల రైతులు తెల్లముఖం వేసుకుంటున్నారు. నాలుగవ ప్లానులో మన ప్రభుత్వం డ్రాట్ ఏరియాస్‌కోసం అప్రాక్సిమేట్‌గా 25 కోట్లు ఏర్పాటు చేసింది. అవసరమైతే ఆ మొత్తం దీనికి డైవర్ట్‌చేసి ఇంకా అవసరమైతే కొన్ని ఇతర పద్దులనుంచి తెచ్చి—ఫారిన్ కంట్రీస్‌నుంచి పవర్ డ్రిల్స్‌కూడ తెచ్చి సబ్ సాయిల్ వాటర్ రైతులకిచ్చే కార్యక్రమంచేస్తే రైతులకు మేలు చేసినవారం అవుతాము, రాష్ట్రానికికూడ లాభం చేకూర్చినవారమవుతామని మనవిచేస్తున్నాను. ప్రభుత్వఆసుపత్రుల గురించి ఏమిచెప్పాలో నాకు అర్థం కావడం లేదు. జనరల్ హాస్పిటల్స్‌లో బీదవారికి అడ్మిషన్సు దొరకడం మహాకష్టం—కన్సల్టేషన్ ఫీజు యిచ్చుకోకపోతే అడ్మిషను దొరకదు. ఆర్థిక మంత్రిగారి బడ్జెటు స్పీచ్‌లో యీ సంవత్సరం ప్రభుత్వం గవర్నమెంటు కాలేజెస్ [illegible] ప్రయివేటు ప్రాక్టీసు చేయడం [illegible] చెప్పారు. ఈ మధ్య హైదరాబాదు

లోనే ప్రగిస్ట్స్ అసోసియేషనులో అది మంచిపద్ధతికాదు. దానివల్ల ఎక్స్‌పర్ట్స్ నుంచి లాభం పొందడానికి చాలమందికి అవకాశం వుండదు, అది ఇంప్రాక్టికబుల్ అని చెప్పారు మరి, అది ప్రభుత్వ అభిప్రాయమో లేక యిది గవర్నమెంటు అభిప్రాయమో శాసనసభ్యుడుగా నాకే అర్థం కావడానికి అవకాశంలేదు. బడ్జెటు ఉపన్యాసములో చెప్పినా, గవర్నరుగారి ఉపన్యాసములో చెప్పినా గవర్నమెంటు ఆలోచన చేస్తోంది అంటే అవుతుందనే దృష్టితో చెబుతారనే నమ్మకం వుండేది. మరి, బడ్జెటు స్పీచిలో ఒకమాట చెప్పి, బజారులో యింకొక మాట చెబితే శాసనసభ్యులు ఎట్లా అర్థం చేసుకోవాలో, ప్రభుత్వ పాలసీ ఏమి టనుకోవాలో అర్థంకావడంలేదు మనంఇంప్రాక్టికబుల్‌గా థింగ్స్ చేస్తున్నాము, చాలా అమలుకాని విషయాలు సిద్ధాంతంకోసం చేస్తున్నాము. కాని, యిది అమలుచేస్తే బీదవారికి లాభం చేసినవారమవుతాము. దీనివల్ల కొంతమంది డాక్టరులు వెళ్ళిపోయినాసరే జనరల్ హాస్పిటల్‌లో—ప్రయివేటు ప్రాక్టీస్ చేయడానికి వీలులేదని, కన్సల్టేషన్ ఫీజు పుచ్చుకోకూడదని నిర్ణయం తీసుకోవా లని మనవిచేస్తున్నాను. ఎన్. జి ఓ. ల విషయం వున్నది. ఇంకా ఎక్కువ జీతాలు కావాలంటే ఇందులో వద్దనేవారెవ్వరూలేరు. మేమంతా ఎన్ జి.ఓ లు బాధపడాలి, యివ్వకూడదు అని చెప్పేవారంకాదు. ప్రతిపక్షాలకు ఒక్కరికే కాదు, సానుభూతి మా అందరికీవుంది. కాని, మన రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితికూడ చూడాలి. మదరాసు ప్రభుత్వ స్కేల్సుతోపాటు యివ్వాలని వారు నినాదాలు చేస్తున్నారు. మదరాసు స్కేల్స్‌చూస్తే వారికి. మనవారికి మినిమం 5 రూ. లు మాక్జిమం 59 రూ లు తేడా వుంది అవి యిస్తే మన రాష్ట్రప్రభుత్వంమీద యింకొక్క పది కోట్ల రూపాయల భారం పడుతుంది. పది కోట్ల రూపాయలు ఖర్చుచేస్తే మన రాష్ట్ర బడ్జెటు ఎంత తారుమారవుతుంది, ప్లానులు ఏమి అయిపోతాయి అనేదికూడ ఆలోచించాలి. ఇది ప్రతిపక్ష సభ్యులకు తెలియదనికాదు రాష్ట్రప్రభుత్వాన్ని కాస్త ఇరుకునపెట్టాలని చెబుతున్నారు. ఎన్. జి. ఓ. ల సానుభూతి సంపాదించాలని చెబుతున్నారు కాని వాకంటె తెలివైనవారు అందులో వున్నారు. మదరాసు గవర్నమెంటు బడ్జెటులో 40 పర్సంటు ఎస్టాబ్లిష్‌మెంటుమీద ఖర్చుచేస్తోంది. మనది ఇప్పటికే 50 పర్సంటు దాటిపోయింది. ఇదికూడ యిస్తే 60 పర్సంటు అయిపోతుంది ఉద్యోగస్థులమీద 60 పర్సంటు ఖర్చుపెట్టి మిగతా—మూడుకోట్ల ప్రజానీకంలో —వారికి మిగతా 40 పర్సంటులో ఏమిటి చేసేది ? ఇది చేయడానికి ఇంత మంది ఎందుకని నేను అడుగుతున్నాను అదనంగా టాక్సు వేశాము. అడిషినల్ అసెస్మెంటు వేస్తే నాలుగున్నర కోట్లు వచ్చింది ప్రతిపక్షాలు గోలచేసి, సత్యాగ్రహాలుచేసి జైలుకువెడితే. రాష్ట్రప్రభుత్వానికి వచ్చిన నాలుగున్నర కోట్లు ఒక్క ఇంటీరిమ్ రిలీఫ్‌కు వెళ్ళిపోయింది. ఈనాడు రాష్ట్రప్రభుత్వ పరిస్థితి ఏమిటనేదికూడ ఆలోచించాలి, సానుభూతి నిజంగా వుంది. పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారివంటి పెద్దలను అడుగుతున్నాను. ఈ దేశంలో బాధపడేవారు ఏన్.జి వోలు మాత్రమేనా, అంతకంటె తక్కువ వారులేరా ? చిన్నకారు రైతుల పరిస్థితి, వ్యవసాయ కూలీలపరిస్థితి ఎట్లా ఉన్నది? వ్యవసాయ కూలీలకు సంవత్సరంలో మూడు నెలలు మాత్రమేనని, మిగతా 9 నెలలు

పనిలేకుండా నిరుద్యోగులుగా ఉంటున్నారు. వారి పరిస్థితి ఏమిటి, వారిపై సానుభూతి లేదా అని అడుగుతున్నాను వారు బాధలో ఉన్నమాట నిజమే. కాని ఇప్పటి deficit finances లో ఏ రాష్ట్రప్రభుత్వానికి చేతకాదు. ఎవరూ చేయలేరు మనకందరకు సానుభూతి ఉంది, మనం ఏపరిస్థితిలో ఉన్నాము మంచిస్థితిలోనికి వచ్చినపుడు తప్పకుండా ఇవ్వవలసిందే మేము దానికి వ్యతిరేకంకాదు ఈ కారణం తీసుకుని ప్రభుత్వాన్ని threaten చేస్తే, గ్రామోద్యోగులు t... ten చేస్తే ఏ ప్రభుత్వం సహించలేదు అట్లా నడిచే ప్రభుత్వం ఎక్కువకాలం నడువదని అభిప్రాయపడేవాడిలో నేను ఒకణ్ని మన ప్రభుత్వం కూడా ఒక పే కమిషన్‌ను నియమించింది. వారు ఆలోచించి చెప్పేవరకు వేచిఉండాలి, ఇటువంటి విషయాలలో ప్రతిపక్షంవారు న్యాయంగా ఆలోచించి సహకరిస్తారని ఆశిస్తున్నాను మనకు తగాదాలేదు, మీరు చెప్పింది తప్పు అని నేను అనడంలేదు. అందరికి రావలసినదే బడిపంతులకు ఇచ్చే జీతాలు చాలవు. అయితే ఇచ్చే పరిస్థితి రాష్ట్రప్రభుత్వానికి రావాలి, అంతకంటే అధ్వాన్నంగా ఉండేవారి స్థితిచూడాలని కోరుతున్నాను ఇవన్నీ ఆలోచించి రాష్ట్రప్రభుత్వానికి సంపూర్ణమైన సహకారం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. గవర్నరుగారి ఉపన్యాసంలోని అనేక అంశాలపై మనం మున్ముందుగా చర్చించుకోవచ్చును ప్రభుత్వానికి సూచనలు చేయవచ్చును ఏమైనా చెయివలసినవి ఉంటే ప్రభుత్వ పక్షంలోనివారుకూడా బాధ్యతతీసుకుని చెప్పవచ్చును గతసంవత్సరంలో ఆలపాటి వెంకటరామయ్యగారి మరణం ఒక్కటే విషాదకరమైనది ముఖ్యమంత్రి గారు ఛార్జి తీసుకున్నతరువాత రాష్ట్రానికి కావలసిన అనేక కార్యక్రమాలు సాధించుకున్నాము. ఈ తీర్మానాన్ని బలపరుస్తూ సెలవుతీసుకుంటున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగము, దానికంటె యుక్తియుక్తంగా ఇవ్వబడిన రెండు ఉపన్యాసములు, తీర్మానం ప్రవేశపెట్టిన చలపతిరావుగారు, సమర్థిస్తూ మాట్లాడిన వెంగళరావుగారు, వీటిని చాలా జాగ్రత్తగా చదివాను, విన్నాను. ప్రధానంగా గవర్నరుగారి ఉపన్యాసం చదువుతూంటే ఒకటి అనిపించింది నిన్న లక్ష్మణదాసుగారు మాట్లాడుతూ మాకు ప్రచారం చేసుకోవడం చేతకాదు అన్నారు. గవర్నరుగారి ప్రసంగం చదివి, రెండు ఉపన్యాసాలు విన్నతరువాత, అందులో ఏమాత్రం నిజంలేదని చచ్చిపోయిన గోబెల్సు బ్రతికివస్తే ప్రచారం ఎట్లాచేయాలో చలపతిరావుగారి నుంచి వెంగళరావుగారినుంచి నేర్చుకుంటారని నా ఉద్దేశం చేసిన కొద్దిని గొప్పగా చెప్పడం, దానినే ప్రదర్శించడం చెప్పవలసింది చెప్పకుండా ఉండడం, దేశంలోని పరిస్థితులను చెప్పకుండా అక్కడక్కడ కొన్ని కొన్ని విషయాలు నిజమైనవి, సత్యమైనవి చెప్పడం ఇవన్నీ చేసారు. గవర్నరుగారి ప్రసంగాన్ని ఆలోచించేటప్పుడు ఏ line లో ఏ పునాదులమీద ఆలోచించాలనేది ముఖ్యమైన విషయం. జరిగిన కొన్ని విషయాలకు తప్పకుండా అభినందించవలసినదే. అందులో ఎవరికి అనుమానం లేదు. దేశంలోని పరిస్థితులను, రాష్ట్రంలోని పరిస్థితులను గవర్నరుగారి ప్రసంగం ప్రతిబింబిస్తున్నదా అంటే అభినందన తీర్మానాన్ని ప్రవేశపెట్టిన చలపతిరావుగారుకాని వెంగళరావుగారుకాని అటువంటి ప్రయత్నంచేయలేదు. ఆ మేరకు అభినందనలు అర్పిస్తున్నాను. మంచిచేసారు అనే

మాటలు వదలివేస్తే చలపతిరావుగారి ఉపన్యాసం కాని వెంగళరావుగారి ఉపన్యాసంకాని చాలా critical గా ప్రభుత్వం ఎక్కడ విఫలమైనదో వాటిని ప్రతిబింబిస్తూ ఉంది. చలపతిరావుగారు ఒక అడుగు ముందుకుపోయి ఎన్ జి వో ల సమస్య పరిష్కారం చేయకపోతే కమ్యూనిస్టులు, ప్రతిపక్షంవారు ఉపయోగించుకుంటారేమో, కాబట్టి పరిష్కారం చేయాలని ఆయన ముఖ్యమంత్రి గారికి హెచ్చరిక చేసారు వారు ఏ ఉద్దేశంతో చెప్పినా, కమ్యూనిస్టులు, ప్రతిపక్షాలవారు ఈ అవకాశం తీసుకుని ఎన్.జి.వో లను తమవైపు త్రిప్పుకుంటారనే భయంతోను, పలుకుబడి పోతుందనే భయంతో చెప్పినప్పటికికూడా, యథార్థమైన పరిస్థితులను గుర్తించి ప్రభుత్వోద్యోగుల సర్వసామాన్యమైన కనీస కోరికలను గుర్తించి గవర్నరుగారి ప్రసంగంపై డిబేటు పూర్తి అయేలోపల అంగీకరిస్తామని ప్రకటిస్తే చాలా సంతోషం గవర్నరుగారి ఉపన్యాసం చర్చించేటప్పుడు ఏవో కొన్ని తీసుకుని మిగిలినవి మరచిపోతే అది సరిగా అంచనా వేయడంలేదు. వారి ఉపన్యాసం చాలా rosy picture ఇచ్చిందని నా ఉద్దేశం. పై పై మెరుగులు చూపించారు. బ్రహ్మాండమైన కల కంటున్నామా అనిపిస్తుంది, ఉపన్యాసం చదువుతూంటే ప్రతిదానిలోను బ్రహ్మానందరెడ్డిగారి కృషి ఒక్కటే కనిపిస్తుంది. మిగిలిన ప్రజల పరిస్థితి అందులో ప్రతిబింబిస్తున్నదా అంటే లేదనే చెప్పవలసి వస్తుంది. స్టీల్ ప్లాంటు విషయం చెప్పారు సంతోషించవలసినదే కాని ఇంకా hurdles ఉన్నాయని ప్రధానమంత్రికూడా అప్పుడే సంతోషించకండి, కాబినెట్ ఏమి చేస్తుందో అన్నాడు ప్లానింగ్ కమీషన్‌వారు స్టీల్ ప్లాంటును తగ్గించవలసిన అవసరం వస్తుందేమో అనే ఆలోచన ఉన్నట్లు వింటున్నాము. Consortium report లో steel plant పెట్టడానికి విశాఖపట్నం అనువైనదని చెప్పినందుకు సంతోషమే. అయితే చేయవలసిన ఆందోళనను మరచిపోకూడదని మాత్రమే ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఇది ఎంతయినా అవసరం ఇల్లు అలకగానే పండుగ కాదనే సామెత ఈ సందర్భంలో వర్తించవలసిన అవసరం ఉంది అని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. ఇక రైల్వే జోను విషయం పాటిల్‌గారి ఉపన్యాసం చదివాను, అక్కడ విన్నానుకూడా ఎంతసేపు బ్రిటిషు సామ్రాజ్యవాదుల ఉద్యోగులు చెప్పిన కారణాలే చెప్పారు కాని దేశంలో వచ్చిన మార్పులను అవగాహన చేసుకుని ఉపన్యాసం చెప్పినట్లు కనిపించదు. Administrative convenience కోసం ఇచ్చారుట. అది పూర్వం ఎందుకు అవసరం లేకపోయిందో, ఇప్పుడే ఎందుకు వచ్చిందో సమాధానం లేదు. ఇప్పుడైనా రైల్వే జోను ఆఫీసు బిల్డింగు కట్టడానికి శంకుస్థాపన చేసారు. జోనుకు కాదు, భవన నిర్మాణం జరగాలి. అందుకు ఎంతకాలం అవుతుందో, డబ్బు కొరత ఏమైనా వస్తే ఏమి అవుతుందో తెలియదు. ఇప్పుడు వెంటనే ఎందుకు start చేయరు అంటే ఆ staff కు ఇండ్లు ఎక్కడనుంచి వస్తాయి అంటారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసుకున్నప్పుడు అందరికి ఇండ్లు కట్టుకున్నతరువాతనే వచ్చామా? తరువాత ఎప్పుడో ఇండ్లు కట్టడం జరిగింది. ఆ పద్ధతినే ఎందుకు అవలంభించకూడదు? ఏవో కుంటికారణాలు చెప్పడం, వాటికి తలకాయ ఊపడం—పాటిల్‌గారి వంటివారు చెప్పే విషయమై ముఖ్యమంత్రిగారు జాగ్రత్తగా ఉండా

అని హెచ్చరిక చేస్తున్నాను. అనుభవం ద్వారా తెలుసుకున్నాము. పాటిల్ గారు మహారాష్ట్రులు కావడం వల్ల అనుభవం చేసి వచ్చును. కర్నూలులో భవనాలు కట్టుమని చెప్పినా కూడా అక్కడ ప్రశస్తమైన కాలేజీలు పెట్టుతున్నాము కాని గండుకు కారణము. హైదరాబాదు వంటి మహా పట్నంలో సిబ్బందికి ఇండ్లు దొరకవు అని కారణాలు చెప్పుతుంటే అంగీకరించడం సవ్యంగా లేదని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. అదైనా truncated railway zone, గుంతకల్లు, వాల్తేరు డివిజన్లు అందులో లేవు. ఇందుకు administrative కారణాలు ఏవిధంగా అడ్డం వస్తున్నాయో అర్థం కావడం లేదు. భాషా ప్రయుక్త రాష్ట్రాలకు రైల్వే zones ఏర్పాటుచేయాలన్నప్పుడు, ఎక్కడ రాష్ట్రం ఆఖరు అయితే అక్కడ జోన్ ఆఖరు కావాలనడం పొరపాటు కావచ్చును కాని దగ్గరలో ఉన్న పెద్ద స్టేషనుకు చేర్చి జోన్ ఎందుకు ఏర్పాటుచేయకూడదు? Administrative inconvenience ఏమిటో ఎక్కడైనా explain చేసారా అంటే అటువంటిది జరుగలేదు. తప్పించుకోడానికి చెప్పేమాట తప్ప principle ఏమీ లేదు. మనకు full-fledged railway zone అవాలంటే వాల్తేరు, గుంతకల్లు డివిజన్లు తప్పకుండా కలపాలని ఆందోళన చేయవలసి ఉన్నది. అయితే ఈ సందర్భంలో రైల్వేల విషయం ఆలోచించుకున్నప్పుడు ఇంకొక విషయం మనం మరచిపోకూడదు. ఏ రైల్వే చూసుకున్నా మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌కు రైల్వేలు ఉపయోగపడుతున్నాయా లేదా అని అనుమానంగా ఉంది. ముఖ్యంగా ఢిల్లీనుంచి మదరాసుకి పోయే రైళ్లు చూస్తే ఆంధ్రదేశపు ప్రజానీకం ఎంతమంది ఎక్కగలుగుతున్నారు? ఆంధ్రదేశంలో రైల్వే సౌకర్యం ఎక్కడా ఏమీ అగపడడంలేదు. కేవలం మదరాసునుంచి ఢిల్లీకి పోయే పాసెంజర్సుకి మాత్రమే ఆ రైల్వేలు ఉపయోగపడుతున్నాయా అని అనుమానం కలుగుతున్నది. మరొక విషయం టెలి-కమ్యూనికేషన్సు విషయంలో టెలిఫోన్సు విషయం చూసినప్పుడు ఆంధ్రదేశానికి తీరని నష్టం కలుగుతున్నట్లు బందరులో జరిగిన మహాసభలో అక్కడివారు యిచ్చిన ఉపన్యాసమువల్ల తేలుతున్నది. మదరాసు రాష్ట్రంలో, అన్నిచోట్ల విపరీతంగా అభివృద్ధి చెందిపోతూ ఉంటే మన రాష్ట్రంలో చాల తక్కువగా ఖర్చుపెట్టారు. ఏ propotionలో అని లెక్కలు సేకరించలేక పోయానుగాని మిగత వాటికంటే చాల తక్కువ ఖర్చు పెడుతున్నారని స్పష్టంగా బోధపడుతున్నది. ఆధునిక పద్ధతులు ప్రవేశపెట్టలేదనే విషయం మనదృష్టికి తీసుకురాబడినది. ఇవన్నీ ఉంటున్నప్పుడు మనం వాటి విషయం పట్టించుకోకుండా ఉండడం బాగుండదు. దీని విషయం తీవ్రంగా పట్టుదల పట్టవలసిన అవసరముందని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అన్నింటికంటె ముఖ్యమైన విషయం కొత్తగూడెం thermal station లో పూర్వం 200 మెగావాట్స్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. 17 కోట్ల రూపాయలతో తక్కువ వెలల్లో తయారవుతుందని చెప్పారు. ఇప్పటివరకు 231 మెగావాట్లు మాత్రం ఎలక్ట్రిక్ పవరు సప్లయి అవుతుంది. దీనిద్వారా మరొక 200 మెగావాట్సు తయారవుతున్నందుకు సంతోషించవలసిన విషయము. [illegible] కంపెనీవారు యితర రాష్ట్రాలలో పెట్టడానికి ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. మనకు వారితో ఎక్కువ [illegible] వీలుంటే పెట్టడానికి ప్రయత్నం

చేయవలసిన అవసరముంది. అదృష్టవశాత్తు స్టీల్ ప్లాంట్ రావడం జరిగితే దానికి కావలసిన ఎలక్ట్రిసిటీగాని, రాబోయే ఇండస్ట్రియలయిజేషన్‌లోగాని వవరు చాలా ఆవసరం కనుక దీనికికూడా మనము పెద్ద ఎత్తున ఎలక్ట్రికల్ స్కీమ్సు డెవలప్ చేయవలసిన అవసరముందని వారిదృష్టికి తెస్తున్నాను ఏమయినా అవకాశం ఉంటే దానికికూడా ఆందోళన చేయవలసిన అవసరముందని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. Rail-cum road bridge గురించి చెప్పారు కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది ఒకకోటి రూపాయలు యిచ్చారు, ఇంకా కోటి 25 లక్షల రూపాయలు మనల్ని పెట్టుకొమ్మన్నారు అనేటటువంటి విషయం చెప్పారు తరువాత ముఖ్యమైన విషయం ఏమంటే అన్నింటికంటె దీనిలో కొన్ని ముఖ్యమైన విష యాలు చెప్పారు, అతి ముఖ్య మైన విషయాలు ఎందుకు చెప్పకుండా పోయారో నాకు బోధపడడంలేదు. Language issue గురించి తీవ్రమైన వాదోపవాలు జరిగాయి దేశమంతా అట్టుడికినట్లు ఉడికిపోయింది ఎందువల్ల గవర్నరు స్పీచిలో చెప్పలేదు. కోటా సిస్టం ఏమయినది ఎప్పుడు పెట్టబోతున్నారు ఎప్పుడు చట్టం రాబోతున్నది అనే టటువంటిది గవర్నరు స్పీచిలో ఎక్కడా కనిపించలేదు అయితే ఎడ్యుకేషను కమిషను వచ్చింది. Regional languages లో యూనివర్సిటీ ఎడ్యుకేషను జర పాలని సూచన యిస్తే ఎవరు చెప్పారు జరగదని దబాయించడం ప్రారంభిం చారు. వయిన ఎవరో so called educationists, పూర్తిగా వారే educationists అని అంగీకరించను—మాతృభాషలో జరపడానికి వీలు లేదనే ధోరణిలో వ్యవహరించడం జరిగింది ముఖ్యమైన విషయంలో language issue మీద ఈ సెషనులో బిల్లు తీసుకొని వచ్చి ఉండవలసినది. ఇంతవరకు బిల్లు ప్రకటించలేదు బ్రహ్మానందరెడ్డిగారికి సంతోషం కలిగిన తరువాత పరమానందభరితులైన తరు వాత ఈ విషయం మరచిపోయినారనే అనుమానం కలుగుతున్నది అందువల్ల తిరిగి విజ్ఞప్తి చేసేది బ్రహ్మానందరెడ్డిగారి దృష్టికి వచ్చింది కనుక Language Bill ఎప్పుడు తేబోతారో ఈ సెషనులోవలనైనా ప్రకటించి introduce చేయవలసిన అవసరముందనే విషయం దృష్టికి తెస్తున్నాను. యూనివర్సిటీలలో medium of instruction తప్పకుండా regional language లో ఉండేటట్లు చేయవలసిన అవసరముందని మంత్రివర్గం దృష్టికి తెస్తున్నాను. తరువాత గోదావరి బ్యారేజి విషయం మరచిపోయినారు. తూట్లు పడిపోయింది. ఎప్పుడు కొట్టుకుపోతుందోనని భయంగా ఉంది దానిని ఎందువల్ల మెన్షన్ చేయలేదు? పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న యావత్ ప్రజానీకం కాంగ్రెసుతో సహా మహాసభ పెట్టి ఆందోళన చేస్తుంటే మన మంత్రివర్గం దృష్టికి రాలేదా? గవర్నరు ఉపన్యాసంలో కనీసం ఒక సానుభూతి వాక్యమైనాపనే కనిపించకుండా పోయిందని చెప్పవలసిన అవసరముంది. అవసరం లేదనుకుంటున్నారా? కొట్టుకుపోయినా పరవాలేదనుకుంటున్నారా? దానిగురించి ఉపేక్ష వహిస్తే కృష్ణ ఆనకట్ట కొట్టకుపోయినప్పుడు ఎంత ప్రమాదం జరిగిందో అంతకంటె చాల రెట్లు ఎక్కువ ప్రమాదానికి యావదాంధ్రదేశం గురిఅవుతుందనీ భారతదేశంలో ఉన్న ఆహారోత్పత్తి తీవ్రంగా దెబ్బతింటుందనే విషయం జ్ఞాపకం పెట్టుకొని తప్పకుండా దీని విషయం ఏమి చేయబోతున్నారో చెప్పి ఉండవలసింది. కాని

ఒక సానుభూతి వాక్యమైనాసరే దాని గురించి చెప్పకపోవడం చాల శోచనీయమైన విషయం. దీనికి తీవ్రమైన అసమ్మతి తెలియజేయవలసిన అవసరముందని వారి దృష్టికి తెస్తున్నాను. ప్రధానమైన విషయాల్లో omissions,-language issue mention చేయలేదు, గోదావరి బ్యారేజి గురించి ఏ విధముగాను ఉదహరించకుండా పోయారు ఎడ్యుకేషను బైఫర్కేషను గురించి చెప్పారు. కేబినెట్టుకి శాసనసభ సమావేశం కాబోతున్నదని తెలుసును. ముఖ్యమంత్రిగారి వెనకాతల కూర్చున్నవారు ఈ అభినందన తీర్మానాన్ని బలపరచిన సభ్యులతోసహా దాని గురించి అనుమానాలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నప్పటికీ మంత్రివర్గం తనంతట తాను నిర్ణయం చేసినట్లు పత్రిక ప్రకటించింది. అమలుజరపలేదని తెలుసును, వీటికి వ్యతిరేకతరావడం శాసనసభలో పెట్టిన తరువాత అమలుజరుపుతారనే అభిప్రాయం ఉన్నట్లు తెలుస్తున్నది శాసనసభ సమావేశం కాబోతున్నది. ఎడ్యుకేషన్ కమిషన్ అభిప్రాయం చెప్పిన తరువాత ముఖ్యమంత్రిగారికి తెలిసే ఉంటుంది. ఆ అభిప్రాయం ఉండగా ఎందువల్ల కేబినెట్టు యింత తొందరపడి నిర్ణయం చేయవలసిన అవసరం వచ్చింది. కనీసం ఎడ్యుకేషన్ కమిషన్ అభిప్రాయం ఉంది, శాసనసభ సభ్యులను అడుగుదాం కొంతమంది అభిప్రాయం అయినా అడుగుదాం అనే ఆలోచన, సహనం, ఓపిక లేకుండా సంప్రదించవలసిన అవసరం లేదనే ధోరణిలో వ్యవహరించడం జరిగింది. దీనికి ప్రతివారు అసమ్మతి చెప్పవలసి ఉన్నది తరువాత, విషయం గురించి పరిశీలిద్దాం. Bifurcation అవసరమా లేదా? Bifurcation చేయడం అంటే ఏమిటి? ఇప్పటికి టెక్నికల్ ఎడ్యుకేషనుకి వేరే డైరెక్టురేటు ఉంది ఎలిమెంటరీ ఎడ్యుకేషనుకి, సెకండరీ ఎడ్యుకేషనుకి వేరే డైరెక్టరేటు ఉంది కాలేజియేట్ ఎడ్యుకేషనుని వేరే చేసి దానికి పని ఉంటుందో లేదోనని ఎగ్జామినేషన్సు లైబ్రరీస్ ఈ రెండూ తగిలిస్తున్నారు. ఆంధ్రదేశంలో ఎన్ని కాలేజీలున్నాయి నేను లెక్కలు తీశాను. మొత్తం 70 కాలేజీలున్నాయి. దానిలో 20 మాత్రం గవర్నమెంటు కాలేజీలు, 50 ప్రయివేటు అడ్మినిస్ట్రేషను కాలేజీలు, నాలుగు కాలేజీలు ఉస్మానియా యూనివర్సిటీకి — outside the University campus — ఉన్నట్లు తెలుస్తున్నది దానికి ఒక డైరెక్టొరేటును ప్రత్యేకంగా సృష్టించవలసిన అవసరముందా అని ప్రశ్నిస్తున్నాను. డెరెక్టొరేటును సృష్టిస్తే ఈ రోజున యూనివర్సిటీస్ యొక్క పొజిషన్ ఏమిటి? యూనివర్సిటీస్ యొక్క role ఏమిటి? ఈ రెండింటికీ conflict ఉండదా? ఈ సమస్యలున్నాయి. దీనిమీద bifurcation గురించి మిగిలిన ఎడ్యుకేషన్ కమిషన్‌లో ఉన్నవారు ఏ అభిప్రాయాలు చెప్పారో చూస్తే మనకు దీనిగురించి తేలికగా బోధపడుతుంది. అసలు దీని విషయమై ఎడ్యుకేషను కమిషన్ రికమెండేషను చూస్తే మట్టుకు దీనిని చేసి ఉండేవారు కాదు. ఈ ప్రపోజలు వచ్చి ఉండేదికాదని నా అభిప్రాయం.

(Mr. Speaker in the Chair)

The Education Commission's recommendations are :

"Re-organisation of the Directorate : It is not desirable to break up the general education into separate directorates such as collegiate, primary and secondary education. It would be desirable to keep all

the general education at least as one unified field and to place it under one Director of Education. The general experience in all the areas where the two Directorates have been separated is not very happy and it is particularly found that it adversely affects the standards of school education. This error of organisation may therefore be advantageously avoided in the future "అందువల్ల ఈ రెండింటినీ వేరుచేయడం ఏమాత్రం ఆరోగ్యకరమైన విషయంకాదు. దానివల్ల education యొక్క standrads తప్పకుండా affect అవుతాయి ఇది చేయవద్దని ఖచ్చితంగా చెప్పారు అంతేకాకుండా Task Evaluation Committee వారు ఈ విధముగా చెప్పారు For collegiate, secondary and elementary education, there should be three joint directorates The Education Department should not be split up as these three stages run into each other. Elementary education secondry education and collegiate education ఈ మూడు స్టేజెస్ కూడా ఒక దానితో ఒకటి కలిసి ఉండాలిగాని విడిగా ఉండకూడదు. పిరమిడ్ వలె డెవలప్ కావలసిన అవసరముంది వాటిని విడగొట్టి పారేసి గోడలు పడగొడితే దానివల్ల చాల తీవ్రమైన నష్టం వస్తుంది కాబట్టి ఆ రకంగా చేయడం పొరపాటనే అభిప్రాయం వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ఆ ప్రొపోజల్సు విరమించవలసిన అవసరముందని మంత్రివర్గంయొక్క దృష్టికి తెస్తున్నాను. దానివల్ల వచ్చేనష్టం, ముఖ్యంగా standards affect అవుతాయి, Secondary education దెబ్బతింటుంది. Collegiate education దెబ్బతింటుంది. డైరెక్టొరేటు వేరుగా ఉంటే దానిపైన యూనివర్సిటీ లెవెలులో clash జరుగుతుందనేది అన్నిటికంటె ముఖ్యమైన విషయం. మద్రాసులో జరిగినపద్ధతి చూసినా అక్కడ సవ్యముగా నడవడములేదు. దానిని తిరిగి మార్చివేయాలని ఎడ్యుకేషన్ కమీషన్ సూచన చేయబోతున్నదనే విషయము మన దృష్టికి తీసుకొనివచ్చారు. ఇది చూసినపుడు split చేసి వేరే డైరెక్టరేట్‌ను చేయడము ఏమాత్రము సవ్యముగావుండదు ఒక్కటే డైరెక్టరేట్‌గా వుంచాలి. డైరెక్టర్ ఆవ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ ఆడిజిగ్నేషన్‌ను మార్చవలసిన అవసరంవుంది అనుకొంటాను. డైరుక్టరు ఆఫ్ పబ్లిక్ ఎడ్యుకేషన్ అనో డైరెక్టరు ఆఫ్ ఎడ్యుకేషన్ అనోపెడితే సరిపోతుంది ఆ జాయింటు డైరెక్టర్సును, అసిస్టెంటు డైరెక్టర్సును పెంచితే సరిపోతుంది. అన్ని డిపార్టుమెంటులు వుండేటప్పటికి వీరు చూస్తారనివారు, వారు చూస్తారని వీరు ఎవరూ చేయకుండా కూర్చొనివుండడము జరుగుతుందని పబ్లిక్ అకౌంట్సు కమిటీలో మన దృష్టికి వస్తూవుంటాయి రెవెన్యూ కలెక్షన్సులో డబ్బు ఒకరు ఇస్తారు. వసూళ్లు ఒకరిని చేయమంటారు. Accounts ఎవరిదగ్గర వుంటాయో తెలియదు. ఇంత conflicting పరిస్థితులున్నపుడు తిరిగి అదే పరిస్థితి తీసుకొనివచ్చి పెట్టవలసిన అవసరం ఏమాత్రం లేదు. ఏ పరిస్థితిలోను వాటిని separate చేయడము మంచిదికాదని మనవిచేస్తున్నాను. జిల్లా లెవెల్‌లో కొన్ని మార్పులు తీసుకొని వచ్చారు. రీజినల్ డెప్యూటీ డైరెక్టరును తీసివేశారు బాగానేవుంది. ఒక

పోస్టు తగ్గిపోయినదికదా అనుకొన్నాము. డెప్యూటీ డైరెక్టరు గ్రేడు అతన్ని ఇంకొకరిని పెడతామని చెబుతున్నారు. క్రింద యింకొక డెప్యూటీ ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సు పెడుతున్నామని చెప్పారు ఇది అంతా రెడ్ టేపిజమ్ పెరగ డానికి దారితీస్తుంది చివర E. O Education వుంటున్నారు వారిపైన డెప్యూటీ ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సును పెడుతున్నారు అందువల్ల బ్లాకులో వున్న E O. Education కి సెకండరీ ఎడ్యుకేషన్‌తో సంబంధం లేకుండా చేస్తారా? ఎలిమెంటరీ ఎడ్యుకేషనుతో సంబంధము లేకండా చేస్తారా? వీరిద్దరి duties divide చేస్తారా? లేకపోతే ఎవరు చేయాలనేదానిలో స్తంభించిపోవడము జరుగుతుంది. అదికూడ పరిష్కారము చేయవలసిన-ఒక వేళ డెప్యూటీ ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సును పెడితే మరల E. O Education అవసరం వుండదేమో ఆలోచించాలి. సమితులు జిల్లా పరిషత్తులలో వున్న ఉపాధ్యాయ వర్గము అంతాకూడ ఏ రాజకీయ అభిప్రాయాలు వున్నప్పటికి సమితులనుంచి, పరిషత్తుల నుంచి తప్పించి directగా Education department క్రింద పెట్టండి అని అడుగు తున్నారు దానికి కారణమేమి? ఇష్టము వచ్చినట్లు transfers చేస్తున్నారు. జీతాలు సక్రమముగా యివ్వరు సరిగా claim చేయరు టీచర్సుకు రావలసిన T A. కొంతమంది సమితి ప్రెసిడెంటు వారే తీసుకొని సంతకం టీచర్సుచేత పెట్టించుకొన్న సందర్భాలున్నవి. నోరువిప్పి చెప్పుకోడానికి భయము అలా చెప్పుకొంటే పైన కూర్చున్న సమితి ప్రెసిడెంటు నీళ్ళులేనిచోట రాకపోక సౌకర్యాలు లేనిచోటకో వేస్తారనే భయము.

ఇక education standard పెరిగినదా? Number of schools సమితిక్రింద వున్నా లేకపోయినా గవర్నమెంటు పాలసీగా పెంచడానికి వీలుంది. సమితులకు యిచ్చిన తరువాత standard పెంచడానికి ఉపయోగపడినట్లు . రిపోర్టు ఏమైనా వుందా? ఇంతమంది వచ్చారని కాకుల లెక్కలు తయారుచేస్తున్నాముకాని ఖచ్చితమైన లెక్కలు లేని పరిస్థితిలో వున్నాము ఏమైనప్పటికి ఈ స్కూళ్లను పంచాయతీ సమితులనుంచి transfer చేయవలసిన అవసరం వుంది Teachersను transfer చేస్తే ఏదో రూలువుందని చెప్పారు. On administrative grounds anything can be done. 3 సంవత్సరాల కొకసారి transfer చేయాలి Administrative grounds పైన చేయకుండా వుండవచ్చు. Administrative grounds సరిగా చెప్పలేదు. ఇష్టము వచ్చినట్లు transfers చేస్తూ standards పెంచాలంటే, టీచర్సులో అసంతృప్తి లేకుండా చేయాలన్నట్లయితే పంచాయితీ సమితులనుంచి education ను తీసివేయాలి. బిడ్డల చదువు దెబ్బతిన్న తరువాత జాతి సర్వనాశనమవుతుంది. లేకపోతే ఏవో కొన్ని సూత్రాలు పెట్టుకొన్నారు కనుక పంచాయితీరాజ్ బ్రహ్మాండముగా అమలుజరుగుతోందని అనుకొంటున్నారు కనుక అనుకోమని యితరులకు చెబుతున్నారు కనుక, ప్రభుత్వము అనుకొన్న భావాలకు ఆటంకము కలుగుతుందని అనుకొన్నట్లయితే transfers ఏ రకముగా చేయాలి, recruitment ఏ విధముగా చేయాలనేది ప్రకటించవలసిన అవసరముంది. ఈ మధ్య recruitment జరిగింది టీచర్సు కొరకు 350 మార్కులు వచ్చిన వారికి టీచరు ఉద్యోగము వచ్చేదానికి గతి లేదు. 210,215 మార్కులు వచ్చిన వారికి టీచర్సుగా వచ్చేదానికి అన్ని అవకాశాలే non-officials తో

కూడిన selection body స్వయముగా పనిచేస్తున్నదా లేదా అని verify చేయు వలసిన అవసరమువుంది. వేరే సర్వీసు కమీషనును పెట్టాలి. లేకపోతే సర్వీసు కమీషనుకు దీనిని ఇస్తే వారే సెలక్టు చేసి పంపిస్తారు. నష్టము వుండదు సర్వీసు కమీషనులో అన్యాయాలు జరగవు అనికాదు చాలఅన్యాయాలు కలిగినవి అని నేను వింటున్నాను. చుట్టాలకు కొన్ని యిచ్చుకొన్నా ఎక్కువ భాగము న్యాయము జరగడానికి అవకాశమువుంటుంది 350 మార్కులు వచ్చి pass అయిన వారికి chance వుంటుందనే ఉద్దేశ్యముతో చెబుతున్నాను. ఈ పడాది కృష్ణాజిల్లాలో జరిగిన రిక్రూట్ మెంటు చాల అధ్వాన్నముగా వుంది. రూల్సుకు వ్యతిరేకముగా పోయారని చెప్పడానికి వీలులేదు. 2 మార్కులు కలపవచ్చు ఆ 2 మార్కులతో తలక్రిందులు అయిపోతుంది. 215 మార్కులు వచ్చినవారికి 4 మార్కులు వస్తాయి. 350 వచ్చిన వారికి 3 మార్కులు వస్తాయి. అందువల్ల అదితప్పక మార్చవలసిన అవసరంవుంది.

ఇక ఆహారసమస్య. కేంద్రము పాలసీ ఏమి? మనరాష్ట్రముయొక్క పాలసీ ఏమి? మన ముఖ్యమంత్రిగారు దాన్నిగురించే ఢిల్లీ పోతున్నారనుకొంటున్నాను. గవర్నరుగారి ఉపన్యాసములో single zone కావాలని కొందరు అంటున్నారు. కాదు ఇప్పుడున్న జోనల్ పద్ధతి వుండాలనే విషయముమీద ఏమైన చెప్పారా? ఇప్పుడు చలపతిరావుగారు, వెంగళరావుగారు మాట్లాడారు. కాంగ్రేసు అభిప్రాయము తెలుసుకోడానికి ఏ విధమైన clarity లేదు Procurement ఏ విధముగా వుండాలనేది All India level లో తీవ్రమైన వాదోప వాదాలు జరుగుతున్నవి. Monopoly Food Corporation, గవర్నమెంటు లెవెల్ లోనే వుండాలని చెబుతున్న వాదవుంది. Private రంగము చేతులలో వుండాలని సుబ్రహ్మణ్యంగారు వారు వాదిస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారి అభిప్రాయము పత్రికలద్వారా నేను తెలుకొన్నంత వరకు అదినిజమో అబద్ధమో తెలియదు కాని పత్రికలలో చూసినట్లయితే ఈ నాడున్న పరిస్థితులలో administration, cope up చేయలేదు కనుక అది ప్రైవేటు రంగము ద్వారానే వుండాలని monopoly మనకు అక్కరలేదనే దృక్పధము వున్నట్లు తెలుస్తున్నది. Education Department ను bifurcate చేయాలనే అంశము చర్చించాలని ఏ విధంగా ఇక్కడ పెట్టారో అదే విధముగా దీనిని చర్చకు పెట్టలేదు. శాసన సభ్యుల అభిప్రాయము తెలుసుకోడానికి చర్చకు పెట్టలేదు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అదిఅంతా ఎందుకు. ఢిల్లీ వెడుతున్న మాట నిజమే "తమ అభిప్రాయము చెప్పండి". వారట్లా చెప్పారు, వీరట్లా చెప్పారు అనేది పత్రికలలో మేము చదివాము food policy ఎట్లా వుండాలి? "తమ పార్టీ దృక్పధము చెప్పండి", separate zones వుండాలా? అవసరం లేదా? Monopoly వుండాలా? Procurement ఏమివుండాలి. వారిఅభిప్రాయములు, చెపితే తెలుసుకొంటాము. వారి అభిప్రాయము మాకు బోధపడకుండావున్నది. ఖచ్చితముగా వారి అభిప్రాయము చెప్పమనండి. దానిని ప్రభుత్వము అంగీకరిస్తుందా లేదా అనేది వేరు విషయము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — మా అభిప్రాయం చెప్పక పోతే ఎట్లా బోధపడుతుంది 2 నిమిషాలు కూర్చుంటే బోధపడుతుంది Why do you not pose the problem if you are very serious of knowing the mind of the House ? అనేదానికి సమాధానము వుంటే చెప్పండి. ఈ రోజున single zone వుండాలా, ఇప్పుడున్న zonal system continue కావాలా, single zone వుంటే ఏమిఅవుతుంది? Private traders కి ఇస్తే ఇతర రాష్ట్రాలవారువచ్చి ధాన్యాలను కొని, ధరలను తారుమారుచేసి ప్రభుత్వానికి కంట్రోలు లేకుండాపోయి, ఇప్పుడు జరుగుతున్న black market ఎక్కువయ్యే ప్రమాదము ఏర్పడుతుంది. ఏ పరిస్థితులలో అయినాసరే single zone కి అంగీకరించకూడదు. భారతదేశ మంతా single zone గా అంగీకరించకుండా ఇప్పుడున్న పద్ధతిలోనే తప్పకుండా అమలుజరపాలని మేము అనుకొంటున్నాము. ఒక జోన్‌గా పెడితే అనేక రకాలైన black marketing జరుగుతుంది. ముందుముందు చదివి వినిపిస్తాను. బలరామిరెడ్డిగారు చెప్పిన వాక్యాలు వారి దృష్టికి తీసుకొనివస్తాను. ఇన్ని జోన్స్ పెట్టకుండా ఒక జోన్‌గా పెడితే ఇతర రాష్ట్రాలనుంచి వ్యాపారస్తులు వచ్చి వారి యిష్టము వచ్చిన ధరలకు ధాన్యాలను కొని తీసుకొని పోయి ధరలను విపరీతముగా పెంచి యావత్తు భారతదేశాన్ని కొల్లగొట్టే పరిస్థితి ఏర్పడుతుంది అందు వల్ల ఏ పరిస్థితులలోను single zone accept చెయ్యడానికి వీలులేదు Free trade కి, ఆహారపదార్థాల విషయము లోస్వస్తి చెప్పవలసినఅవసరము వుందని మనవి చేస్తున్నాను. స్వతంత్ర పార్టీ దృక్పథము మిగిలిన వాటిలో ఏమైనప్పటికి ప్రజలపైన సానుభూతితో కనీసము ఇది ఆ పార్టీకూడ అంగీకరిస్తుందేమో అని అనుకుంటున్నాను

శ్రీ ఎ బలరామిరెడ్డి.— ఆంధ్రకు సెపరేట్ జోన్ వుండాలని చెప్పాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —మీరు ఏమి చెప్పింది తరువాత చెబుతాను. ఈ మోనోపలి విషయంలో ఎవరు పర్చేజ్ చేయాలనేదానికి ఆలిండియా ఫుడ్ కార్పొరేషన్ పెట్టారు ఆంధ్రలో బ్రాంచి పెట్టారు దానికి ఒక మార్కెటింగ్ కార్పొరేషన్ పెట్టి దానిని పర్చేజ్ చేయమన్నారు. అది ఎన్నివేల టన్నులు పర్చేజ్ చేసింది ? ఆ మార్కెటింగ్ కార్పొరేషన్‌ను ఎందుకు పెట్టారు? ఆంధ్రా ఫుడ్ కార్పొరేషన్‌ద్వారా ఎంత పర్చేజ్ చేశాము అనే విషయంలో లెక్కలు ఇవ్వవలసిన అవసరం వుంది. పర్చేజ్ చేయటం అనేది ఇప్పటికి ప్రైవేటు ఇండివిడ్యువల్స్ చేతుల్లో వుంటున్నది. నేను మనవిచేసేది ఎట్టి పరిస్థితులలోనైనా సరే ఆహారధాన్యాలకు సంబంధించినంతవరకు కేవలం ప్రభుత్వ ఏజన్సీద్వారా— వాటి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ—కృష్ణా జిల్లాలో, వెస్టు గోదావరి జిల్లాలో మార్కెటింగ్ సొసైటీలకు ఎరువులు ఇస్తే అక్కడ ఎరువులు కరువయ్యాయి.. అందువల్ల ప్రభుత్వ ఏజన్సీద్వారా అయినాసరే లేక ప్రభుత్వం చేసినాసరే ఆహారపదార్థాలను ప్రభుత్వమే పర్చేజ్ చేయాలి. పర్చేజ్ చేసిన తరువాత ఇతర రాష్ట్రాలకు ఏ మొత్తాన్ని మనం పంపడానికి అంగీకరిస్తామో దానిని పంపించటానికి నాకు అభ్యంతరం లేదు కాని ఫుడ్ గ్రైన్ ప్రభుత్వంకాని, మైసూరు ప్రభుత్వం కాని, కేరళ ప్రభుత్వం కాని తమంతట తామే వచ్చి కొనుక్కొంటూ వుంటే మన ప్రభుత్వం ఏమీ చేయలేకపోతున్నది నేను చెబుతున్నాను. అలా చేస్తే

మన రాష్ట్రం పూర్తిగా దెబ్బతింటుందని, ధరలు విపరీతంగా పెరుగుతాయని నేను చెబుతున్నాను ఇప్పుడు బలరామిరెడ్డిగారు సిండికేట్స్ అని పెట్టారు. వాటి ద్వారా కూడా అక్కరలేదు, కేవలం గవర్నమెంటు లెవెల్‌లో చేయవచ్చు. కార్పొరేషన్ అంటే ఇప్పుడు ఆర్ టి సి ఎంత సమర్థవంతంగా పనిచేస్తున్నదో అందరకూ తెలుసు పబ్లిక్ సెక్టార్‌కు వ్యతిరేకంగా ఎంత వాతావరణం కలుగ చేయటానికి వీలు వున్నదో అంత వాతావరణాన్ని సిద్ధాంతంమీద నమ్మకం లేని కాంగ్రెసువాదులు అందరు కలసి కలిగిస్తున్నారు ఆర్ టి సి పని చేయటం లేదంటే అసలు ప్రభుత్వ ఏ డిపార్టుమెంటు పని చేయటంలేదని నేను అనుకొంటు న్నాను పి డబ్ల్యు డి. గురించి, ఫుడ్ గురించి అసలు చెప్పనక్కరలేదు అలాఅని వాటన్నింటిని కంట్రాక్టుకు ఇస్తామా? ప్రభుత్వములో వున్న డిఫెక్ట్సు కార్పొ రేషన్‌లో రిఫ్లెక్ట్ అవుతున్నాయి. అంతకంటె అదనంగా లేవు. తప్పులు చేసి ఆ తప్పులను దిద్దుకోకుండా వున్నారన్నదే బాధ. అసలు తప్పు చేయటమే ఒక తప్పు. ఆ తప్పును దిద్దుకోటానికి నిరాకరించటం మరొక తప్పు. డిఫెక్ట్సు చాలా జరుగుతున్నప్పుడు ఈరోజు ఆహారధాన్యాలు పూర్తిగా గవర్నమెంటుద్వారా జరగాలి లేదా వారి ఏజన్సీద్వారా కొనటం జరగాలి కాని ఇండివిడ్యువల్స్‌కు, బ్లాక్‌మార్కెటీర్స్‌తో నిర్మించబడే కోపరేటివ్స్‌కు, మార్కెటింగ్ సొసైటీస్‌కు ఇవ్వకూడదని మనవిచేస్తున్నాను దీని విషయంలో ప్రభుత్వం ఖచ్చితమైన వైఖరి తీసుకోవాలని మనవి చేస్తున్నాను కేంద్రంలోని కృష్ణమాచారిగారు మోనోపలి ఆఫ్ ట్రేడ్ గవర్నమెంటుకే వుండాలి, కమాండింగ్ పొజిషన్ వుండాలి, ఈరోజు కాకపోయినా తరువాత అయినా తప్పకుండా మన చేతుల్లోకి రావాలని చెబుతున్నారు. కాని మనం మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు ప్రైవేటు ఇండివిడ్యువల్స్ చేతుల్లో వుండటంవల్ల చాలా దెబ్బ తింటున్నాము, నష్టపడుతున్నామని తమ దృష్టికి తీసుకువస్తున్నాము అందువల్ల ఆ విధానాన్ని పూర్తిగా మార్చవలసిన అవసరం వుంది ఆహార పదార్థాల విషయములో పూర్తిగా గవర్నమెంటు బాధ్యత తీసుకోవలసి వుంది. పెద్ద పెద్ద పట్టణా లలో, పంచాయితి ఏరియాలలో ఆహార పదార్థాలు కరువు అవుతున్నాయి అంటే ఆహారపదార్థాలు లేవని కాదు. వున్నాయి. కాని 68, 72 పైసలకు దొరకటంలేదు. ఒక రూపాయి, రూపాయిపావలాకు కొనుక్కోవలసివస్తున్నది ఇచ్చే బియ్యంలో రాళ్లు వుంటున్నాయి. క్రిందటిసారి ఎసంబ్లి సమావేశంలో బియ్యంలో రాళ్లు కలుపుతున్నారని చెబితే రెండు పర్సెంటు కలపవచ్చునని చెప్పారు. దానిలో మిగిలినవాటిలో కూడా కలుపు తున్నారు. చపాతిలో రాళ్లు, కూరలో రాళ్లు, ప్రతిదానిలోనూ రాళ్లు కలుపుతున్నారు. వాటన్నింటివల్లా ప్రజల ఆరోగ్యపరిస్థితి విషమించకుండా వుండాలంటే ప్రభుత్వం తప్పకుండా ఎంటర్ అయి, వీటన్నింటిపై మోనోపలి సంపాదించి సరైన యాపరేటస్ నిర్మించుకొని డిస్ట్రిబ్యూషన్ కూడా అండర్ టేక్ చేయాలి. హైదరాబాద్, వైజాగ్, గుంటూరు, బెజవాడ, వరంగల్లు వంటి పెద్దపెద్ద పట్టణాలలో తప్పకుండా స్టాట్యుటరి రేషనింగ్ ప్రవేశపెట్టవలసిన అవసరం వుంది. లేకపోతే ప్రజలకు బియ్యం అందె పరిస్థితులు వుండవు. డెల్టా ఏరియాలలో తీవ్రమైన పరిస్థితులు కలుగుతున్నాయి. అక్కడ కూడా

ఆహారపదార్థాలు దొరకని పరిస్థితులు కలుగుతున్నాయి. ఎక్కువ ధర పెట్టి కొనుక్కోవలసివస్తున్నది. అక్కడ కూడా ఇన్‌ఫార్మల్ రేషనింగ్ పెట్టవలసిన అవసరం వుంది. యావత్తు ప్రజానీకానికి ఆహారపదార్థాలు సప్లయి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకొని అమలుజరపాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వం ఒక చిట్కా కనిపెట్టి ఆహారపదార్థాలు బ్లాకు మార్కెటులోకి పోతున్నాయని మేము చెబితే చెక్‌పోస్టులు పెంచామని ప్రభుత్వం చెబుతున్నదే. అక్కడ ఏమి జరుగుతుందో అందరకూ తెలుసు. చిత్తూరులో పోలీసు ఉద్యోగులు నాలుగు లారీలు ధాన్యంపట్టుకొని కేసుపెడితేచిత్తూరు జిల్లాకలెక్టరు ఎందుకు విత్‌డ్రా చేశారు, ఎవరి సలహాతో చేశారు, ఎవరి ఇన్‌స్ట్రక్షన్స్‌వల్ల కేసును విత్‌డ్రా చేయటం జరిగిందని అడుగుతున్నాను. ఈ మధ్య కృష్ణాజిల్లాలో ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వచ్చారు. దీనిని పోలీసు డిపార్టుమెంటుకు ఎట్టాచ్ చేయడంవల్ల వారు కొన్ని కేసులు పట్టుకుంటున్నారు, కాని వారు 2, 3 బస్తాలు తీసుకొన్నవారిని పట్టుకొంటున్నట్లుగా పేపర్లవల్ల తెలుస్తున్నది. ఆ ప్రబుద్ధుడు అక్కడకురాగానే మిల్లర్స్‌ను పిలిపించారు. ఒక్కొక్కరి వద్ద వేయేసి రూపాయలు తీసుకొని బ్లాక్ మార్కెట్ చేస్తుంటే పట్టుకోవటంలేదు. అలా బ్లాక్‌మార్కెట్లో నేను 90 రూపాయలకు బస్తా కొన్నాను. ఒక్క విషయంచూస్తే స్పష్టంగాతెలుస్తుంది. ఆహారపదార్థాలవల్ల 4 కోట్ల రూపాయలు సేల్స్‌టాక్స్ రావాలి. ఈ ఏడాది ఎంత వస్తున్నదని చూస్తే 2 కోట్ల చిల్లరకంటె ఎక్కువరావటంలేదు. అంటే 40 పర్సెంటు తగ్గింది. అదంతా ఎక్కడకు పోయింది? అది తగ్గటానికి కారణం ఏమిటి? ఈ సంవత్సరం ప్రొడక్షన్ ఎక్కువ అయినదని గవర్నమెంటు ఒప్పుకొంటున్నది. కాని రావలసిన కోటిన్నర సేల్స్‌టాక్స్ ఏమైనది. అంటే బ్లాక్ మార్కెట్‌లోకి పోయినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. ఆ బాధ్యత ప్రభుత్వం తీసుకొంటుందా అని అడుగుతున్నాను. రెండు సంవత్సరాలనుండి యావత్తు ప్రజానీకం గగ్గోలు పెడుతుంటే, దేశంలోని పరిస్థితులను శాసనసభలో చెబుతూ మీ పద్ధతులు మార్చుకోండి, లేకపోతే తొలగిపోండి అని చెబితే ఏమీ చేయకుండా తమ పదవులు వదలకుండా కూర్చున్నారంటే ప్రజలకు తినటానికి తిండి దొరికే పరిస్థితిని కలుగజేస్తారా అని అడుగుతున్నాను. ఫుడ్ ప్రైసెస్ గురించి జులై 17 ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో వ్రాయబడింది. కమ్యూనిస్టు పత్రికలు, అతివాదపార్టి పత్రికలలో వస్తే వారు అలాగే వ్రాస్తారనవచ్చు. కాని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వంటి పత్రిక ఎడిటోరియల్: ఈ సంవత్సరం బంపర్ క్రాప్ ఎక్కువగా వచ్చింది. దానితోపాటు మాసివ్ ఇంపోర్ట్స్ చాలా ఎక్కువగా వున్నాయి. గత సంవత్సరం 60 లక్షల టన్నులు ఇంపోర్ట్ చేసుకొంటే ఈ రోజు 93 లక్షల టన్నుల వరకు ఇంపోర్ట్ చేసుకొంటున్నాము. పంటలు పండాయి, అయినా ధరలు ఎక్కువగా ఉన్నాయి అని వ్రాయబడింది. అందువల్ల ఆహార పదార్థాల ట్రేడ్‌ను వెంటనే తీసుకోకపోతే ప్రజానీకం తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం వుందని దానిలో మెన్షన్ చేయటం జరిగింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఆహారపదార్థాల వ్యాపారాన్ని, ఈ ట్రేడ్‌ను ప్రభుత్వం వెంటనే తీసుకోవాలి. దానికి ఎవరూ కూడా ఒక కంటనీటి బొట్టుకూడా కార్చవలసిన పనిలేదని స్పష్టంగాచెప్పారు. కనీసం మేము చెప్పింది అంగీకరించక

యీ Indian express పత్రికవారికి తెలిసిందే కాబట్టి దానినయినా దృష్టిలో పెట్టుకొని తప్పకుండా యీ trade ను ప్రభుత్వమే తీసుకోవలసిన అవసరం వుందని నేను తమ ద్వారా ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను ఇక supply విషయం చూద్దాం. ముఖ్యంగా హైదరాబాద్ సిటీలో చాలా inferior quality rice supply చేస్తున్నారు. యీ విషయమై జులై 26 న దక్కన్ క్రానికల్ పత్రికలో ఏమి పడిందో చదివి వినిపిస్తాను. ఎందుచేతనంటే మేము చెప్పింది మీకు నమ్మకం లేకపోవచ్చును ఇందులో యీ విధంగా ఉంది :

"Reports are frequent that the shops offer at times inferior quality of rice. Shop-keepers do not indent upon the syndicate or the organisation which the Government has authorised to draw supplies and distribute to the retailers. The syndicate or the organisation makes no effort to visit the approved shops and ascertain the daily stock position and the card holders go disappointed." దీనినిబట్టి ఎటువంటి inferior quality ని supply చేస్తున్నారో మనకు అర్థం అవుతుంది హైదరాబాద్‌లో యీ rice supply ని హైదరాబాద్ సిండికేటుకు యిచ్చారు వారు ఎక్కువ రేట్లు fix చేయమంటున్నారు. లేదా black-market రేటు తీసుకుంటున్నారు వారు ఏ రేటుకు supply చేస్తే మంత్రి గారు దానిని బలపరుస్తారు. దీనివల్ల retailers దెబ్బతింటున్నారు వున్న position అది. తరువాత యింకో విషయం కూడా మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరంవుంది. పత్రికలలో కూడా చాలవరకు వచ్చింది ఆంధ్ర ప్రదేశ్‌కు రావలసిన quota ను కేంద్ర ప్రభుత్వము supply చేయడంలేదు పంటలు తక్కువగా పండుతున్నాయా అంటే అటువంటిదేమీ లేదు అందువల్ల మనకు రావలసిన quota ఎందుకు రాలేదో explain చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. తరువాత యీ food zones విషయమై ముఖ్యముగా రాష్ట్రాలకు సప్లయిచేసే విషయంలో కేంద్రం అవలంభిస్తున్న శ్రీ సుబ్రమణ్యం గారి policy లో కొన్ని లోపాలు ఉన్నాయి. మహారాష్ట్ర, బెంగాల్ వంటి రాష్ట్రాల వారు ఆ policy ని తీవ్రంగా ప్రతిఘటిస్తూ monopoly trade తమచేతిలోనే ఉండాలని గట్టిగా దెబ్బలాడుతూఉన్నారు అందుచేత మన రాష్ట్రము కూడా వారితోపాటు సమానంగా చేయవలసిన అవసరం వున్నదని నేను మీ దృష్టికి తెస్తున్నాను తరువాత 30 వ తేది దక్కన్ క్రానికల్‌లో యింకో విషయం పడింది. అట్లాంటి concessions ఎందువల్ల యిచ్చారో నాకుఅర్థం కాలేదు. యీవిషయం కూడా explain చేయవలసిన అవసరం వుందని అనుకుంటున్నాను జూలై 30 వ తేదీన దక్కన్ క్రానికల్‌లో

"Last February, the food situation has sorely tested the patience of the consumers. Merchants had been given concessions and according to the Minister new dealers entered the foodgrains trade They took advantage of the concessions and not caring to ease the food situation in the two cities they exported rice to other States. That was the service which the merchants rendered to their fellow citizens." అని వ్రాశారు.

అసలు యీ విధంగా ఏ consideration తో యిచ్చారో మన రాష్ట్రములో నుంచే దొంగమార్కెటులోకి ఎలాగా పోతున్నదో ప్రకటించడం జరిగింది. ఆ concessions వల్ల యితర రాష్ట్రాలకు యీ రకంగా ధాన్యం అంతా export చేస్తుంటె మన check posts ఏం చేస్తున్నట్లు? కలెక్టర్లు ఉన్నారు అని అంటున్నారు. వీరంతా ఏమిచేస్తున్నారు అనే విషయం కూడా explain చేయవలసిన అవసరం ఉన్నది ఏ పత్రిక చూచినా పత్రికలు చూచినా food distribution programme ఎంత అధ్వాన్నంగా ఉన్నదీ, black market ఏ విధంగా విచ్చలవిడిగా వున్నదీ బోధ పడుతుంది ఈ వ్యాపారం private individuals చేతులలో ఉన్నట్లయితె ఏ మాత్రం ఉపయోగకరముగా ఉండదు. దీనిని తప్పకుండా మార్చాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతేకాదు, జూలై 29 నాడు మళ్లీ editorials ఏ విధంగా వ్రాశారో మీ దృష్టికి తెస్తున్నాను. జూలై 29 నాటి editorial లో దీనిని ఖచ్చితముగా చెప్పడం జరిగింది.

"Such State Governments are not prepared to act firmly with those suspected to be in possession of the large stocks lest they incure the displeasure of the merchants who contribute to the party funds" Merchants దగ్గర యింతింత stocks వుండగాకూడా ప్రభుత్వం ఎందుకు వారిని ముట్టుకోవడంలేదంటె వారిదగ్గరనుండి పార్టీఫండు తీసుకుంటున్నారు. వారే ఎలక్షన్సలో మిమ్మల్ని గెలిపిస్తున్నారు అందుచే వారిజోలికి పోవడమంటె మీకు భయంవేస్తునే వుంటుంది. ఏమయినప్పటికినీ యిది యీ విధంగా జరగడానికి వీలులేదని వెంటనే మార్చవలసిన అవసరం కలదని మనవి చేస్తున్నాను: ఆహార విషయంలో అవలంభించిన విధానం పూర్తిగా తారుమారు కావలసిన అవసరంఉన్నది. అధ్యక్షా, యింకో విషయంకూడా నా దృష్టికి వచ్చింది Millets విషయము. కేంద్ర ప్రభుత్వం principle ప్రకారం zone లో ఉన్న యితర States కు పంపించడానికి గవర్నమెంటు permission ఉండవలసిన అవసరం లేదు. ఆ విధంగా కొంతమంది పంపించుకోడానికి book చేసుకుంటె telephone చేసి దానిని cancle చేయించడం జరిగిందట. నేను అడుగుతున్నాను. High Court లో వాళ్లు writ వేశారు. అనుకూలంగా జరిగింది. కొంతమందిని permit చేయడం జరిగింది. ఎందుకీ విధంగా జరుగుతున్నదో explain చేయవలసిన అవసరం వుంది. అంతేకాకుండా యీ maize (మొక్కజొన్న) మొదలగునవి జూలైలో 300 టన్నులు అమ్మించటం జరిగింది. గాని తరువాత యిచ్చినవి వ్యాపారంలో ఉన్నవారికి లేనివారికి అందరికి యివ్వడం జరిగింది. వారిలో కొంతమంది పేర్లు నాదగ్గర ఉన్నాయి. నేను personal గా verify చేయలేదు. కాబట్టి ఆ పేర్లను చదవడంలేదు. ఆ field లో లేనివారికి 11 టన్నులవరకు అమ్ముకోడానికి permits యిచ్చారు. వారు maize ను అమ్ముకోలేదు గాని పర్మిట్లు మాత్రం అమ్ముకున్నారు. అందుచేత, అధ్యక్షా యీ విధానమే పూర్తిగా మార్చాలని మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. తరువాత, అధ్యక్షా, కిరసనాయిలు విషయమై కొన్ని facts మీ దృష్టికి తెస్తున్నాను. దేశంలో ఎక్కడ చూచినప్పటికి కిరసనాయిలుకు

కరువువచ్చిపడింది మంత్రిగారు ఎక్కడో ఒకచోట చెప్పారు. దేశంలో కిరసనాయిలు లేక కాదు. కావలసినంత వున్నది సాధారణంగా 8 రూపాయలు అమ్మే డబ్బా యిప్పుడు 10 లేక 14 రూపాయలవరకు యిస్తే ఒక డబ్బా దొరుకుతుంది కావలసినన్ని డబ్బాలు మన నెత్తిన పోసుకొని తగులపెట్టుకో డానికి సరిపడినన్ని బ్లాకులో దొరుకుతాయి. గాని పేదవారు దీపం పెట్టుకో డానికి మాత్రం పావు లీటరుకు 75 పైసలు యిస్తేగాని దొరకదు రేషన్ కార్డులు ఉన్నాయి, కంట్రోలు చేశాము అని అంటున్నారు. మామూలుగా వాడుకొనేవారికి మాత్రం దొరకదు Stocks మాత్రం విపరీతంగా ఉన్నాయి దానిని మీరు అంగీకరిస్తున్నారు Distribution చేయడానికి వారూ అంగీకరిస్తు న్నారు. గాని ఎవరికి బ్లాకులోతప్ప కిరసనాయిలు మాత్రం దొరకడంలేదు ప్రజలు మాత్రము ఎంతకాలం చూస్తూ ఊరుకుంటారు? దీనిపై మేము ఒక తీర్మానం యిచ్చాము యీ trade ను కూడా nationalise చెయ్యాలని చెప్పాము. దేనిని మనం చూచినప్పటికి దేశంలో ఉన్న పరిస్థితులు అన్నీ ముఖ్యముగా ఆహార పదార్థాల సరఫరా విషయంలో మానవుడు జీవించడానికి అవసరం అయిన విషయాలలో ప్రయివేటు పెట్టుబడిదారుల జోక్యం వుంటే మొత్తం దేశమే కాకుండా సమాజమే నాశనం కావడానికి దారితీసే ప్రమాదముకలదని యిప్పటి పరిస్థితులు ఋజువుచేస్తున్నాయి అధ్యక్షా యింకొక విషయం ఏమంటే హరిజనుల యిండ్లను గురించి చలపతిరావుగారు చెప్పారు. అందరికి ideal గా వుండేటట్లు తలకొక యిల్లు ఉండాలనీ సముద్రంలో లైటుహౌసులాగా వుండాలని చెప్పారనుకోండి కాంగ్రెసు ప్రభుత్వం విరమించేలోగా ఎప్పటికో ఒకప్పటికి వస్తుందనే ఆశతోనే ఉన్నారు. అయితే నేను అడుగుతున్నాను. అసలు హరిజనులకు ఇండ్లు కేటాయింపు విషయంలోగాని ఇండ్ల స్థలాల విషయంలోగాని ఏ విధానం అవలంబిస్తున్నారో అందరికి తెలిసిందే. Middle Income Group, Low Income Group schemes క్రిందఉన్నవారికే యిండ్లు కట్టించి యిస్తున్నారు L. I. C దగ్గర 50, 60 లక్షల రూపాయలు తెస్తున్నారు కట్టిస్తున్నారు గాని పేద హరిజనులకు షెడ్యూల్ తరగతులవారికి, మరి వెనుకబడిన జాతులవారికి (Backward Classes) మాత్రం యిండ్లుగాని యిండ్ల స్థలాలుగాని కేటాయించడం జరగడంలేదు. ఎందువల్ల యీ విధంగా జరుగు తోందో చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అంతేకాదు. ముఖ్యమంత్రి గారు oath తీసుకున్నారని దానిలో వ్రాశారు—40 లక్షలు కేటాయించామని, ఎక్కడెక్కడైతే electricity వుంటుందో ఆ యా గ్రామాలలో హరిజన చరీస్‌లో ఎలక్ట్రిసిటి దీపము వెలుగుతూ వుండవలసిందేనని. కాని భూస్వాములు pump sets కు ఎలక్ట్రిసిటిని వుపయోగించుకోవడానికి మరి హరిజన్ను చరీస్‌కు రెండింటికి కలిపి 40 లక్షలు కేటాయించారు. అలాంటప్పుడు హరిజనులకు ఎంత వస్తుందో అర్థము చేసుకోవచ్చు అసలు యిప్పుడు ఎలక్ట్రిసిటి వున్న గ్రామాలలో ఎలక్ట్రిసిటి లేని హరిజన్ చరీస్‌లో ఎన్ని వున్నాయి. మీ దృష్టికి యీ విషయము వచ్చిందా! పెద్ద ప్రచారము వుపన్యాసాలు చేస్తున్నారు. అందులో యిదొక భాగము. అసలు భూస్వాములకు 40 లక్షలు కేటాయించామని చెబితే సరిపోతుంది. ఈ హరిజన సమస్యలలో దీనిని కలపడంలో

వుద్దేశము ఏమిటి ? హరిజనులకు పెద్దగా చేశామని చెప్పుకోవడానికి తప్పితే యదార్థంగా చూసినట్లయితే 40 లక్షలలో ఒక లక్ష రూపాయలు కేటాయించ లేదని చెప్పగలను. ఉండడానికి ఇల్లు లేదని గుడిసె వేసుకోవడానికి cent భూమి లేదని గోలచేస్తుంటే మీరు యిల్లు కట్టుకున్నతరువాత మీ నెత్తిమీద ఎలక్ట్రిసిటి దీపము వెలిగిస్తామంటే ఎవరికి కావాలి ? What is the immediate problem with which they are faced ? ఈరోజు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమిటి ? వాటిని ఎలా పరిష్కరించాలనేది మనము ప్రధానంగా ఆలోచించాలి దీపము వెలిగించుకోవడం కాదు వారి ఇండ్ల స్థలాల సమస్య ఏమిటి ? బంజరు భూములకు యిప్పటికి పట్టాలు యివ్వలేదు. గవర్నమెంటు G O. pass చేసింది కాని machinery ఏర్పాటు చేయలేదు వీటికి సంబంధించిన విషయాలు గవర్నరు గారి Address లో అగుపడవు—ఇతర డిపార్టుమెంటులలో అసిస్టెంటు సెక్రటరీని, డిప్యూటీ సెక్రటరీని, నలుగురు గుమాస్తాలను పెంచడానికి ఏవిధంగాను వెను దీయరు. హరిజనుల ఇళ్ల సమస్యకు సంబంధించి ఎందుకు పెంచలేకపోతున్నారు మీరు G. O. pass చేసిన తరువాత ఎన్ని గ్రామాలలో హరిజనులకు యిళ్ల స్థలాల నిప్పించగలిగారు, ఎన్ని గ్రామాలలో పొలాలకు పట్టాలు యిప్పించగలిగారు ? వాటికి ఏ విధముగాను సంతృప్తికరమైన సమాధానము వుండదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేగాదు-అధ్యక్షా! ఈ రోజు Minimum Wages Committee recommendations వున్నాయి. 1957, 1958, 1959, 1962 లలోని పరిస్థితులకు ఈరోజు వుండే పరిస్థితులకు భిన్నంగా వున్నాయి. అవి చాలా తక్కువగా వున్నాయి. దీనిలో కరువు భత్యము విషయములేదు. ధరలు పెరిగినందువల్ల వచ్చేటటువంటిది యిది. వీలున్న కొన్నిచోట్ల అసలు జరుపడానికి 'appearances' కూడ లేదు. గవర్నమెంటుకు యీ minimum wages ను revise చేయడానికి హక్కువుంది. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి గనుక revise చేస్తున్నామని గవర్నమెంటు ఎందువల్ల ముందుకురాదు? ఎందువల్ల revise చేయదు కనీసము మిగిలిన వారు బ్రతకాలిగదా? వెంగళ్ రావుగారు చెప్పారు హరిజనుల మీద మాకు సానుభూతివుందా? అర్థరూపాయి తెచ్చుకునే వారి మీద, గ్రామాలలో వున్నటువంటి వారి మీద సానుభూతివుందా? లేదా అని వారికి అనుమానం వేసింది వారికి వుందని అన్నందుకు చాలా సంతోషము

నాకు యింకా ఎక్కువ సానుభూతి వుందని చెబుతున్నాను. సానుభూతి వుండడం మాత్రమేకాదు, మీ చేతిలో అధికారముంది. సానుభూతి అమలులో పెట్టడానికి పెద్ద వారికి పరిశ్రమ అభివృద్ధి కావడానికి అప్పులిస్తున్నారు. యివ్వ కూడదని కాదు-అప్పుద్వారా రానివ్వండి సెంట్రల్ గవర్నమెంటు ద్వారా రానివ్వండి, ఎక్కడ నుండి అయినా రానివ్వండి, ఆ వచ్చేటటువంటి డబ్బు ఎవరో కొంతమందికి పోతుంది. Private industrialists కు private companies కు యివ్వడానికి వెనుకంజ వేయడంలేదు. వారి విషయమేమిటి? అర్థరూపాయి 17 న. పై. లు, 20, 25, 33 న. పైసలు కంటె ఎక్కువలేని పరిస్థితులున్నాయి. ఘోరమైన పరిస్థితులు వెంగళ్ రావుగారు గుర్తించినందుకు చాలా సంతోషం. ఆ విషయాన్ని మిగిలిన కాంగ్రెసుపార్టీ మెంబర్లు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటే చాలా సంతోషిస్తాము. ఏమి చేశారని అడుగు

తున్నాను Minimum wages revise చేయండని చలపతిరావుగారు చెప్పారు. Taking the wind out of the sails అని ఆ విధంగా జరుగకుండా చూడండి Minimum wages పెంచండి Revise చేయడానికి హక్కువుంది చేస్తున్నామని చెబితే ఎవరైన సంతోషిస్తారు ఆమోదిస్తారు ఆనందిస్తారు చాలా తీవ్రమైన విషయము working class ను తీవ్రంగా ఆందోళన పరుస్తున్నది. వారి జీతాలు పెరగడంలేదు. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి వాటిని అదుపులో పెట్టలేదని స్పష్టంగా బోధపడుతుంది నాలుగవ పంచవర్ష ప్రణాళికలో యీ విధానమే అవలంభిస్తే ధరలు అదుపులో పెట్టలేరు ధరలు అదుపులో పెట్టకుండా విపరీతంగా పెరుగనిస్తుంటె, మాకు జీతాలు పెంచండి అంటె అదొక పెద్దతప్పు. వెంగళరావుగారు సూటిగా అడిగారు. యన్. జి. ఓ ల మీద సానుభూతి వుంది. డబ్బు ఎక్కడ నుంచి కేటాయించేది, 700 కోట్ల రూపాయల ప్రణాళిక వేయాలనుకున్నాము. యన్ జి ఓ.లు దీనిలో వుండరాదా? మిగతా రాష్ట్రాలకు యీ సమస్యలు లేవా? కొన్ని figures యిస్తాను, అవి చూడండి. ఆలోచించి verify చేయండని మంత్రిగారిని అడుగుతున్నాను మదరాసు రాష్ట్రంతో పోలుస్తూ యీ figures చెప్పదలచుకున్నాను—మొత్తముమీద చూచుకుంటే యిక్కడ రూ. 8 లు పెంచారు—ఇది నూనెకు సరిపోతా యని నిన్న వారి ఉపన్యాసములో చెప్పారు. నూనెధర పెరిగిపోవడంవల్ల నూనెకే 'ఖతం' అయిపోతుంది. ఇక ఉండడానికి, తింటానికి కరువుభత్యము ఏమి యిస్తారు? అని అడుగుతున్నారు. ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయనే అంగీకరిస్తున్నారు, గుర్తిస్తున్నారు. డబ్బు లేదని సాకుచెబితే వారు ఎలా పని చేస్తారనేదానికి సమాధానము కావాలి దానినికూడా దృష్టిలోకి తీసుకోవలసిన అవసరముంది ఈ సందర్భములోనే యింకా కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకరాదలచుకున్నాను—Revenue Accounts వాటాలో ఆంధ్రలో ఎంత ఖర్చుపెడుతున్నారు. Administration expenditure ఎంత ఖర్చుపెడుతున్నారు? వెంగళరావుగారు వుంటే బాగుండేది సరైన figures తెలుసుకోడానికి ఆంధ్రలో 1962-63 లో 26 కోట్ల 18 లక్షలు ఖర్చుపెడితే మదరాసులో 28 కోట్ల 48 లక్షలు ఖర్చుపెట్టారు—మదరాసులోకంటే ఆంధ్రలో N. G. O ల సంఖ్య ఎక్కువ. దాదాపు 1/3rd ఎక్కువగా వుంది. 26 కోట్ల 68 లక్షలు ఖర్చుపెడితే వారు 28 కోట్ల 40 లక్షలు ఖర్చుపెట్టారు—1963-64 లో ఆంధ్రప్రదేశ్‌లో 26 కోట్ల 42 లక్షలు మాత్రమే ఖర్చుపెట్టారు, మదరాసు 31 కోట్ల 29 లక్షలు ఖర్చుపెట్టారు—64-65 లో ఆంధ్రలో 26 కోట్ల 63 లక్షలు ఖర్చుపెడితే మదరాసులో 33 కోట్ల 20 లక్షలు ఖర్చుపెట్టారు. 1965-66 లో 30 కోట్లు కేటాయించారు. వారు అడిగితే 10 కోట్లు అవుతుంది, 20 కోట్లు అవుతుందని చెబుతున్నారు. ఎన్ని కోట్లు అవుతుంది ఎన్ని కోట్లు కాదు అనేది కాదు మన ముందున్న సమస్య. నాగార్జునసాగర్ ప్రాజక్టు ప్రారంభించాము. 70 కోట్లు అనుకున్నాము-90 కోట్లు అనుకున్నాము. 180 కోట్లు అయింది. కంట్రాక్టర్లు తినేదితింటున్నారు. దానిని ఆపలేరు. సిమెంటు ధరను రామకృష్ణారావుగారు ఎక్కువచేశారు—దానిని ఆపలేము. ఆపగలిగిందేమంటే—యన్.జి.ఓ.ల జీతాలు పెంచకుండా చూడడము, పనిచేసే కార్మికుల జీతాలు, N.G.O ల జీతాలు

తొక్కిపెట్టడమే — వారిని గుంజి కంట్రాక్టర్సుకు లాభాలు కట్టిపెట్టడానికి తయారు అవుతున్నారు. అవన్ని ఆపలేరుగాని 10 కోట్ల రూపాయిలు అవుతా యంటారు అవుతుందనుకుంటాము అంతకాదని నా వుద్దేశము. Even conceeding that యీరోజున సవ్యంగా పనిచేయాలంటే, వారు పూర్తి విశ్వాసముతో ఏవిధమైన చలనంలేకుండా మనస్ఫూర్తిగా హృదయం విప్పి ఒళ్ళువంచి పనిచేయాలంటే కనీసము వారికి యివ్వవలసిన జీతం యివ్వాలి. మదరాసు న్యాయము దీనికి వర్తిస్తుందా లేదా అని అడుగుతున్నాను. మదరాసులో గాని మైసూరులోగాని కేంద్ర ప్రభుత్వము ఎంత కరువుభత్యము యిస్తున్నారో అంత కరువుభత్యము యీ రోజున యివ్వడం జరుగుతుంది. మదరాసు రాష్ట్రము ఎలా యివ్వగలుగుతుంది, వారికి ఆదాయం వస్తుంది. వనరులు వున్నాయి—అంతేగాదు అక్కడ వున్న మంత్రివర్గం గుర్తించింది. యన్.జి.ఒలు సంతృప్తికరంగా వున్నప్పుడు, వుద్యోగస్తులు సంతృప్తికరంగా వున్నప్పుడు పని సక్రమంగా జరుగుంతుది లేకపోతే మూడులక్షల 25 వేలమంది, కాదు యింకొక లక్షమందిని కలిపినప్పటికి. డబ్బు ఖర్చు అవుతుందితప్ప పని జరగదు—efficiency రావాలంటే, administration బాగుండాలంటే జీతాలు పెంచితేతప్ప, వారిని సంతృప్తిపరిస్తే తప్ప జరుగదు. కొండమీది కోతిని అడగడంలేదు. ఎక్కడాలేని విషయాలగురించి అడగడంలేదు మనకున్న చిన్నరాష్ట్రాలు యిచ్చినప్పుడు మన ముఖ్యమంత్రిగారు ఎందుకు యివ్వకుండా వున్నారు. ఎందుకు rigid గా వున్నారో అర్థము కావడంలేదు. 1957, లో చెప్పారు— బ్రహ్మానందరెడ్డిగారు Pay Commission వేశారు. ధరలు పెరుగవని వ్రాశారు. ఎంత విపరీతంగా పెరిగిపోయాయి పెరిగిన తరువాత మార్గము ఆలోచించాలి Central Pay Committee Report ను తప్పకుండా ఆమోదించాలని ప్రత్యేకంగా యీ విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను. Central Government వారు కొన్ని వందలకోట్లు వారి కోసము ఖర్చులు పెట్టుకుంటున్నారు. ఆ డబ్బు మనదే. మన పన్నులు పోతున్నాయి— పరోక్షంగా వేసే పన్నులు పోతున్నాయి. ఇక్కడ మీరు ఎందువల్ల చేయలేదు. ఇంత చేశాము, యింత అయిందని మనము అడిగితే బాగుంటుంది, కాని అలా కాకుండా జీతాలు ఎక్కువ అడుగుతున్నారు, ఎట్లా యిస్తామనే సమస్య సక్రమంగా లేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకవస్తున్నాను. అది ఆలోచించే పద్ధతికూడా కాదు. జీతాల విషయంలో ఆలోచించే పద్ధతికూడా అది కాదు. ప్రాజెక్టుల ఖర్చు, ప్రభుత్వం ఖర్చు, జీతాల ఖర్చు అన్ని కలుపుకుంటేనే ఖర్చు అనేది వుంటుంది. అలా కాకుండా సెక్రటరీ గార్కి రు 800 నుంచి 500 రూ.లకు తగ్గించి, అంగురాజుకు 150 రూ లు యిచ్చి పని చేయమంటే పని జరుగుతుందా? వాళ్లు పని చేయ గలుగుతారా? ఇంటిలోనుండి casual leave పంపించి నిదురపోవచ్చును. Administration efficient గా జరగాలంటే, వారి దగ్గరనుండి పూర్తిగా పని రాబట్టాలంటే, న్యాయం చేయాలన్నా యితరులు యిస్తున్నటువంటి జీతాలు యివ్వాలి.

(Sri B. V. Sivaiah in the Chair)

కేంద్ర ప్రభుత్వం అన్నిచోట్ల ఒకేరకంగా యిస్తున్నదా? అన్న ప్రశ్న వస్తుంది. ఇప్పుడు అన్నిరాష్ట్రాలు యిస్తూండగా మన రాష్ట్రంలో యింకెందుకు విరాక

రిస్తున్నారో నాకు బోధపడడం లేదు. బ్రహ్మానందరెడ్డిగారు యిప్పుడు అనేక విషయాలలో రీజనబుల్ గా వుంటున్నారని వెనకాల వున్న సభ్యులు చెప్పారు. నేనుకూడా నిజమే అనుకున్నాను ఇప్పుడు దీనికి అంగీకరించితే రీజనబుల్ గా వున్నాడని యీ విషయం వరకు చెప్పడానికి వీలుగా వుంటుంది ఈ విషయం వారు మరల ఆలోచించి అంగీకరించాలని కోరుతున్నాను వాళ్లు విరోధంతో చేసినది కాదు వారి వుపన్యాసాలను నేను విన్నాను. ఒక్క పొల్లుమాట లేకుండా అతి జాగ్రత్తగా ప్రభుత్వం వలుందాతనాన్ని కాపాడుతూ, State administration అంతా అక్కడకూర్చుని వాళ్ళంతా కూడా యిది చేశారు బ్రహ్మానందరెడ్డిగారు వచ్చి సలహాలు యిస్తారు, వుపన్యాసం యిస్తారని శ్రీకాకుళందగ్గరనుండి వచ్చి కూర్చున్నారు. బ్రహ్మానందరెడ్డిగారు యెందువల్ల రాలేదో వాళ్ళెవరూ అర్థం చేసుకోలేక పోయారు మిమ్ములను కోరేదేమంటే ప్రతిపక్షాలన్నింటి తరఫున బయటవున్న ప్రజలందరి తరఫున యీ సమస్య సవ్యంగా పరిష్కరించమని ఇది అందరూ హర్షించి అంగీకరిస్తారని నేను చెప్పగలను. పూర్వం సంజీవరెడ్డిగారు ఒక రూపాయి పెంచమంటే యే ప్రాజెక్టు ఆపమంటారని అడిగారు. ఖమ్మంలో హైస్కూలు ఆపమంటారా? కృష్ణాబారేజ్ ఆపమంటారా అని అన్నారు ఏది కట్టినా అందులో లేబరు వుందని గుర్తిస్తే వారు అలా అడగరు. అందుచేత ప్రభుత్వం వలుందాతనాన్ని పెంచుకుని వారి కోర్కెలను మన్నించాలని విజ్ఞప్తిచేస్తున్నాను. చలపతిరావుగారు గాబరాపడినట్లుంది. Election ల వల్లంటు కాదు రికమండేషన్ ద్వారా వచ్చినవారు, యితర రకాలుగా వచ్చిన వుద్యోగస్తులు నాకు తెలుసు. అంతమాత్రాన గాబరాపడవలసిన పనిలేదు మేము అలా ఆలోచించనే లేదు. యధార్థ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని వారు చేయాలి. వారే చేయలేక పోతే ప్రక్కనున్న industries, factories లలో జీతాలు పెంచమని వారు యెట్లా అడగగలరు. ధరల పెరుగుదలను అనుసరించి కరువుభత్యం పెంచాలని మీరు చెప్పగలరు? అలాగే యివ్వండి వారు మిగిలినవారికి మార్గదర్శకులు కావాలి. లక్ష్మణదాసుగారు సోషలిజాన్ని గురించి అనవసరంగా మాట్లాడారు పాపం. ఆ సోషలిజం వారి బుర్రలో వున్నదన్న భావమన్నా యితరులకు కలుగుతుందా? కార్మికులకు జీతాలు పెంచడానికి నిరాకరించి, ప్రభుత్వోద్యోగుల జీతాలు యితరులతో సమానంగా యివ్వడానికి నిరాకరించి మనం సోషలిజం, సోషలిజం అంటే మోసపోయే రోజులు గతించాయని జ్ఞాపకం చేయవలసి వుంటుంది. వాళ్ళను మరల తీవ్రమైన కార్యక్రమాలు చేయనీయకుండా ముఖ్యమంత్రిగారు ఢిల్లీవెళ్లే లోపునో వచ్చిన తరువాతనో వాళ్ళ న్యాయమైన సహజమైన కోర్కెలను తీర్చి సంతృప్తి పరుస్తారని, వారిచేత యెక్కువ పని చేయించి మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతారని అనుకుంటున్నాను. వాళ్ళ మెమొరాండంలో ఖచ్చితముగా వ్రాశారు. దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకు పోవడానికి యివన్నీ చేయాలని మీరు దానిని గుర్తించి అంగీకరించాలని మనవి చేస్తున్నాను. లేకపోతే వాళ్ళలో తీవ్రమైన అసంతృప్తి వుంది అగ్నిగుండం లాగా దాన్ని పగిలిపోకుండా చూచుకోవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉంది.

ఈ రోజున village officers ను గురించి చాలా మంది చెప్పారు. రాయలసీమలో అనేకమంది రాజీనామాలు యిచ్చినట్లుగా తెలుస్తోంది. సంఖ్యకు యెంతమంది వున్నారని కాకుండా న్యాయంగా పరిష్కరించాలి కలెక్టర్ల సంఖ్య తక్కువకాబట్టి 200 రూ లు పెంచామంటే ఎవరూ వినరు. రూ. 1500లు తీసుకునే కలెక్టర్లకు 200 రూ లు తక్కువ అవుతాయని పెంచిన యీ బ్రహ్మానందరెడ్డిగారు రూ. 10, 15, 17 తీసుకునేవారికి యింకో 4 రూ లు పెంచితే యేం పోతుంది. అందువల్ల వాళ్ళ grievences ప్రభుత్వంవారు ఆలోచించి పరిష్కరిస్తారని నేను ఆశిస్తున్నాను.

అధ్యక్షా ముఖ్యమైన విషయం D. I. Rules గురించి ఈ Rules క్రింద ఇండియాను యేరకంగా కాపాడారు ఈ D. I. Rules అలాగే వున్నాయి. పాకిస్థాన్, చైనాలు ఇండియాలోనికి వచ్చాయి వాళ్లుకూడా యీ D I Rules క్రిందకు వచ్చారే. Black market చేసేవారిని పట్టుకుని యీ D. I Rules క్రిందకు తీసుకురారు. ఏ మంత్రో రికమెండేషన్ చేస్తే వాళ్ళను వదలివేస్తారు. చివరికి కార్మికులు, రైతులు వారి వారి కోర్కెలకొరకు తీవ్రంగా ఆందోళన చేస్తూంటే వాళ్ళకు వర్తిస్తున్నాయి యీ D I Rules అదనపు శిస్తుకు వ్యతిరేకంగా పోరాడిన అనేకమంది మీద యీ D I Rules పెట్టడం జరిగింది. కార్మికుల రైతుల పోరాటాలను అణచడానికి యీ D I. Rules బాగా పని చేస్తున్నాయి ఈ పద్ధతి తప్పకుండా మారాలని కోరుతున్నాను. దేశంలో తీవ్రమైన పరిస్థితులు వస్తే యెదుర్కోవడానికి యితర మార్గాలనేకం ప్రభుత్వానికి వున్నాయి. ఈ రోజులలో D. I Rules వుండడానికి ఆస్కారం లేదని నేను ఘంటాపథంగా చెప్పుతున్నాను పరిస్థితులు కూడా యెక్కడా కనపడడం లేదు. రెండు సంవత్సరాల క్రింద వచ్చిన యీ D I Rules రద్దుచేయవలసిన అవసరంవుంది. మా చేతుల్లో యేమీలేదని మీరనవచ్చు. ఇవి గందరగోళపరుస్తున్నాయని, ప్రభుత్వానికి అప్రతిష్ట యెందుకుతీసుకువస్తారని, మనకు కావలసినది మనుష్యులు, వారి చైతన్యం, త్యాగం అంతేగాని యీ D I Rules అనవసరమనీ కేంద్ర ప్రభుత్వానికి రికమెండ్ చేయండి భారతదేశం మొత్తంమీద 27,000 మందిని యీ D I. Rules క్రింద అరెస్టుచేశారు. మన ఆంధ్రదేశంలో కూడా కనీసం ఐదారు వందలమైన యీ rules క్రింద కేసులు పెట్టబడినవి. ఈ D.I. Rules యీవిధంగానే వుపయోగపడుతున్నాయేగాని, ప్రజల సమస్యలను పరిష్కరించుకోవడానికి, భారతదేశంయొక్క defence ను కాపాడుకోడానికి యివి వుపయోగపడడం లేదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను అనేకమంది డిటెన్యూలుగా వున్నారు. లెఫ్టు కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టులు అని పిలువబడే వారు యీనాటికి జైల్లో వున్నారు. వాళ్లందరిని విడుదలచేయవలసిన అవసరముంది. రాజకీయ భేదాభిప్రాయాలు పరిష్కరించుకోవలసిన మార్గం వీరందరిని జైల్లోవుంచి కాదు. సిద్ధాంతరీత్యా వాటిని పరిష్కరించుకొని విభేదాలు తేల్చుకోడానికి ఆస్కారం పద్ధతులు వుండాలిగాని తీసుకుపోయి జైల్లోవుంచితే యేవిధంగానూ సవ్యంగాలేదు. అందువల్ల డిటెన్యూల నందరిని విడుదల చేయవలసిన అవసరంవుంది. సుందరయ్యగారు తీవ్ర అస్వస్థగావున్న సంగతి

అందరికి తెలిసినవిషయమే. Blood కూడా vomit చేసుకున్నారు Operation undergo కావలసిన అవుసరంవుంది. ఇంత తీవ్రంగా అస్వస్థతగ వున్నవారిని జైల్లో వుంచడం యే విధంగానూ మంచిదికాదు. Medical grounds మీద వారిని తప్పకుండా విడుదలచేయాలని నేను మా పార్టీతరఫున మీకు హెచ్చరిక చేస్తున్నాను. వారిని విడుదలచేసి వారి యిష్టంవచ్చిన చోటికివెళ్లి treatment తీసుకోడానికి అన్ని అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను.

ఒక వారం రోజులనుండి విశాఖపట్టణంలో రిక్షాడ్రైవర్లు సమ్మెచేస్తున్నారు విశాఖపట్టణం Central Jail లో వారిని పడేసి లారీచార్జి చేసేపనేమిటి? పూర్వం మేము కడలూరు జైల్లో 1948-52 మధ్య వున్నపుడు మామీద యిట్లాగే లారీచార్జి చేశారు. నాకుకూడా కొన్ని దెబ్బలుతగిలాయి. రిక్షా యజమానులకో మరెవరికో సహాయంచేయడానికి యీ పోలీసువారు చేసేపని యెప్పుడూ యిలాగే వుంటుంది జైల్లో పడేసిన తరువాత వాళ్లమీద లారీచార్జేమిటి? ఎందువల్ల చేస్తున్నారు? అలాంటి Superintendent ను వెంటనే transfer చేసి అక్కడ వెంటనే విచారణచేయించాలని కోరుతున్నాను. అధికార్లతో చెపితే ఏమీజరగలేదని వ్రాస్తాడు ఈ మధ్య Warangal Jail లో మనుష్యులు చచ్చినా చావలేదని రిపోర్టు వ్రాసి పంపించాడు. అక్కడ వున్న Superintendents అల్లాంటివి అనేకం పంపిస్తూ వుంటారు జైల్లో మనుషులను చంపినందుకు అతనికి ప్రమోషన్‌కూడా యిచ్చి పంపించాలి. దయయుంచి అలాంటి వారు పంపించిన రిపోర్టులను మాముందు వుంచవద్దు న్యాయమైన రిపోర్టులను వ్రాసి వారిని పంపించాల్సిన అవుసరంవుంది మొట్టమొదట ఆ Superintendent ను అక్కడినుంచి transfer చేయవలసిన అవుసరంవుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజులో ప్రతిదానికీ డబ్బు యెక్కడినుంచి వస్తుందని యెక్కడినుంచి తీసుకువస్తామని చెపుతున్నారు. ఈ రోజున నేను అడుగుతున్నాను. మీరు అసలు వేసినటువంటి పన్నులు అన్నీ సక్రమంగా వసూలు చేస్తున్నారా? పెద్దపెద్ద పరిశ్రమలను నడుపుతున్నటువంటి కొంతమంది పారిశ్రామిక వేత్తలు కట్టవలసిన Sales tax బకాయిలు ఎన్నో లక్షలు వున్నాయి. మీరు యింకా పన్నులువేస్తే సినిమా చూసేందుకు, పొలం దున్నుకునేందుకు, electricity ఉపయోగించి పంటలు పండించేందుకు పన్నులు వేస్తారు. మన మంత్రిగారు చెప్పినట్లుగా 13 కోట్ల రూపాయలు యిప్పుడు బకాయీలు వున్నాయి. ఆ బకాయిలను సామాన్య రైతు పెట్టడంలేదు. బాగా కలిగినటువంటివాళ్ళు పెద్దపెద్ద పారిశ్రామిక వేత్తలు టాటా, బిర్లాలలాంటి వాళ్ళు యిప్పుడు బకాయిలు పెడుతున్నారు అని చెప్పి మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. దానికి ఉదాహరణగా భజరంగ జూట్ మిల్లువారు రు 937 వేలు బాకీవున్నారు అనిచ్ఛన్‌ప్రెస యింజెంట్రాస్ రు. 206 వేలు బాకీవున్నారు. Hindu Merchantile Corporation వారు 2 లక్షల చిల్లర బాకీవున్నారు. Tungabhadra Industries 8.42 వేలు బాకీవున్నారు కృష్ణాలాల్ అండ్ ఆయిల్సు 1 44 వేలు, A. I. C. W. C C. 1 27 వేలు, M. S K. Mills 98 వేలు, హీరాచంద్ పురన్‌చంద్ 3.98 వేలు, బర్మాషెల్ 653 వేలు, సిమ్మెంట్ మార్కెటింగ్ కంపెనీ 494 వేలు, Voltas 96 వేలు, భీమసేన్ ఖాన్‌గిరి 112

వేలు బాకీవున్నారు ఈ రకంగా వాళ్ళు దరు Sales tax బకాయిలు పెడు తున్నారు ఎందువల్ల బకాయిలు పెడుతున్నారు, ఎందువల్ల చాళ్ళదగ్గరనుంచి sales-tax బకాయీలు వసూలు చేయలేకపోతున్నారు ఈ Sales-tax విషయంలో చూసుకుంటే 5 వేల పైచిలుకు లక్షలలోవున్న సంఖ్య చూసుకుంటే 1 540 మంది 8 కోట్ల 80 లక్షల రూపాయలు Sales tax బకాయీలు వున్నారు. వాటిని ఎందువల్ల వసూలు చేయలేకపోతున్నారు విపరీతంగా పెంచుతున్నారేి? దానికి మార్గంగా sales-tax స్వరూపమే మార్చాలని చెప్పాం. ఈ రోజున అది ఒక out-dated చట్టంగా తయారయింది దీన్ని పూర్తిగా మార్చేముందు కొంత turn-over యే 58 వేలో ఒక లక్ష వరకో పెట్టి compute చేయవలసిన అవసరం కల్పించి దాన్ని మార్చకపోయినట్లయితే ఈ రోజున బకాయిలు అన్నీ వసూలుచేయడంవల్ల కాకుండా పోతుంది. పట్టణాలలో వున్నట వంటి Sales-tax officers పట్టుకొని ఎంతెంత కాపేస్తున్నారో అనుభవం వున్నటువంటి ప్రతి వారికి తెలిసివుంటుంది అందువల్ల నేను ప్రత్యేకంగా విజ్ఞప్తిచేసేది ఏమిటి అంటే ఈ బకాయిలు చాలా ఎక్కువగా వుంటున్నాయి కనక వాటి అన్నింటిని పూర్తిగా వసూలు చేయడానికి గట్టిగా ప్రయత్నించాలి. బర్మాషెల్, తుంగభద్రా ఇండస్ట్రీకు చాలా పలుకుబడి వుందని వాళ్ళ లేకపోతే మన మంత్రిపదవులు వుండవేమో, మనం యిక్కడ కూర్చుంటామో కూర్చోమో అనేటటువంటి అదురుతో, బెదురుతో మీరు ప్రవర్తించినట్లయితే మనకు ఎప్పుడూ నష్టాలు కలుగుతాయి వాళ్ళనుంచి వసూలు కావు ఈ బకాయిలు అన్నింటిని ఏ officer నో వేసి లెక్కలు తీయవలసిన అవసరం వుందని నేను మీ దృష్టికి తీసికొని వస్తున్నాను. Excise arrears గురించి చెప్పినట్లయితే మరీ యిదిగా వుంటుంది. 1362 వ ఫసలీ దగ్గరనుంచి భద్రుకా 6 59 వేలు బాకీవున్నాడు లింగాల శివయ్య 1363-64 ఫసలీ 1 85 వేలు, దుగ్గుపల్లి నరసయ్య 72 వేలు, యిటాలియా 1360 ఫసలీలో 45 వేలు, 1361 ఫసలీలో 2 64 వేలు బాకీవున్నారు. యివన్నీకూడా చాలా తీవ్రంగా వుండిపోతున్నాయి అందువల్ల యివన్నీ చూసి నప్పుడు ఒక విషయం స్పష్టంగా తెలుస్తోంది ఈ Excise Department లో లక్షలమీద వున్నటువంటివారి సంఖ్య చూసినట్లయితే 30, 27 మందినుంచి లక్షలు పైచిలుకు బాకీలువున్నటువంటివారు వున్నారు. 37 మందే వున్నారు. మీ పోలీసు వాళ్ళను మొన్న మీటింగు అవుతుంటే చుట్టూర పెట్టారు. కాని వాళ్ళందరిని పంపినట్లయితే ఒక రోజులో బకాయిలు అన్నీ వసూలు చేస్తారు దమ్ములు వుంటే పంపించండి. మామూలుగా శాంతియుతంగా Meetingలు జరుపుకొంటుంటే అక్కడకు పోలీసు వాళ్ళను పంపుతారు కాని traffic ను control చేయడానికి పోలీసులను లేకుండా చేస్తున్నారు యీ విధంగా పన్నులు ఎగవేసే వాళ్ళను పట్టుకోడానికి ఒక్క పోలీసు వాడుపోడు వాళ్ళకు ఎవరూ దొరక్కుండా పోతారు. మంత్రిగారికి కూడా వాళ్ళ దగ్గరనుంచి వసూలు చేయడానికి శ్రద్ధ మాత్రం లేకుండాపుంది. కాబట్టి నేను చెప్పేది ఏమిటి అంటే ఈ excise dues అన్నింటిని కచ్చితంగా వసూలు చేయాలి. అంతే కాదు గవర్నరుగారి ప్రసంగంలో యింకా యెరకంగా డబ్బు వసూలు చెయ్యాలనే ఉద్దేశాన్ని వ్యక్తంచేశారంటే Lift irrigation కావాలన్నారు, Lift irrigation కు

electricity charges చాలా ఎక్కువ మహావస్తే 2 నెలలకు సరిపోయే నీళ్ళు వస్తాయి దానిమీద ఎకరానికి దాదాపు 60 రూపాయలు వేయబోతున్నారని కొందరు అంటున్నారు. దాని మీద పన్నులు వేయబోతున్నారనే విషయం కచ్చితంగా తెలుస్తోంది. గోదావరి బారేజ్‌కు సంవత్సరానికి 11 నెలలు నీళ్ళు యిచ్చే దానికి వున్నటువంటి పన్ను కంటే 2 నెలలు నీళ్ళు యిచ్చే దానిమీద ఎక్కువ పన్ను వేయడం ఏమి న్యాయంగా వుంటుందో ఒకసారి ఆలోచించి అటువంటి పనులు మీరు చేయకుండా వుండాలని మాత్రం హెచ్చరికచేస్తున్నాను. పన్నులు వేసే ముందు ఒక విషయం ఆలోచించాలి Mining Corporation వుంది. వెంగళరావుగారు మాట్లాడుతారనుకొన్నాను, కాని మాట్లాడలేదు. దీనిలో ఒక రకంగా కుంభకోణం జరుగుతోంది అంటే ఆశ్చర్యంలేదు. 2 సంవత్సరాల క్రితం Estimates Committee ఒక రిపోర్టు తయారుచేసింది. దీనివల్ల కొన్ని లక్షల రూపాయలు నష్టం వస్తోంది. Unitage pay చేయనవసరము లేకపోయినా pay చేస్తున్నారు Committee కి సరిగ్గా అన్ని లెక్కలు యివ్వమని అడిగినటువంటి ఒక లెటరు యివ్వమంటే యివ్వ నిరాకరించారు. ఎంతో నష్టం వస్తోంది director ను transfer చేయండి అని చెప్పి 2 సంవత్సరాలు అయినప్పటికి ఆయన్ను transfer చేయకుండా అక్కడే కూర్చోపెట్టారు పోనీ కూర్చోపెడితే కూర్చోపెట్టారు. దానివల్ల ఏమి జరుగుతోంది పూర్వం 2 లక్షలు రూపాయలు 4 లక్షలు రూపాయలు వున్నదని ఈ రోజున 8 లక్షల రూపాయల వరకు మళ్ళ దాన్ని క్రొత్త contract యిస్తున్నారు ప్రభుత్వానికి నేను warning యిస్తున్నాను ఆ విధంగా ప్రభుత్వం ప్రజలయొక్క డబ్బు దోచి ఏ ఒక్కరికో యిద్దరికో పెడుతుంటే సహించడం ఏమి న్యాయం అనే విషయం అడుగుతున్నాను. కనుక ఈ Mining corporation విషయంలో ప్రత్యేకంగా ఒక committee ని వేసి జరిగినటువంటి కుంభకోణం అంతా బయటి expose చేయవలసిన అవసరం వుంది, చెన్నారెడ్డిగారు మా Committee లో యింకా ముఖ్యులైన వారందరిని పిలిపించి చెప్పారు. దానివల్ల యింకా కొన్ని విషయాలు బయటపడ్డాయి. బయట నాలుగు అణాలు unitage వున్నచోట అర్థ రూపాయి యిచ్చారు Public Accounts Committee అడిగిన దానివల్ల 4 రూపాయలు చిల్లర టన్నుకు యివ్వవలసి వుంటే 8 రూపాయలుకు క్రొత్త contract యిచ్చారు పూర్వంవు contractor కు అయితే యిచ్చారో యిప్పుడు కూడా దీన్ని తీసుకుపోయి వాడికే కట్టబెట్టారు. యిది ఏమి న్యాయం అని అడుగుతున్నాను. ప్రభుత్వ విధానాలను జాగ్రత్తగా నడుపుతున్నాం అంటున్నారు అది చేస్తున్నాం యిది చేస్తున్నాం అంటున్నారు కాని మీ దృష్టికి తీసికొచ్చిన విషయాలను కూడా పరిష్కరించడానికి నిరాకరిస్తున్నారు. వెంగళరావుగారు కూడా అనేక తడవలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. అయినప్పటికి యిన్ని సంవత్సరాలనుంచి పరిష్కారం చేయకపోవడమే గాక ఆ Managing Director ను యింకా అక్కడే కూర్చోపెట్టారు. దానివల్ల ఏమి జరుగుతోంది? జగ్గయ్యపేటలో సిమ్మెంటు factory కట్టబోతున్నారు. అక్కడ ఒక సైటు ఉంది. దానివరకు రైల్వే లైను వస్తుంది. దాని ప్రక్క నే వున్నటువంటి వాళ్ళు కూడ అంగీకరించిన site ఒకటి ఉంది, అక్కడ factory కట్టవలసిందిపోయి దాదాపు ఒక్క

మైలు ముందుకు పోయి అక్కడ చదునుగా వుందని పలుకుబడిలేని, ఒక్క ఒక్కటి రెండు ఎకరాలు వున్నటువంటి రైతుల పొలాలన్నీ తీసికోడానికి proposals పెట్టారు ఆ విషయం పై బ్రహ్మానందరెడ్డి గారు ఒక లెటరు వ్రాశారు. అక్కడ ఎత్తు పల్లాలు వున్నాయనుట దాన్ని చదును చేయడానికి చాలా యిబ్బంది కలుగుతుందట అందువల్ల చేశారు అని వ్రాశారు. ఆ రాయి ఎంత చదునుగా వుంటుంది అంటే ఒక పెద్ద రాయి తీసికొని పడవేస్తే అది చదును అయిపోతుంది అంతేకాదు దాని ప్రక్కనే ఒక కొండ వుంది. దాని క్రింద లోయలో కొంతమంది పలుకుబడి గలవారి భూములు వున్నాయి. వాటిని తీసికోలేదు. ఏమీలేనటువంటి దౌర్భాగ్యులుగా వున్నటువంటి వ్యవసాయ కూలీల, ఒకటి రెండు ఎకరాలు గల చిన్న రైతుల భూములను తీసికోడానికి ప్రయత్నం చేస్తున్నారు దాదాపు ఒక మైలు పొడుగున రైల్వే లైను వేస్తే ఎంత అవుతుందో తెలియదు గాని కొన్ని లక్షల రూపాయలు అవుతుంది గాని తక్కువ మాత్రం కాదు. ఎందువల్ల ప్రభుత్వం దీన్ని ఆలోచించదు ? ముఖ్యమంత్రిగారికి, చెన్నారెడ్డి గారికి ఈ చిన్న విషయాలను ఆలోచించడానికి time వుంటుందా ! ఏదో కొద్దో గొప్పో డబ్బుతిన్నా భారత దేశంలోనే, ఆంధ్ర దేశంలోనే వుంటుంది ఏదో కొంత మంది భాగ్యవంతులు అవుతారు తరువాత మీ ప్రక్కకు వస్తారు. election కు మీకు డబ్బు యిస్తారు అందువల్ల దాని విషయం తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం వుంది. దాన్ని వెంటనే పరిష్కారము చేయడమేకాదు తగు చర్యలు తీసికోవలసిన అవసరం వుందనికూడా మీదృష్టికి తీసుకువస్తున్నాను. తరువాత consultative committees ని గురించి మన చలపతిరావు గారు చెప్పారు. ఈ consultative committee లో చాలా లోపాలు వున్నాయి. ఆ committee లో నేనూ ఉన్నాను Planning Department sub-committee గా ఒక industrial consultative committee వుంది. దానికి మన ముఖ్యమంత్రి గారు chairman గా వున్నారు. అది యింతవరకు meet కాలేదు ముందుకూడా కాదని అందరికీ తెలిసిందే. అసలు యీ consultative committees ను regular గా function చేయించడం జరుగుతున్నదా? అసలు ఏమి జరుగుతున్నదో; మీరేమైనా చూడడానికి పూనుకొన్నారా? నామకహా వేశారు కేంద్రము వేయమని అన్నారు. వేశారు. కాని దీనికి ఒక constitution గాని, rules గాని rhime గాని ఏమీ లేదు. మంత్రి గారికి దయవస్తే పిలుస్తారు. అప్పుడేమైనా సభ్యులు హాజరు అవుతారు. వారికి తోచింది చెప్పుతారు. అది వింటే వింటారు, పోతే పోతారు. అందువల్ల ఈ consultative committees కూడా effective గా పని చేయడంలేదు. నిరుపయోగం ఉంటున్నాయంటే, ఆశ్చర్యపడవలసిన అవసరం లేదు. ఈ రోజున ఉండేటటువంటి మన ఆర్థిక విధానంలో, మన ఆర్థిక వనరులు చేసుకోవాలి అన్నట్లయితే పన్నులు వేయడం అంటారు. దాంట్లో అప్పుడే saturation point reach అయింది. రైతాంగం మీద పన్నులు వేయడంలో గాని, sales-tax వేయడంలో గాని, మరే పన్ను ఆయినా తీసుకోండి. Compared to any other State, you find we have reached the saturation point. అదనంగా పన్నులు వేసి, షాకుగుర్తు 75 కోట్లలో ఎంతో నాల్గవ ప్రణాళికలో

పన్నులు ద్వారా వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు ఇదివరలో మూడవ పంచవర్ష ప్రణాళిక వచ్చినప్పుడు elections గనుక పన్నులు వేస్తే ఏమవుతుందో వేయము అని చెప్పారట. బహుశా, యీ తడవకూడా elections వస్తున్నాయి కాబట్టి యీ సమయంలోకూడా పన్నులు వేస్తారో వేయరో మరొక విషయంగాని, గవర్నరుగారి Address లో మాత్రం propose చేసినారు. నాల్గవ ప్రణాళికలో 75 కోట్లవరకు సుమారు పన్నులు వేయబోతున్నారని తెలుస్తున్నది ఎక్కడ వేయబోతున్నారో, ఎవరి మీద వేయబోతున్నారో ఆ విషయం తీవ్రంగా ఆలోచించాలి. అంతేకాకుండా ఈ రోజున Land Revenue system కూడా చాలా out-dated గా, చాలా పురాతనంగా ఉన్నది దీనిని ఆపుచేయవలసిన అవసరం ఉన్నది. సెంటు ఉన్నా, కుంట ఉన్నా, చల్లపల్లి రాజాగారు ఎంత చెల్లిస్తారో, అంతే వారుకూడా చెల్లించవలసిన పరిస్థితి ఉన్నది. అది చెల్లించిన తరువాత, అతనికి మిగులుతుందా లేదా అనే ఆలోచన కూడా లేకుండా ఇది ప్రవేశ పెట్టినాము. దీనిని మార్పు చేయవలసిన అవసరం ఉన్నది, Progressive system క్రింద దీనిని తీవ్రంగా మార్పు చేయవలసిన అవసరం ఉన్నది నిన్ననో మొన్ననో ఒక మిత్రుడు చెప్పాడు Grape gardens వస్తున్నాయి, దానిమీద పన్నులు వేయండని. grape gardens మీద వేస్తే, గవర్నమెంటు ప్రకటించిన లెక్కల ప్రకారం, ప్రభుత్వము statement తీసుకొని చెప్పుతున్నాను, సుమారు 5 కోట్లు రూపాయలవరకు మనకు రావడానికి వీలున్నదని చెప్పుతున్నాను. అవి ఎన్ని ఉన్నాయో ఏమి ఉన్నదో నాకుమాత్రం తెలియదుగాని, నాకు తెలిసినంతవరకు వెయ్యి ఎకరాల పైచిల్లర. అప్పుడే ఈ రోజున production లోకి వచ్చాయని తెలుస్తున్నది

శ్రీ పి వి. నరసింహారావు —వెయ్యి ఎకరాలవరకు రాలేదండి. వేసినవే వెయ్యి ఎకరాలవరకు అవి approach అవుతున్నాయి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు —కాదండి. వేసినవి 1500 ఎకరాలో ఎంతో ఉన్నాయి, ఈ వెయ్యి ఎకరాలు మాత్రం production లోకి వచ్చినాయి. చిత్తూరు జిల్లాలో కూడా వస్తున్నాయి వేలకువేలు ఆదాయం వచ్చేటటువంటి sources ను ముట్టకుండా, వీటిమీద మాత్రం వేయడం ఏరకంగా న్యాయంగా ఉన్నదో ఆలోచించవలసిన అవసరం ఉన్నది

చిట్టచివరకు, ముఖ్యంగా Banks nationlisation చేయాలని అనేక తడవలు చెప్పుతున్నాము. కాంగ్రెస్ కూడా అనేక తడవలు ఆ తీర్మానంచేసింది, నిన్నగాక మొన్ననే చెన్నారెడ్డిగారు బ్రహ్మాండమైన ఉపన్యాసం చేశారు. Non-commital గా వారి తరఫుకు, తీరుకు అనుకూలంగానే చెప్పారు. వారు ఏ విధంగానైన చెప్పగలరు కాబట్టి ఆవిధంగా చెప్పారు. కాని కేసుకు pleader గాకపోయినా, pleader పెట్టాతీసుకొని వాదించారు. Case అంతా. అసలు యీ banks గనుక nationalise చేయకపోయినట్లయితే, యీ రోజున భారతదేశం మొత్తంమీద చూచినట్లయితే 300 పైచిలుకు కోట్లు ఈ రోజు ఆహార పదార్థాలకోసం అప్పు ఇస్తున్నారు, ఇంకొక విధంగా 150 కోట్లు తీసుకొంటూ, మొత్తం 450 కోట్లు రూపాయలు ఆహార పదార్థాల

మీద పెడుతున్నారు, అప్పుక్రింద పెడుతున్నారు. ఆహార పదార్థాలను పోనీ మీరే వ్యాపారం చేయండయ్యా అంటె దానికి ఏమి చెప్పుతున్నారు? డబ్బు ఎక్కడనుంచి వస్తుందని చెప్పుతున్నారు. ఇప్పుడు private వాళ్ళకు ఎక్కడనుంచి వస్తుంది? ఈ banks లో నుంచి తీసుకొంటున్నారు. తాకట్టు పెడతారు, అమ్ముతారు, తీసుకొంటారు, పెడతారు, దమ్మిడీ చేతిలో లేకుండా వ్యాపారం చేస్తారు ఎందుకు? Banks వాళ్ళ చేతులలో ఉన్నాయని ఆ banks మన చేతులలో వచ్చేటట్లయితే మొత్తం దీనిని control చేయగలుగుతాము. అసలు దీనిమీద వచ్చేటటువంటి పెట్టుబడి, అదంత కూడా మన projects మీద, పరిశ్రమలమీద పెట్టకోడానికి అవకాశం ఉన్నది. Banks nationalise చేయడానికి తీర్మానం రాబోతున్నది దానిమీద వివరాలు చాలా ఇవ్వబోతున్నాము ముఖ్యంగా ఆంధ్రదేశములో పరిశ్రమలకు ఈ Banks ద్వారా పెట్టింది చాలా తక్కువ మద్రాసు, బెంగాలు, మహారాష్ట్ర, వీటితో పోల్చిచూస్తే, ఇక్కడ ఈ banks ద్వారా పరిశ్రమలలో పెట్టినటువంటిది చాలా తక్కువ. ముఖ్యంగా వ్యవసాయానికి ఇచ్చిన అప్పు చాలా తక్కువగా కన్పడుతుంది. 1 2, 1.3 ఉండటటువంటి పరిస్థితిలో ఉన్నదని చెప్పగలను అందువల్ల ఈ రకంగా చూచినట్లయితే ఇక మన planning సక్రమంగా అమలు జరగాలంటే, మనము ముందుకు పోవాలంటే Banks nationalise చేయడం తప్ప ఇంకొక మార్గం ఏమీలేదు.

(Mr. Deputy Speaker in the Chair)

ఇంక ఆంధ్రప్రదేశ్‌తో ఉండేటటువంటి sources ఇంకెక్కడ కూడా కన్పడడంలేదు. అందువల్ల Banks ను nationalise చేయడానికి తప్పకుండా పూనుకోనవలెనని, దీనిని అంగీకరించి recommend చేసి పంపించాలి. అప్పుడే మన వ్యవస్థ, మన ఆర్థిక విధానము ముందుకు పోవడానికి వీలుంటుంది.

ఆఖరున ఒక విషయము. ఈ రోజున burning సమస్యగా N. G. Os' సమస్య ఉన్నది. దానిని మీరు అంగీకరించవలసిన అవసరంమాత్రం ఉంటుంది. దానిని అంగీకరించకపోయినట్లయితే మళ్ళీ వాళ్ళు వీధులలోకి వచ్చి అసలు ప్రభుత్వము స్తంభించి పోయేటటువంటి పరిస్థితులు వస్తాయి. అంతా కూడా దానికి సామభూతి సహకారము చేస్తారు. అందువల్లనే మీకు హెచ్చరిక ఇస్తున్నాను. ఈ గవర్నరుగారి ఉపన్యాసములో ఉన్నటువంటివన్నీ కూడా జాగ్రత్తగా పరిశీలించినాను ఈ తీర్మానం ప్రవేశపెడుతూ చలపతిరావుగారు, దానిని support చేస్తూ వెంగళరావుగారు ఇచ్చిన ఉపవ్యాసాలను కూడా విన్నాను. వారు అభినందిస్తూ చెప్పిన 1, 2 మాటలు తప్ప, తక్కినదంతా సానుభూతిదృష్టితోనే చెప్పారు. ప్రతివారు కూడా విమర్శిస్తూనే మాట్లాడినారని తెలుస్తున్నది. అందువల్ల ప్రస్తుతం ప్రభుత్వము అవలంబిస్తున్న basic విధానము, ఆహార పదార్థాల విషయంలో గాని, వస్తువుల విషయంలో గాని, N. G. Os విషయంలో గాని, వ్యవసాయ కూలీల విషయంలోగాని తీవ్రంగా మార్పు చేయాలి. మార్పు చేయకపోయినట్లయితే పరిస్థితులు చాలా తీవ్రతరం అవుతాయని చెప్పదలచి, [illegible] అందరిని కూడా విడుదల చేయాలని [illegible]న్నాను.

శ్రీ ఎస్. జగన్నాథం :—అధ్యక్షా, గవర్నరుగారి అడ్రసులో ఈనాడు ఏదో ప్రభుత్వము ఘన విజయాలను సాధించిందని అందులో పేర్కొన్నారు. ఇది ఎట్లున్నదంటె, ఒక నాటకము ప్రదర్శన చేస్తూ actors ఈ నాటకము మహా గొప్పగా ఉన్నదని ఒక Publicity Officer ను పెట్టుకొంటె ఏ విధంగా ఉంటుందో, అదే విధంగానే ఈ విధంగా ఘన విజయాలను సాధించినామని గవర్నరుగారు చెప్పినారు. సరే నిజంగా ఘనవిజయాలను సాధించినారా అంటె, ఈ పేర్కొన్న ఘనవిజయాలు, ఏమంటె, ఉక్కు కర్మాగారము, రైల్వేమండలము, కొత్త రైల్వేమార్గము, రోడ్డు—రైలువంతెన, అని ఇవేవో కొన్ని చెప్పుకొన్నారు. ఇవి ప్రజలు సాధించినారా, ప్రభుత్వము సాధించిందా అంటే, అది చెప్పుకోదగిన విషయంమాత్రం కాదని మనవిచేస్తున్నాను. రోడ్డు-రైలువంతెన గురించి దానిని సాధించడానికి ప్రభుత్వము ఎంతవరకు పాటుపడినారో తెలియదు. నిజంగా అది ప్రభుత్వము సాధించిందా లేక రాజమండ్రి ప్రజలు సాధించారా అన్నట్లయితే, నిజంగా అది చెప్పుకోవడానికి చాలా సిగ్గుపడవలసియున్నదని మనవిచేస్తున్నాను. ఇది ఎంతవరకు వెళ్ళిందంటె రాఘులింగంగారు సత్యాగ్రహానికి పూనుకొంటె ప్రజలు గగ్గోలుపెట్టి రైలు ఆపే పరిస్థితి కల్పిస్తేనేగాని ప్రభుత్వము కన్నుతెరవలేదు. ఈ రోడ్డు మేము sanction చేశామని చెప్పుకొనేవరకు వచ్చింది. అందుచేత ఈ ప్రభుత్వము ఏదో సాధించింది అంటె, అది ప్రభుత్వము సాధించలేదు ప్రజలే సాధించారు అని మనవిచేస్తున్నాను. తరువాత ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి చెప్పుకొంటూ వచ్చారు. ఇంకా major irrigation projects గురించి చెప్పారు. కాని ఈ గవర్నరుగారి అడ్రసులో శ్రీకాకుళం జిల్లాకు సంబంధించినటువంటి వంశధార ప్రాజెక్టుగురించి ఎటువంటి ప్రస్తావనకూడా చేయలేదు. మొన్న Budget సమావేశములో Finance Minister గారు ఉపన్యాసము చేసినప్పుడుకూడా ఈ వంశధార ప్రాజెక్టుగురించి చెప్పలేదు. ఈనాడు ఈ ప్రసంగంలో కూడా ఇది ఉదహరించబడలేదని మనవి చేస్తున్నాను. ఈ వంశధార ప్రాజెక్టు విషయము గత నూరేళ్ళుగా ఉన్నది. ఎవరో మహానుభావుడు శంఖుస్థాపనకూడా చేశారు. కాని ఈనాటివరకు కూడా అది ఏలాంటి పరిస్థితిలో ఉన్నదీ తెలియకుండా ఉన్నది. మన ప్రభుత్వము ఘన విజయాలను సాధించిందన్నారు. కాని ఈ వంశధార ప్రాజక్టు విషయం ఏమి చేసినారు. ముఖ్యంగా అక్కడ వర్షాలు లేకుండా ప్రజలు ఎంత బాధపడుతున్నారో ప్రభుత్వానికి తెలియనటువంటిదికాదు. నిజంగా వంశధార ప్రాజెక్టు వచ్చేటట్లయితే, ప్రస్తుతం అనుకొంటున్న విధంగా శ్రీకాకుళం backward ప్రాంతమని చెప్పుకోడానికి అవకాశం ఉండదని నేను మనవిచేస్తున్నాను. ఈ వంశధార ప్రాజెక్టు శ్రీకాకుళం జిల్లాలో ముఖ్యంగా 4 తాలూకాలకు, నరసన్నపేట, టెక్కలి, పాతపట్నం, సోంపేటలో కొంత భాగమువరకు, ఈ ప్రాంతాలకు పనికివస్తుంది. నిజంగా ప్రభుత్వము దీన్ని తీసుకోకపోయినట్లయితే, అది తీరని పరిణామాలకు దారితీస్తుందని నేను మనవిచేస్తున్నాను. ఎందుకంటె ప్రభుత్వానికి ఒక అలవాటు అయిపోయింది. ఎవరైనా ఆహుతి అయితే తప్ప కన్నుతెరవదు. అందుచేత గోదావరి నదిపైన వంతెన తీసుకురావడానికి ఎటువంటి పరిస్థితి కల్పించారో అటువంటి పరిస్థితే శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు గురించి కల్పింపో

వద్దు అని నేను ప్రభుత్వానికి ... శ్రీ ... గవర్నరుగా ఉన్నప్పుడు 1956-57 ప్రాంతంలో ... పూర్తి అయ్యేటికి వంశధార ప్రాజెక్టు పూర్తి అవుతుందని ... అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న సంజీవరెడ్డిగారు, ప్రకాశంగారు ... హామీ యిచ్చారు కాని యింతవరకు ఏమీ జరగలేదు ఈ ప్రాజెక్టు సమస్య ... పరిష్కారం కాలేదు దీని తుదినిర్ణయం ఒక సంవత్సరంలోగా చేయి పోతే శ్రీకాకుళం జిల్లాలో మీరు తీరని పరిణామాలకు గురిఅవుతారని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నాను ముఖ్యంగా సామాన్య ప్రజలకు ఉన్న వాస్తవ పరిస్థితులను గవర్నరుగారుగాని, ప్రభుత్వంగాని కొంచెమైనా ఆలోచించారా? అని అడుగుతున్నాను. సిమెంట్ ఫ్యాక్టరీస్ స్థాపించారు. కాని ఎక్కడచూచినా సిమెంట్ కొరతయే కానవస్తోంది. గవర్నమెంటు రేటు రు 9-80 అయితే బ్లాక్ మార్కెట్‌లో పదిహేను, పదహారు రూపాయలకు దొరుకుతోంది ఫెర్టిలైజరు ఫ్యాక్టరీస్ వున్నాయి, అక్కడ జరిగే ప్రొడక్షన్ అంతా ఎటుపోతుంది? నాలుగు ... రైతు ఎరువులకొరకు ... కో-ఆపరేటివ్ సొసైటీకి పోయినా సరుకు లేదని అంటున్నారు. అమ్మోనియా బస్తా గవర్నమెంటు రేటు రు. 39 అయితే బయట బజారులో రు 80, 90, 110 వరకు కూడా అమ్ముతున్నారంటే ప్రభుత్వం ఏమిచర్య తీసుకొంటోంది. ఫ్యాక్టరీస్ నెలకొల్పినంతమాత్రానగాని, ప్రాజెక్టు కట్టించినంతమాత్రానగాని ఘన విజయం సాధించామని చెప్పుకుంటేకాదు. సామాన్య మానవుడు ఎంతవరకు అభివృద్ధి పొందాడు? అనేదిచూస్తే 18 సంవత్సరాల క్రిందట మనం స్వాతంత్ర్యం సంపాదించుకున్నప్పటికి అంతకుముందు మన దేశంలో నూటికి 80 మంది బీదవారుంటే ఈనాడు నూటికి 60 మంది ఉన్నారంటే మనమేమీ ఘన విజయాలు సాధించలేదనేది స్పష్టంగా తెలుస్తోంది.

ఈనాడు ముఖ్యంగా మనకు కావలసినది విద్య విద్య లేనిదే అభివృద్ధి లేదు ఈనాడు మనం విద్యకు ... నూటికి 20 ... బడ్జెటులో ఖర్చు పెట్టుతున్నాము స్కూల్సు, కాలేజిలు ఎపిరీతంగా పెరుగుతున్నవి. టెక్నికల్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, పాలిటెక్నిక్స్ పెరుగుతున్నవిగాని ఆ కాలేజీల నుంచి వచ్చే విద్యార్థులు ఎటువంటి standards తో బయటికి వస్తున్నారంటే అది చెప్పుకొనుటకు సిగ్గుగా వున్నది పూర్వపు I. C S Officer ... ఈనాడు వస్తున్న I A S Officers ఎంతవరకు తులతూగుతారో చూస్తే ఈనాటి విద్యావిధానం ఏ విధంగా ఉన్నదో, students యొక్క standard ఏ విధంగా ఉన్నదో తెలుస్తుంది ఈనాడు విపరీతంగా సెలబస్ పెంచేశారు ఆరేడు సంవత్సరాల వయస్సుగల విద్యార్థులకు, స్కూలుకు వెళ్ళితే తిరిగి ఇంటికి రాగలడో లేడో అనే స్థాయిన్నలో వారికి, పుస్తకాలన్నీ మోయలేని, పేర్లు చెప్పలేని పరిస్థితిలో వున్న వారికి సిలబస్ పెంచేశారు. ఆ పిల్లలకు అవన్నీ అర్థమవుతున్నయా, ఆ భాష అర్థం అవుతోంతా-అంటే ఏమీ అర్థంకావడంలేదు. అటువంటి అర్థంకానిభాషలో ఎందుకు పుస్తకాలు ప్రేమరించాలని అడుగుతున్నాను. భాషా సమస్య ఉన్నది మాతృభాష తెలుగు అయినప్పుడు ఇంకా ఇంగ్లీషులోనే చెప్పాలంటున్నారు-... లాంగ్వేజ్ తెలుగు అనుకుందాము, అయితే సెకండ్ లాంగ్వేజ్

ఇంగ్లీషా, హింగీయా? సెకండ్ లాంగ్వేజి ఏమిటండీ అని అడిగితే ప్రభుత్వం ఎటువంటి డైరక్షనూ ఇవ్వలేదంటున్నారు. సెకండ్ లాంగ్వేజి ఇంగ్లీషా, హిందీయా, ఏది నేర్చుకోవాలో తెలియని పరిస్థితిలో పిల్లలువున్నారంటే ఎడ్యూకేషన్ ఏ విధంగా improve అవుతుంది? 1965 సం పూర్తి అయేసరికి ఇంగ్లీషు తీసేస్తామన్నారు. కానీ మళ్ళీ యీనాడు కావాలంటున్నారు. ఎడ్యుకేషన్ మినిష్టరుగా పి వి జి రాజుగారు ఉంటున్నప్పుడు మూడవ తరగతినుంచే ఇంగ్లీషు విద్యాబోధన చేయాలని చెప్పారు. ఇంగ్లీషులో చెప్పాలంటే తగిన టీచర్లు ఉన్నారా? లేదా? ఈ విషయాలు ప్రభుత్వం గమనించిందా? మూడవ క్లాసు నుంచి ఇంగ్లీషు కావాలన్నప్పుడు కనీసం సెకండరీ గ్రేడ్ ప్యాసయిన టీచర్సు కావాలన్నారు రాష్ట్రంలో మిగతా జిల్లాలలో ఈ ఇబ్బంది ఉన్నదో లేదోచెప్పలేను గాని నరసీపట్నం పంచాయితీ సమితిలో పరిస్థితుల గురించి చెబుతాను అక్కడ 120 ఎలిమెంటరీ స్కూల్సు ఉన్నాయి. ఆ 120 స్కూల్సులో ఇంగ్లీషు చెప్పాలంటే 120 సెకండరీ గ్రేడు టీచర్సు కావాలి. హైయ్యర్ గ్రేడ్ టీచర్సు ఇంగ్లీషు చెప్పడానికి వీలులేదన్నారు. కాని అక్కడ 70 మంది మాత్రమే సెకండరీ గ్రేడ్ టీచర్సు ఉన్నారు పోతే మిగతా 50 స్కూల్సులో ఇంగ్లీషు చెప్పడానికి సెకండరీ గ్రేడు టీచర్సులేరు. ఇంగ్లీషు నేర్పుటకు టీచర్సులేని ఈ 50 స్కూల్సులోని పిల్లలు First Form కు వచ్చేసరికి వారి గతి ఏమి కావాలి? ఆ విషయం విద్యాశాఖాధికారులు ప్రభుత్వ దృష్టికి తెచ్చారా? ప్రభుత్వం ఏమి ఆలోచించింది? గుడ్డిగా పోతున్నారా, లేక ఏమైనా ఆలోచించారా? ఈ నాడు మూడవ క్లాసు నుంచి ఇంగ్లీషు చెప్పాలనుకుంటే రాష్ట్రం మొత్తంగా అన్ని స్కూల్సులోను దానికి తగిన ఏర్పాటు చేస్తే అర్థంఉన్నదిగాని కొన్ని స్కూల్సులో ఇంగ్లీషు చెప్పి తక్కిన స్కూల్సులో చెప్పకపోతే, అటువంటి ఇంగ్లీషు చెప్పని స్కూల్సులోని పిల్లలగతి ఏమిటని అడుగుతున్నాను. అంతేకాదు హిందీ పెడుతున్నారు, అది ఏ క్లాసులో చెబుతున్నారు, 5వ క్లాసులో అక్షరాలు చెబుతున్నారు అది కంపల్సరీ చేయలేదు, 15 మార్కులు వస్తే ప్యాసయినట్లే అంటున్నారు. హిందీభాషను కంపల్సరీ చేయటంలేదు. ఏదో 15 మార్కులువస్తే పాస్ చేస్తామని అంటున్నారు. మాస్టారు కాళ్ళుపట్టుకొనో, మార్కులు వేయించుకొనో, ఏదో కష్టపడి 15 మార్కులు తెచ్చుకొంటున్నారు ఈ నాడు స్కూల్సులో హిందీభాషను ఎంతవరకు అభివృద్ధిలోకి తీసుకువచ్చారు? ఈనాడు స్కూల్సులో ఐదవక్లాసులో అక్షరాలు చెప్పరు. ఫస్ట్‌ఫారమ్ వచ్చేటప్పటికి అక్షరాలు చెబుతున్నారు. ఈనాడు ఇంటిగ్రేటెడ్ సిలబస్ అని పెట్టారు. నేను హిందీపుస్తకం చూశాను. ఆరవ క్లాస్‌లో, ఏడవ క్లాస్‌లో హిందీ పుస్తకాలు పెట్టిఉన్నారు. తెలంగాణాలో ఉన్న ఇంటిగ్రేటెడ్ కోర్స్ ఆంధ్రలో ఉన్న కోర్సు కలిపి పెట్టారు. ఆంధ్రదేశంలో ఆరవ తరగతివరకు హిందీ అక్షరాలు చెప్పని, పరిస్థితి ఉంది. కాని, తెలంగాణాలో మూడవ క్లాస్‌లోనే హిందీ అక్షరాలు మొదలు పెడతారు. 4వ క్లాస్, 5వ క్లాస్ అయి, 6వ క్లాస్‌కు వచ్చేవరకు ఆ విద్యార్థికి హిందీలో ఒక స్టాండర్డ్ వస్తుంది. కానీ ఆంధ్రప్రాంతంలో 6వ తరగతిలో హిందీ అక్షరాలు మొదలు పెట్టి

తర్వాత ఆరవక్లాస్‌కు వచ్చేటప్పటికి అతనికి హిందీ అక్షరాలు వచ్చే పరిస్థితి ఉంటుంది. అందువల్ల తెలంగాణాలో ఉన్న ఫస్ట్‌ఫారమ్ హిందీ పుస్తకాలు ఆంధ్రలో ఫస్ట్‌ఫారానికి పెడితే, విద్యార్థి అది ఎట్లా చదువుతాడు? ఏ విధంగా హిందీ నేర్చుకొంటాడో నాకు అర్థం కావటంలేదు. నేను టీచర్స్‌ను అడిగాను ప్రభుత్వం పెడితే మేము ఏమిచేయాలి, ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చినా ప్రభుత్వం ఏమీ విచారించలేదు, దీనికి మేము ఏమి బాధ్యులము? మేము ఏమి చేయగలము, అని టీచర్స్ చెప్పిన సమాధానాలు ఉన్నవి. ఈ విషయం ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా అని అడుగుతున్నాను. సెకండరీ గ్రేడ్ టీచర్స్ పరిస్థితి ఎట్లా ఉన్నదో చూడండి. కావలసిన ట్రయిన్డ్ టీచర్స్ లేరని ఒకప్రక్కన చెబుతున్నారు. ఈనాడు ఎమెర్జెన్సీకోర్స్ అయితేనేమి, రెండు సంవత్సరాల కోర్స్‌అయితేనేమి సెకండరీగ్రేడ్ ట్రయినింగ్ పాసై వచ్చినవారు హాయ్యర్ గ్రేడ్ స్కేలులో పని చేయవలసిన దుస్థితి ఏర్పడిందంటే—ప్రభుత్వం దీనినిగురించి విచారించారా అని అడుగుతున్నాను. ఒకప్రక్క ట్రయిన్డ్‌టీచర్స్ లేరని చెబుతూనే, మరొకప్రక్క సెకండరీగ్రేడ్ ట్రయినింగ్ పాస్ అయిన టీచర్స్ వచ్చినపుడు మీకు సెకండరీగ్రేడ్ టీచర్స్ పోస్టులు లేవు మీరు హైయ్యర్ సెకండరీ స్కేలులో పని చేయండి అని చెబుతున్నారు. సెకండరీ వారికి 90 రు. జీతం ఇస్తే, హాయ్యర్ వారికి 80 రు లు ఇస్తున్నారు. అక్కడ పనిచేసేవారికి ఇంక్రిమెంట్స్ లేవు, అభివృద్ధి లేదు. ఇది ప్రభుత్వదృష్టికి ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌వారు తీసుకువచ్చారా? తీసుకువస్తే ప్రభుత్వం దీనిని విచారించారా అని అడుగుతున్నాను. దీని సమస్యాపరిష్కారం ఎట్లా చేశారని అడుగుతున్నాను. పరీక్ష పాస్‌చేసే విధానం చాలా అధ్వాన్న పరిస్థితికి దారితీస్తున్నదని మనవి చేస్తున్నాను. స్కూల్స్‌లో పాఠాలు చెప్పిన పాపాన పోలేదు. స్లిప్‌టెస్ట్స్ అని పెడుతున్నారు. మాస్టర్స్‌చేత మార్కులు వేయించుకోటానికే స్లిప్‌టెస్ట్స్ పెట్టారేమోగాని—విజ్ఞానానికి పిల్లలు చదివి, ఉన్న విషయాన్ని అర్థం చేసుకొని వ్రాసి, మార్కులు తెచ్చుకొనే పరిస్థితి మాత్రం లేదని మనవి చేస్తున్నాను. ప్రతి నెల ఒక స్లిప్‌టెస్ట్ పెడుతున్నారు. మాస్టర్స్ ప్రయివేట్ చెప్పి, ఆ కుర్రవాడిని పాస్‌అయ్యేటట్లు చేయటానికి నూటికి 75 మార్కులు స్లిప్‌టెస్ట్‌లో వేస్తున్నారు. ఈ స్లిప్‌టెస్ట్స్ సంవత్సరానికి ఐదారుపెట్టి, క్వార్టర్లీ, ఆఫ్ ఇయర్లీ యాన్యువల్ ఎగ్జామినేషన్స్ పెట్టి వీటిల్లో వచ్చిన మార్కులన్నీ టోటల్ చేసి, యావరేజ్ కట్టి అతనిని పరీక్షలో పాస్ చేస్తున్నారు. పరీక్షలో కుర్రవాడు చదివినా, చదవకపోయినా స్లిప్‌టెస్ట్స్‌లో, స్కూల్ ఎగ్జామినేషన్స్‌లో మార్కులువేస్తే, అప్పుడు యావరేజి చూసుకొంటే, పాస్ అయితే పాస్ అవుతున్నాడు, లేకపోతే ఫెయిల్ అవుతున్నాడు. కష్టపడి యీ పరీక్షలో మార్కులు వచ్చినా రాకపోయినా; ప్రయివేటు చదువుకొని కష్టపడి యాన్యువల్ ఎగ్జామినేషన్‌లో అతనికి నూటికి 60 మార్కులు వచ్చినా కూడ ముందు టెస్ట్స్‌, పరీక్షలలో ఫెయిల్ అయితే ఫెయిల్ చేస్తున్నారు. ఇది చాలా అన్యాయమైన పరిస్థితి అని మనవి చేస్తున్నాను. యాన్యువల్ ఎగ్జామినేషన్‌లో నూటికి 60 మార్కులు ప్రతి సబ్జక్ట్‌లో వస్తే, ఆఖరి పరీక్షలలో అతడు పాస్ కావటానికి వచ్చినా పరీక్షలలో పాస్ చేయకపోవటం చాలా అధ్వాన్న పరిస్థితి

అని మనవి చేస్తున్నాను. కాబట్టి యీ సిస్టమ్ ఆఫ్ టాబ్‌లేషన్ రద్దు చేయాలని మనవి చేస్తున్నాను.

టెక్స్టుబుక్స్ నేషనలైజ్ చేశారు. యీ నాడు కూడ స్కూల్సులో పుస్తకాలు దొరకటంలేదంటే—యీ పరిస్థితి యీ నాటిది కాదు దీనిని గురించి ప్రతి బడ్జెట్ సెషన్‌లో చాలామంది గౌ. సభ్యులు చెబుతున్నారు పుస్తకాలు దొరకని పరిస్థితి ఏర్పడిందంటే, దీనికి కారకులు ఎవరు ? అన్ని స్కూల్సు ఓపెన్‌చేసి నెలా పదిహేను రోజులు కావస్తున్నది ఈనాడు మల్టీపర్పస్ స్కూల్సులో ఫిఫ్తుఫారంకు టెక్స్టు బుక్స్ దొరకటంలేదు. ఆ టెక్స్టు బుక్స్ ఎప్పుడు దొరుకుతాయి ? ఎప్పుడు పిల్లలు చదువుతారు ? ఎప్పుడు వారు అభివృద్ధికి వస్తారు ? ఆ ఏజంట్‌ను అడిగితే ఆ పుస్తకాలు యింకా ప్రింట్ కాలేదని అంటున్నారు నిజానికి పుస్తకాలు ప్రింట్ కాలేదా ? ప్రింట్ అయితే ఆ ఏజంటుకు దొరకలేదా, లేకపోతే ఆయన బ్లాక్‌మార్కెట్ చేస్తున్నాడా ? అని అడుగుతున్నాను. పుస్తకాలు ఏజంటు దగ్గర దొరకటంలేదు జిల్లాకు ఒకరికో, తాలూకాకు ఒకరికో ఏజంట్సుకు ఇస్తున్నారు. ఆ ఏజంటు పుస్తకాలు అమ్మలేదు. కాని ప్రతి వీధిలో ఉన్న పుస్తకాల కొట్లలో ఆ టెక్స్టుబుక్స్ దొరుకుతున్నవి. ఈ విపరీత పరిస్థితి ఎందుకు వస్తున్నదని అడుగుతున్నాను. బ్లాక్‌మార్కెటు చేయటానికి తగిన అవకాశాలు ప్రభుత్వం కలుగజేస్తున్నదా ? లేక, నిజానికి పుస్తకాలు లేవా ? ఉన్నట్లయితే, ఇటువంటి ఇబ్బంది పిల్లకాయలకు ఎందుకు కలుగజేయాలని నేను అడుగుతున్నాను.

దేశంలో విపరీతంగా ఫైర్‌యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. ఫైర్‌యాక్సిడెంట్స్ గురించి మేము పదేపదే చెబుతున్నాము చిన్నచిన్న గుడిశెలు విపరీతంగా ఉన్న పరిస్థితిలో ఆ గుడిశెలు తీసివేసి, పక్కాబిల్డింగ్స్ కట్టటానికి ప్రయత్నం చేయాలని చాలా సార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకవచ్చాము ఆ ప్రాబ్‌లమ్ సాల్వ్ చేయటానికి ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఫైర్‌యాక్సిడెంట్స్ జరిగినప్పుడు, స్పెషల్ రిలీఫ్ ఒక్కొక్కరికి 50 రు. చొప్పున ఇవ్వాలని గవర్నమెంటు ఉత్తరువు మాత్రం ఉంది. ఈమధ్య శ్రీకాకుళం జిల్లాలో ఇంచుమించు డజన్ యాక్సిడెంట్స్ జరిగాయి. ఒకటి రెండు కేసులలో 50 రు లు చెల్లించారు గాని, తక్కిన కేసులలో 30 రు మాత్రమే చెల్లించారు ఈ పన్నెండు యాక్సిడెంట్స్ విషయం కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాను. ఒకటి రెండు కేసులలో 50 రు లు ఇచ్చి తక్కిన కేసులలో 30 రు.లు మాత్రమే ఇచ్చినట్లయితే వారెట్లా బాధపడుతారో ఆలోచించమని కోరుతున్నాను. 30 రు లు ఇవ్వాలా 50 రు లు ఇవ్వాలా, అన్న పరిస్థితి లేకుండా ఫైర్ యాక్సిడెంట్స్ ఎక్కడ జరిగినా 50 రు లు ఖచ్చితంగా ఇవ్వాలనిచెప్పి ప్రభుత్వం కలెక్టర్సుకు, తహశీల్‌దార్సుకు డైరెక్షన్స్ ఇస్తే బాగుంటుందని నేను మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. గురుస్వామిరెడ్డి (కనిగిరి) :—అధ్యక్షా, గవర్నరుగారి ఉపన్యాసం చూసిన తరువాత ప్రధానంగా వెనుకబడిన మెట్ట ప్రాంతాల అభివృద్ధికి అవకాశాలు కల్పించడంలేదని, మెట్ట తాలూకాలను అభివృద్ధి చేసేటటువంటి పథకాలు కూడ లేవనేది స్పష్టంగా అర్థం అవుతున్నది. ప్రధానంగా నెల్లూరు జిల్లాలో మెట్ట తాలూకాలుగా ఉన్నటువంటి కనిగిరి, దర్శి, పొదిలి ప్రాంతాలలో

ఈనాటి కూడ వర్షాలులేవు అక్కడ పైరులు వేయడానికి ఈనాటికి అవకాశాలు లేకుండా ఉన్నాయి. ఎక్కడైనా చిన్న చెరువులు ఉన్నప్పటయితే ఆ చెరువులలో కూడ నీరులేదు కనీసం నార్లు పోయడానికికూడ నీరు లేనందువల్ల నార్లుపోసే అవకాశం కూడ లేకుండాపోయింది ఇలాంటి పరిస్థితులు ఉన్నందువల్ల అక్కడ కరువు పరిస్థితులు కలిగే అవకాశాలు కనబడుతున్నాయి ఒకప్రక్క వర్షాలు లేక నానా అవస్థలు పడుతున్నారు రెండవవైపు ఆహారధాన్యాల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అక్కడి కొనుక్కొనే శక్తిలేక నానా అవస్థలు పడవలసిన అవసరం ఏర్పడుతోంది ఇన్ని అనేక బాధలకు గురి అవుతున్నటువంటి పరిస్థితులలో పెట్టుబడిపెట్టి సేద్యాలు చేయవలసిన రోజులలో intensive collection అనిపెట్టి చాల బాధలుపెట్టి పన్నులు వసూలు చేయడం జరుగుతోంది. మాన్‌సూన్ సరిగా పరిస్థితులు లేక కరువులు వస్తాయనే భయం, కొద్దోగొప్పో పెట్టుబడులుపెట్టి పైరులువేసే పరిస్థితులలో intensive collection అని పన్నులు వసూలుచేయడానికి Revenue staff అంతా గుమస్తాలు మొదలుకొని తాసిల్దార్లు డిప్యూటి తాసిల్దార్లు ఈ నాడు గ్రామాలలో మకాములుపెట్టి నానా బాధలు పెట్టడం జరుగుతున్నది ఈ విధంగా సాగినట్లయితే రైతులందరు చాల బాధలు పడవలసిన అవసరం వస్తుంది ప్రభుత్వం వెంటనే ఈ మెట్ట ప్రాంతాల ఎడల సానుభూతి చూపిస్తూ మెట్ట తాలూకాలలో పన్నులు వసూలు నిలిపివేయాలని, ప్రభుత్వం తప్పకుండా యిక్కడనుంచే direction యిస్తే తప్ప లేకపోతే అక్కడ చాల బాధలకు లోనుఅయ్యేటటువంటి పరిస్థితులు కనబడుతున్నాయి అని స్పష్టంగా మీ దృష్టికి తేదలచుకొన్నాను నేను అనేక మంది ఉద్యోగస్థులతో మాట్లాడి పరిస్థితులన్నీ చెప్పాను. వారు ఏమీ చెప్పారంటే దినదినానికి తాఖీదు మీద తాఖీదు వస్తున్నది. వెంటనే వసూలుచేయాలని వెంటనే కోటాపూర్తి చేయాలని కాన్ఫరెన్సులమీద కాన్ఫరెన్సులు జరుగుతున్నాయి. మాకు గత్యంతరం లేదు. మేము ఏమి చేస్తాము ప్రభుత్వంనుంచి మీరు ఏదైన order తెచ్చుకుంటేతప్ప గత్యంతరంలేదని చెప్తున్నారు. ఆ విధంగా గ్రామాదులమీద పడి జప్తులుచేస్తున్నారు ఇవి ఒక సంవత్సరం బాకీకాదు. గతంలో 4,5 సంవత్సరాలనుంచి బాకీలు పడిన సొమ్మంతా ఈ సంవత్సరమే వసూలుచేయడం జరుగుతోంది. రైతులకు యిది చాల బాధతో కూడుతున్నటువంటి విషయం. మామూలుగా జనవరి ఫిబ్రవరి మార్చి ఏప్రిల్ నెలలో వసూలు చేయవలసింది. April దాటిపోయి మూడు మాసాలు అయినప్పటికి ఈనాడు యింకా పన్ను వసూలు అని బాధలుపెట్టడం సరికాదు. కనీసం మెట్ట తాలూకాల ఎడనైనా సానుభూతి చూపిస్తూ ఆప్రాంతాలలో వాయిదా వేయాలని, తాఖీదులు పంపాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఎలక్ట్రిసిటీ దీపాలు లేకపోయినా కిరసనాయిలు అయినా పెట్టి వెలిగించుకొనే పరిస్థితులు లేకుండా కిరసనాయిలు అందుబాటులో లేకుండా పోతుంది. కిరసనాయిలు ధరకూడ విపరీతంగా, కాయ 1కి 11అణాలు 12అణాలు అమ్మే పరిస్థితులు వచ్చినాయి. దీనిని control చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉన్నది. కిరసనాయిలు ఎక్కువ supply చేయడానికి, Black market ను అరికట్టడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా ఆహార వస్తువుల ధరలు విపరీతంగా

పెరుగుతున్నాయి. ఒక్క ధాన్యం ధరలే కాకుండా యితర కిరాయి వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినాయి చింతపండు దగ్గరనుండి ప్రతి వస్తువు విపరీత ధరతో ఉన్నది ఇలాంటి పరిస్థితులలో ప్రతి గ్రామంలో చౌక డిపోలు పెట్ట వలసిన అవసరం ఉన్నది అలాగే కిరాయి వస్తువులు యివన్నీ supply చేయ డానికి కొన్ని shops గవర్నమెంటు పరంగా పెట్టాల్సిన అవసరం ఉన్నది ఆ విధంగా ప్రభుత్వం తప్పకుండాచేయాలి అని నేను కోరుతున్నాను నేను అనేక పర్యాయములు అసెంబ్లీలో చెప్పాను గ్రామాలలో, విపరీతంగా firing జరుగు తున్నది ఈ మధ్యనే కనిగిరి తాలూకాలో కూటగుళ్ల అనే గ్రామంలో ఫైర్ అయింది. అక్కడ ఉన్న మొత్తం 97 కుటుంబాల యిళ్ళు కాలిపోవడం జరిగింది. దాదాపు లక్ష రూపాయలు ఆస్తినష్టం కావడం జరిగింది ఇది చాల దారుణమైన విషయం. ఒకేరోజు కూటగుళ్ళ, పెద్దగుళ్ళపల్లి రెండు గ్రామాలు కాలిపోవడం జరిగింది ఇట్లా విపరీతంగా గ్రామాలు కాలిపోవడం జరుగుతోంది దగ్గరలో ఒక్కడా అగ్నిమాపకదళాలులేవు 50 మైళ్ళ దూరంలో ఉన్న ఒంగోలుకుగాని 110మైళ్ళ దూరంలో ఉన్న నెల్లూరుకు టెలిగ్రాములుయిచ్చి, అక్కడనుంచి అగ్ని మాపకదళాలు వచ్చి ఈ మంటలు ఆర్పడం అనేది సహజమైన విషయంకాదు మేము చాలకాలంనుంచి ఆందోళనం చేస్తున్నాము. పొదిలి కనిగిరి, కందుకూరు దర్శి తాలూకాలన్నిటికి సెంటర్‌లో ఉన్నటువంటి కనిగిరిలో ఒక అగ్ని మాపక దళాన్ని ఏర్పాటు చేసినట్లయితే కొంత కాకపోయినా కొంతఅయినా రక్షించ డానికి వీలు అవుతుంది అని అనేక పర్యాయములు మహజర్లు పంపడం ప్రభు త్వాన్ని కోరడం జరిగింది. ఆ విధంగా ప్రభుత్వం తప్పకుండా కందుకూరు division కు మధ్యలో ఉన్నటువంటి కనిగిరిలో ఒక అగ్ని మాపక దళాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను Railway zone ఏర్పాటు చేస్తున్నారు. 4వ పంచవర్ష ప్రణాళికలో క్రొత్త railway lines ను సూచించడం జరుగుతోంది హైదరాబాదు నుంచి ఒంగోలువరకు రోడ్డు చూపించడం జరుగు తోంది అదంత పెద్ద లాభకరమైన route కాదని, హైదరాబాదు నుంచి మాచర్ల నాగార్జునసాగర్ వినుకొండ మీదుగా కనిగిరి, పొదిలి, దర్శి, ఉదయగిరి యిలాంటి మెట్టతాలూకాలను కలుపుకుంటూ నెల్లూరువరకు పొడిగించి railway line వేయాలి ఆ విధంగా చేసినప్పుడు ఆ route చాల ఉపయోగకరంగా ఉంటుంది. మెట్టప్రాంతాలలో ఏడారికొండలు లేకుండా బాధపడుతున్నారు. అలాంటి వాటికి చాల సహకారం చేసినట్లు ఉంటుంది అందుకొరకు ఈ route ను ఆ విధంగా ఏర్పాటు చేయాలని నేను కోరుతున్నాను మంచినీటి బావులు లేక చాల బాధగా ఉన్నది. గ్రామాదులలో మంచినీటి బావులు ఎక్కువ ఏర్పాటు చేయవలసిన అవసరంవున్నది. కనిగిరి మంచినీటిపథకాన్ని ఏర్పాటుచేయాలని అనేక సందర్భాలలో చెప్పడం, మహజర్లు వ్రాయడం జరిగింది ఇంత వరకు ఆ ఏర్పాటు జరగలేదు. కాబట్టి వెంటనే కనిగిరి మంచినీటి పథకాలు మంజూరు చేయాలని కోరుతున్నాను. Hospitals విషయం తీసుకున్నట్లయితే- వెనుకబడిన ప్రాంతాలలో ప్రజలు చేతులలో డబ్బులేక నానా అవస్థలు పడుతూ ఉన్న పరిస్థితులలో Government Hospitals కు patients వచ్చినట్లయితే మందులు లేవు మీరే కొనుక్కుతెచ్చుకోవాలి అంటున్నారు. వాళ్ళు అసలే డబ్బులేక

నానా అవస్థలు పడుతూఉంటే మందులు కూడా కొనుక్కోవాలంటే సాధ్యంకాదు. ఇలాంటి ప్రాంతాలకు మందులు ఎక్కువగా యిచ్చి సహాయం చేయవలసిన అవసరం ఉన్నది. హాస్పటల్‌కు, 400, 500 రూపాయలు సంవత్సరానికి కేటాయించినట్లయితే ఆ 400, 500 రూపాయలతో అక్కడ hospital నడవడం చాల కష్టం. మెట్ట ప్రాంతాలకు ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో hospital కు మందులు ఎక్కువగా supply చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ విఠల్ రెడ్డి — (నర్సాపూర్) అధ్యక్షా, ఇప్పుడు గౌరవసభ్యులు అనేకమంది గవర్నరుగారి ప్రసంగములో రైతులను, యితర ప్రజలను ప్రధానంగా ఎదుర్కొంటున్న ప్రధానమైన సమస్యలను ప్రస్తావించకపోవడమునుగురించి చెప్పారు మనది ముఖ్యంగా వ్యవసాయముపై ఆధారపడిన రాష్ట్రం. వ్యవసాయ రంగములో అభివృద్ధిని సాధించాలి వ్యవసాయోత్పత్తిని పెంచాలి ఈ విషయంతో అందరూ ఏకీభవిస్తారు అలాగే, ఇందుకుమనం ఏమి చేయవలసి వుంటుంది అనేదికూడ కొందరు గౌరవసభ్యులు చెప్పారు కాని, గవర్నరు గారి అడ్రసులో అటువంటి విషయాలేమీ లేవు అయితే, ఆహారోత్పత్తిని గూర్చి ఒక కాలంలో వారు తైవాన్ నుండి తెచ్చిన తైచుంగ్ నేటివ్ అనే మొదటి రకం విత్తనం గనుక ఉపయోగించినట్లయితే ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి డబుల్ అవుతుంది అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి యిది ఒక్కటే సరిపోదని నేను మనవిచేస్తున్నాను. మనది వ్యవసాయిక రాష్ట్రం. మన ఉత్పత్తులు పెరగడానికి ప్రధానంగా కావలసినది రసాయినిక ఎరువులు. కాని, యీనాడు యీ రసాయినిక ఎరువుల కొరత మనకు విపరీతంగా ఉన్నది మనకు వస్తున్న రసాయినిక ఎరువులలో సగానికి సగం బ్లాకుమార్కెటులోకిపోతున్నది. ఇందుకు ప్రభుత్వమేమీ చర్య తీసుకోవడం లేదు. గతసారి నాలుగైదు లక్షలటన్నుల రసాయినిక ఎరువులు వేస్తే, యీ సారి 20 వేల టన్నులు మాత్రమే రావడం జరిగింది. దీనిపై ప్రభుత్వమేమైన ప్రయత్నించిందా, చర్యలు తీసుకున్నదా? ఈ విషయంలో కేంద్రంపై వత్తిడి తీసుకురావడానికి ప్రభుత్వం ఏమైనా చేస్తున్నదా? అంటే లేదు అందుకు కొన్ని కారణాలు చూపుతూ వుంటుంది మన ప్రభుత్వం విదేశీ మారకం కొరత అని చెబుతుంది. ఇతర రాష్ట్రాలకు పోవడం వలన అని చెబుతుంది. నాగార్జునసాగర్. యితర ప్రాజెక్టులక్రింద సాగు అయ్యే భూములకు అదనంగా వుంచవలసి వచ్చింది అని యీ రకంగా సాకులు చెబుతూ వుంటారు. నేను చెబుతున్నాను—దీనికి ప్రధానమైన కారణం మన ప్రభుత్వం అవలంబిస్తున్న పాలసీ చే. ఉత్పత్తి పెరగడానికి రసాయినిక ఎరువులు అత్యంత అవసరం. అవిమనకు కావలసినంత రావడం [illegible] నర్సాపూర్‌లో రైతాంగం ఎంత ఉత్పత్తిని

పెంచుదామన్నా పరిస్థితి ఏవిధంగా వున్నదంటే— 25 ఎకరాలకు ఒక సంచి చొప్పున రసాయినిక ఎరువులు దొరుకుతున్నవి అక్కడ అంటే వాసన చూపించాలి అన్నమాట వాసనతో ఉత్పత్తి పెరుగుతుందని యీ ప్రభుత్వం భావిస్తున్నదేమో తెలియదు ఈ విషయంలో ప్రభుత్వమేమీ చర్య తీసుకోవడం లేదని మరొకసారి చెబుతున్నాను అలాగే, యింకా భూములన్నీ పెద్ద పెద్ద భూస్వాముల చేతుల్లోనే వున్నవి భూమిలేని, పేదరైతాంగమునకు వీటిని పంచుతామనే విషయమే మన గవర్నరు గారి ప్రసంగములో లేదు అలాగే, యింతకు పూర్వం అసెంబ్లీ పాస్ చేసిన ఇనాముల, అబాలిషన్ ఆక్టు వున్నది అది కాస్త అభివృద్ధికరంగా వున్నది అనుకుంటే దానిని యిప్పుడు తోసిపారవేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు గవర్నరుగారి ప్రసంగములో భూసంస్కరణల ప్రస్తావన లేకపోవడం చాలా శోచనీయం

అట్లాగే, విద్యుచ్ఛక్తి గురించి చాల మంది గౌరవసభ్యులు చెప్పారు ఇతర రాష్ట్రాలతో పోల్చిచూస్తే మనం యీ విషయంలో ఎక్కడ వున్నాం? ఇందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించడానికి విద్యుచ్ఛక్తి కూడా అత్యంత ముఖ్యమైనది. కాని అత్యంత ముఖ్యమైన దీని విషయంలో కూడా ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవడంలేదు

అలాగే, బంజరుభూములు, పోరంబోకులు వేలాది, ఎకరాలు కూడా అలాగే పడి వున్నవి. ఇంతవరకు పట్టాలులేవు ప్రతి సంవత్సరం ఆ పేద రైతులు గ్రామోద్యోగులకు కొన్ని పైసలు చెల్లించుకోవలసి వస్తున్నది. చెల్లించకపోతే దున్ననివ్వని ఉదాహరణలు అనేకం వున్నవి లేకపోతే కేసులు చేస్తున్నారు. అటువంటి ఉదాహరణలు మీకు నేను అనేకం చెప్పగలను. మిలిటరీ వారికి యివ్వాలని, యింకా అనేకం సాకులు చెబుతూ వారిని భయభ్రాంతులను చేస్తున్నారు అట్లాగే గ్రామాలతో వడ్డీ వ్యాపారస్థుల దోపిడీ తగ్గించడానికి యీ ప్రభుత్వం ఏమి చర్య తీసుకున్నదని అడుగుతున్నాను. పన్నెండు, పదమూడు సంవత్సరాలు అయినప్పటికి యింకా వడ్డీ వ్యాపారస్థుల దోపిడీ గ్రామాలలో తగ్గలేదు ఒక తూము అవసరం వుంటే, దానికి రెండు తూములు యివ్వవలసి వుంటుంది. రైతుకు పది రూపాయలు కావాలంటే దానికి 13, 14 రూపాయలు కూడా వడ్డీ చెల్లించవలసివస్తున్నది. ప్రభుత్వం వీరిపై ఏమీ చర్యతీసుకోవడంలేదు. అట్లాగే రైతులు పండించిన తరువాత ఒక ధర, వ్యాపారస్థుల చేతికి పోంగానే యింకొక ధర అవుతున్నది. వ్యాపారస్థుల దగ్గరకు సరుకుపోంగానే వారు ధరలు విపరీతంగా పెంచేస్తున్నారు. దీనిపై

ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకున్నదా అంటే లేదు. డిఫెన్సు ఆక్టు వీరిపై ఉపయోగించరు ఈ ధరలు ఏరకంగా వుంటున్నాయో ఉదాహరణకు చెబుతాను రైతు పండించినప్పుడు కందులు క్వింటాల్ 50 రూపాయిలు, బియ్యం 50 రూపాయిలు, మిర్చి 80 రూపాయిలు; మంచినూనె 180 రూపాయిలు వుంటే వ్యాపారస్థులచేతికి రాంగానే ఏటి ధరలు ఏ విధంగా పెరుగుతున్నాయో గమనించండి కందులు 120 రూపాయిలు, బియ్యం 80 రూపాయిలు శనగలు 110 రూపాయిలు, మంచినూనె 300 రూపాయిలు వీరిపై ప్రభుత్వం ఏమైనా చర్యతీసుకుంటున్నదా అంటే లేదు. డిఫెన్సు ఆక్టు ఎవరిపై ఉపయోగిస్తున్నారు? దేశభక్తులపై, రైతుల కొరకు పోరాడే వారిపై, తమహక్కుల కొరకు పోరాడే వారిపై ఉపయోగిస్తున్నారు అట్లాగే కిరసనాయిలు గూర్చి చాలా మంది సభ్యులు చెప్పారు. కిరసనాయిలు గ్రామాలలో అసలు దొరకడంలేదు. కొన్ని చోట్ల డబ్బా 15, 18 రూపాయిలవరకు పెట్టవలసి వస్తున్నది పెద్ద పెద్ద వ్యాపారస్థుల చేతిలో కిరసనాయిలు స్టాకు వుంది. వారే ఈ విధమైన స్కేర్సిటీని సృష్టిస్తున్నారు ప్రభుత్వం వీరిపై చర్యతీసుకుంటున్నదా? అంటే లేదు గవర్నరుగారి ప్రసంగములో ప్రజలు ఎదుర్కొంటున్న యిటువంటి ప్రధానమైన సమస్యలగూర్చి ప్రస్తావన లేకపోవడం చాలా శోచనీయం. వీటన్నింటి గూర్చి సుదీర్ఘంగా ఆలోచించవలసిన అవసరమున్నది.

Mr. Deputy Speaker—The House is adjourned to meet at 8-30 a m on Saturday, the 31st July, 1965.

The House then adjourned till Half past Eight of the clock on Saturday, the 31st July 1965.